జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || గురువారం 27, మార్చి 2025 || ఎడిటర్ : మార్తి సుబ్రహ్మణ్యం



- నేను ఒక్కడినే పరిగెత్తుతూ పనిచేస్తే సరిపోదు
- లీడర్‌గా ఉండండి. ఫాలోవర్‌గా కాదు
- మంత్రులు, ఎమ్మెల్యేలను గౌరవించండి
- పెట్టుబడుదారులకు ఇబ్బందులు కలిగించకండి
- నాలా చట్టం రద్దు
- 3వ జిల్లాల కలెక్టర్ల సదస్సులో రెండవ రోజు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు

## నాతో పాటు అంతా పరిగెత్తాలి

విజయవాడ: నాలా చట్టాన్ని రద్దు చేస్తున్నాం. వచ్చే సదస్సుకు మరిన్ని మార్పులు చేద్దాం. ఇకపై మీటింగ్‌లలో నేరుగా సమస్యపైనే చర్చిద్దాం. సమస్య పరిష్కారం అనే విధానంలో చర్చిద్దాం.

సమస్యలకు పరిష్కారం చూపాలనే లక్ష్యంతో కలెక్టర్ల సదస్సు నిర్వహిస్తున్నాం. జిల్లాలో వచ్చే సమస్యలను సెక్రటరీలు, మంత్రులు పరిష్కరించాలి. అక్కడ పరిష్కారం కాకపోతే నా వద్దకు రావాలి. అన్నిటికీ డబ్బులే కాదు. ఆలోచనల ద్వారా అనేక సమస్యలకు పరిష్కారం చూపాలి.

నేను నాలుగు సార్లు సీఎం అయ్యాను. కానీ ఇన్ని సార్లు కేంద్ర ఆర్థిక మంత్రిని కలవలేదు. కేంద్రం మనకు వివిధ రకాలుగా సాయం చేస్తోంది. అభివృద్ధి చేయాలి. దానితో పాటు ఇచ్చిన హామీల మేరకు పథకాలు అమలు చేయాలి. అప్పులు, వడ్డీలు చెల్లించే

మిగతా.. 2లో

భలే భజన

## పవన్ పరువు తీసిన
# 'మల్లి'కార్జున!

- జగనన్న ఫొటో స్థానంలో పవన్
- మిగిలినదంతా సేమ్ టు సేమ్
- మల్లన్న కట్ అండ్ పేస్ట్ తెలివితేటలు
- జగనన్న జమానాలో చక్రం తిప్పిన మల్లికార్జున
- జగన్, రోజాకు భజన కార్యక్రమాలు
- గతంలో సంచలనం సృష్టించిన గన్నవరంలో మహిళ వద్ద బంగారం పట్టివేత కేసు
- సీఎంఓ రెడ్డిగారి దయతో బయటపడిన కుటుంబం
- రిటైరయినా మళ్లీ కల్చరల్ శాఖలో ఉద్యోగం
- ఎమ్మెల్యే మండలి సిఫార్సుతో మల్లికి ఉద్యోగం?
- జగన్ భక్తుడిపై బుద్ధుడి ప్రేమ?






(మార్తి సుబ్రహ్మణ్యం)

మహానాడు ఫోకస్

"నాకొక బుల్లి చెల్లి. నేడే గల్లీలో దానికి పెళ్లి. ఇలా నా చెల్లికి పెళ్లి, జరగాలి మళ్లీ మళ్లీ".. 'యమలీల'లో తనికెళ్ల భరణి పాపులర్ డైలాగు ఇది. దీనిని భాషా సాంస్కృతిక శాఖ డైరక్టర్ మల్లికార్జున బాగా ఫాలో అవుతున్నట్లున్నారు. ఇంతకూ' ఆర్ట్ ఆఫ్ లివింగ్'లో పండిట్ రవిశంకర్‌జీనే చంపిపుట్టిన ఈ మల్లికార్జున ఎవరో తెలుసా?.. అదేనండి.. జగనన్న జమానాలో గన్నవరం ఎయిర్‌పోర్టులో 'బంగారంతో పట్టుబడిన మహిళ 'అంటూ టీవీల్లో స్క్రోలింగులొచ్చాయి గుర్తుందా? సరే అప్పటి సీఎంఓలో చక్రం తిప్పిన ఓ పులివెందుల రెడ్డి సారు, విజయవంతంగా కేసు నుంచి తప్పించారనుకోండి. దానిని ఫార్వార్డ్ చేసినందుకే ఓ వృద్ధ జర్నలిస్టును కూడా అరెస్టు చేశారు. ఇప్పుడు గుర్తొచ్చిందా? ఆమె ఈ సారు వైపేనట.

భజన చేయడంలో అవార్డులు పెడితే అందుకు మల్లికార్జున సారుకు ఆస్కార్, ఫిలింఫేర్, నంది ఇలాంటివేమీ సరిపోవు. కొత్తగా మరో పేరు పెట్టాల్సిందే. గత సర్కారులో జగనన్న, రోజక్కను ఆకాశానికెత్తిన మల్లికార్జున సార్.. లేటెస్టుగా చేసిన విన్యాసం, పాపం ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌ను నగుబాటుకు గురిచేసింది.

తాజాగా మల్లికార్జున సారు పవన్ కల్యాణ్‌ను కలిశారు. అమరావతి చిత్రకళ వీధి పోస్టర్‌ను పవన్‌తో ఆవిష్కరింపచేశారు. అంతవరకూ బాగానే ఉంది. కానీ పవన్‌కు బహుకరించిన ఫొటో చూస్తే.. అబ్బా పెద్దలను బురిడీ కొట్టించడానికి ఇలాంటి 'కాపీ పేస్టు విన్యాసాలు' కూడా చేయవచ్చా అని అనిపించక మానదు. ఇంతకూ విషయమేమిటంటే.. సరిగ్గా అలాంటి ఫొటోను మల్లికార్జున సార్ జగనన్న స్వర్ణోత్సవ సాంస్కృతిక సంబరాల సందర్భంగా వాడారు. చుట్టూ కళాకారులు-మధ్యలో జగనన్న మెడలో కండువా వేసుకుని దణ్ణం పెట్టే ఫొటో ఒకటి బహుకరించారు. ఇప్పుడు పవన్‌కు బహుకరించిన ఫొటోలో.. ఒక్క జగన్ ఫొటో తప్ప మిగిలినదంతా అవే ఉంచిన మల్లన్న 'అతి' తెలివికి మూర్ఛపోవలసిందే.

ఇంతకూ అసలు ఎప్పుడో రిటైరయిపోయిన

మిగతా.. 2లో



## రాష్ట్రాభివృద్ధికి పర్యాటకం
# ఒక గేమ్ ఛేంజర్

- ఇందులో 20 శాతం వృద్ధిరేటు సాధించాలి
- రాజమండ్రిలో 5 వేల గదులు లభ్యత ఉండేలా హొటళ్ల నిర్మాణం చేపట్టాలి
- పామాయిల్ రంగంలో దేశంలో ఏపీనే నెంబర్ వన్
- ఈ అవకాశాన్ని అందిపుచ్చుకోవాలి
- గోదావరి పుష్కరాలకు సన్నాహక చర్యలు చేపట్టండి
- ప్రత్యేకాధికారులుగా వీరపాండ్యన్, విజయరామరాజు
- అధికారులకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశం

అమరావతి,మహానాడు: రాష్ట్రాభివృద్ధికి పర్యాటక రంగం గేమ్ ఛేంజర్ కాబోతోందని, అన్ని జిల్లాల కలెక్టర్లు తమ జిల్లాల్లో పర్యాటకాభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యతివ్వాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశించారు. జిల్లా కలెక్టర్ల సదస్సులో ఆయన గోదావరి జిల్లాలపై కలెక్టర్లు ఇచ్చిన ప్రజంటేషన్‌లపైన స్పందిస్తూ మాట్లాడారు.

పర్యాటక రంగం వృద్ధి రేటు పెంపొందించుకోవడానికి గ్రోత్ ఇంజిన్‌లా పనిచేస్తుందని, అధికారులు ఈ రంగంలో ఏపీ అవకాశాలను అందిపుచ్చుకునేలా పనిచేయాలన్నారు. కనీసం ఈ రంగంలో 20 శాతం వృద్ధి సాధించడమే లక్ష్యంగా పనిచేయాలన్నారు. రాష్ట్రంలోని ప్రతి జిల్లాకు ఒక ప్రత్యేకత ఉందని, అక్కడ సుందర ప్రదేశాలు, ఆలయాలు సందర్శించేలా దేశీయ, అంతర్జాతీయ పర్యాటకులను ఆకట్టుకునేలా జిల్లాలో ప్రణాళికలు రూపొందించి పనిచేయాలన్నారు. పర్యాటకులు రావడమే కాదు, వారికి తగిన సదుపాయాలు కూడా

మిగతా.. 2లో




## పోలీసుల తీరుతో మాకు బీపీ పెరుగుతోంది

- ప్రభుత్వ పెద్దల మెప్పు కోసం పనిచేయవద్దు
- సమస్య వస్తే మిమ్మల్ని ఎవరూ కాపాడలేరు
- ప్లకార్డులు ప్రదర్శించడం విద్వేషాలు రెచ్చగొట్టడమా?
- అరెస్టు రికార్డులను మా ముందు ఉంచండి
- పోలీసులకు హైకోర్టు వార్నింగ్
- మేజిస్ట్రేట్లను కూడా తప్పు పట్టాల్సి ఉంది
- అరెస్ట్ చేయడానికే కేసు పెడితే చాలా పెద్ద తప్పు
- హైకోర్టు ధర్మాసనం అక్షింతలు

అమరావతి:పోలీసుల ఓవరాక్షన్‌పై హైకోర్టు అక్షింతలు వేసింది. ప్రభుత్వంలో ఉండేవారి కోసం పనిచేస్తే సమస్యలొస్తాయి. అప్పుడు మిమ్మల్ని ఎవరూ కాపాడలేరని ఘాటుగా హెచ్చరిం చింది. ఇదే అంశానికి సంబంధించిన తమ మేజిస్ట్రేట్ల తీరుపైనా అసంతృప్తి వ్యక్తం చేసింది. చాలా క్యాజువల్‌గా కేసులు పెట్టి, వాంగ్మూలాలు సృష్టిస్తున్న పోలీసుల వ్యవహార శైలి చూస్తుంటే తమకు బ్లడ్ ప్రెజర్ (బీపీ) పెరిగిపోతోందని ఏపీ హైకోర్టు ధర్మాసనం వ్యాఖ్యానించడం చర్చనీయాంశంగా మారింది.

ఏదో ఒక కేసులో ఎవరో ఒకరిని అరెస్టు చేయాలన్న విధంగా పోలీసులు వ్యవహరిస్తున్నారని హైకోర్టు మండిపడింది. కేసుల విషయంలో పోలీసులు కొత్త కొత్త పద్ధతులు కనిపెడు తున్నారని, ప్రభుత్వ పెద్దల మెప్పు కోసం పని చేయొద్దని, పరిధి దాటి పనిచేస్తే.. భవిష్యత్తులో ఏదైనా సమస్య వస్తే ఎవరూ మిమ్మల్ని కాపాడరని సున్నితంగా హెచ్చరించింది.

మాదిగ మహాసేన వ్యవస్థాపక అధ్యక్షుడు ప్రేమకుమార్ అరెస్టుపై ఆయన కుమారుడు హైకోర్టు దాఖలు చేసిన హెబియస్ కార్పస్ పిటిషన్‌పై విచారణ చేపట్టిన ధర్మాసనం.. రాష్ట్రంలో ఇష్టానుసారంగా

మిగతా.. 2లో

# ఆందోళనకరంగా విద్యా విధానం

- ఇప్పుడు కాకపోతే ఇంకెప్పుడూ ప్రక్షాళన చేయలేం.
- 10 వేల మంది టీచర్ ఉద్యోగాలను భర్తీ చేశాం
- యువతలో నైపుణ్యం కొరవడి వెనుకబడిపోతున్నారు
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



హైదరాబాద్: విద్యా ప్రమాణాలను మెరుగుపరచడానికి ఆ రంగంలో సమూల ప్రక్షాళనకు శ్రీకారం చుట్టాల్సిన అవసరం ఉందని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి అభిప్రాయపడ్డారు. ప్రతి ఒక్కరూ దీన్ని ఒక సామాజిక బాధ్యతగా గుర్తించినప్పుడే వ్యవస్థలో అవసరమైన ప్రక్షాళన చేయడం సాధ్యపడుతుందని చెప్పారు.

విద్యా రంగంపై శాసనమండలిలో జరిగిన ప్రత్యేక చర్చకు ముఖ్యమంత్రి సమాధానమిచ్చారు. 2021 నేషనల్ అచీవ్‌మెంట్ సర్వేలో పేర్కొన్న గణాంకాలను సభలో వివరించారు. సబ్జెక్టుల వారిగా తెలంగాణలో ఏ స్థానానికి పడిపోయిందీ తెలిపారు. ఏ సబ్జెక్టులోనూ కనీస ప్రాథమిక సామర్థ్యాన్ని ప్రదర్శించలేని వారి సంఖ్య పెరగడం, ప్రభుత్వ పాఠశాలల్లో చేరికల సంఖ్య తగ్గడం పట్ల ఆందోళన వ్యక్తం చేశారు.

"విద్యావిధానంకొంత ఆందోళనకరంగా మారింది. ఎవరు అవునన్నా కాదన్నా ఇందులో వాస్తవం ఉంది. విద్యా రంగంలో పడిపోతున్న ప్రమాణాలను పెంచాలంటే కేవలం నిధుల కేటాయింపు ఒక్కటే సమస్యకు పరిష్కారం కాదు. అందరూ ఒక సామాజిక బాధ్యతగా భావించినప్పుడే సమస్యను పరిష్కరించ గలుగుతాం. విద్యా వ్యవస్థలో అవసరమైన మార్పులు, ప్రక్షాళన చేయడానికి సూచనలు, సలహాలు ఇవ్వండి. అందరి సూచనలతో సమగ్రమైన ఒక పాలసీ డాక్యుమెంట్‌ను రూపొందించి చర్చిద్దాం. పడిపోతున్న ప్రమాణాలను దృష్టిలో ఉంచుకొని ఇప్పటికీ మేల్కొనకపోతే భవిష్యత్తు తరాలకు మనం ద్రోహం చేసిన వారిమవుతాం. ఇప్పుడు కాకపోతే ఇంకెప్పుడూ ప్రక్షాళన చేయలేం.

విద్యారంగంలో ప్రమాణాలు పెంచాలన్న ఉద్దేశంతో ప్రభుత్వం అధికారంలోకి రాగానే, డీఎస్సీ నిర్వహించి 10 వేల మంది టీచర్ ఉద్యోగాలను భర్తీ చేశాం. ఏళ్ల తరబడి పెండింగ్‌లో ఉన్న టీచర్ల బదిలీలు, ప్రమోషన్లను పూర్తి చేశాం.

అయితే, విద్యాప్రమాణాలు పడిపోవడంలో కేవలం ప్రభుత్వానిదే కాకుండా సమాజంపైన కూడా బాధ్యత ఉంది. సామాజిక అవసరాలకు అనుగుణంగా విద్యార్థుల్లో నైపుణ్యం పెంచాల్సిన అవసరం ఉంది. రాజకీయ కోణంలో ఆలోచనలు చేసినన్ని రోజులు విద్యా వ్యవస్థను ప్రక్షాళన చేయలేం.

మిగతా.. 6లో

## రేవంత్.. 5 వేల కోట్లతో మీ అత్తగారి ఊరికి రోడ్డెలా వేస్తావ్?

- అమనగల్‌లో ముఖ్యమంత్రి భూముల కోసం నాలుగు లైన్ల రోడ్డు రింగ్ రోడ్డు, రీజనల్ రింగ్ రోడ్ ఉండగా మరో రోడ్డు ఎందుకు?.
- ఉద్యోగులకు, పెన్షనర్లకు ఇవ్వడానికి డబ్బులు లేవని చెబుతూనే 5,000 కోట్లతో అత్తగారి ఊరికి రోడ్లు వేస్తారా?.
- సుప్రీం నిబంధనలకు విరుద్ధంగా రేవంత్ వ్యాఖ్యలు
- రేవంత్ ఎలా తీర్పు ఇస్తారు?
- హైదరాబాదులో 50% సీసీ కెమెరాలు పనిచేయడం లేదు
- పెట్టిన సీసీ కెమెరాలును మెయింటైన్ చేయడంలో ఫెయిల్
- మాజీమంత్రి హరీశ్ రావు చిట్ చాట్



హైదరాబాద్: ముఖ్యమంత్రి సభలో మాట్లాడింది పూర్తిగా అసెంబ్లీ పార్లమెంటు వ్యవస్థకు విరుద్ధం విరుద్ధం. కోర్టులో పెండింగులో ఉన్న విషయాలను చట్టసభల్లో మాట్లాడకూడదు అని కౌల్ అండ్ శకధర్ పార్లమెంటరీ ప్రొసీజర్ బుక్‌లో స్పష్టంగా ఉంది. కోర్టు పరిధిని అధిగమించి ముఖ్యమంత్రి మాట్లాడారు. రాష్ట్రంలో పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేల అనర్హతపై సుప్రీంకోర్టులో కేసు పెండింగులో ఉన్నా కూడా ముఖ్యమంత్రి అసెంబ్లీలో ఈ విషయంపై జడ్జిమెంట్ ఇచ్చాడు. పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలు డిస్ క్వాలిఫై కారు, ఉప ఎన్నికలు రానే రావు అని జడ్జిమెంట్ ఇచ్చారు. ముఖ్యమంత్రి తన పరిధిని దాటి సుప్రీంకోర్టులో ఉన్న విషయం మీద మాట్లాడడం

మిగతా.. 2లో




09 తల్లిదండ్రులే స్ఫూర్తి!



06 అభివృద్ధికి క్రియేటివ్‌గా ఆలోచించాలి



03 నా మాటలు, ఆలోచనలు అర్థం కావడానికి 30 ఏళ్లు!



07 ఇక జర్నలిస్టులు అనే జీవులు కనిపించకుండా పోతారా?

జనం గుండె చప్పుడు
# మహానాడు
2
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ ‖ గురువారం 27, మార్చి 2025 ‖

## పోలీసుల తీరుతో మాకు బీపీ పెరుగుతోంది

**మొదటి పేజీ తరువాయి..**

నమోదవుతున్న కేసుపై సీరియస్ అయ్యింది. పోలీసులకు కీలక సూచనలు చేసింది. పెద్దల మెప్పుకోసం కాకుండా.. చట్టం, నిబంధనలు, పోలీసు మాన్యువల్‌కు లోబడి పనిచేయాలని సూచించింది. పోలీసులు ఏం చేస్తున్నా కోర్టు చూస్తూ ఊరుకుంటుందని భ్రమ నుంచి బయటకు రావాలని సూచించింది. తప్పు చేసిన వారిపై కేసు నమోదు చేయడం తప్పు కాదని, కానీ, అరెస్ట్ చేయడానికే కేసు పెడితే చాలా పెద్ద తప్పు అని కోర్టు అభిప్రాయపడింది.

మాదిగ మహాసేన వ్యవస్థాపక అధ్యక్షుడు ప్రేమకుమార్ అరెస్టుపై కోర్టు తీవ్రంగా స్పందించింది. ప్రేమ కుమార్‌ను అర్ధరాత్రి అరెస్ట్ చేస్తారా? అంత అత్యవసరంగా అరెస్టు చేయాల్సినంత కేసా ఇది? అని ప్రశ్నించింది. నాటకరూపంలో ప్రభుత్వాన్ని సెటైరికల్‌గా విమర్శించినందుకు కేసు పెడితే.. ప్రతి సినిమా హీరోను, ప్రతి నటుడిపై కేసు పెట్టి అరెస్ట్ చేయాల్సి ఉంటుందని ఏపీ హైకోర్టు అభిప్రాయపడింది.

ప్రభుత్వాన్ని వ్యంగ్యంగా విమర్శిస్తూ ఫ్లకార్డులు ప్రదర్శించడం తప్పా..? అని పోలీసులను కోర్టు నిలదీసింది. ఇది విద్వేషాలను రెచ్చగొట్టడం అవుతుందా..? అని ప్రశ్నించింది. కేవలం పోలీసులను మాత్రమే తప్పుపడితే సరిపోదని, తమ మేజిస్ట్రేట్లను కూడా తప్పు పట్టాల్సి ఉందని హైకోర్టు తెలిపింది. పోలీసులు ఏం దాఖలు చేస్తే దాని ఆధారంగా రిమాండ్ విధించేస్తున్నారని ఘాటుగా వ్యాఖ్యానించింది.

సోషల్ మీడియాలో ప్రేమ్‌కుమార్ రీల్ చూసి ఫిర్యాదు చేస్తే వెంటనే ఎలా రియాక్ట్ అవుతున్నారు? వ్యంగ్యంగా ప్రభుత్వాన్ని విమర్శించినందుకు బలవంతపు వసూళ్లకు పాల్పడ్డారంటూ కేసు పెడతారా? అరెస్టు సమయంలో పోలీసులు రికవరీ చేసింది రూ.300 మాత్రమేనని ధర్మాసనం విస్మయం వ్యక్తం చేసింది. ప్రేమ్‌కుమార్ అరెస్టు రికార్డులను తమకు అందించాలని కర్నూలు పోలీసులను కోర్టు ఆదేశించింది. ఈ మేరకు హైకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ రావు రఘునం దర్రావు, డాక్టర్ జస్టిస్ కుంభజడల మన్మథరావు ధర్మాసనం మంగళవారం ఉత్తర్వులు జారీ చేసింది.

## రేవంత్.. 5 వేల కోట్లతో మీ అత్తగారి ఊరికి రోడ్డెలా వేస్తావ్?

**మొదటి పేజీ తరువాయి..**

అసెంబ్లీ ప్రివిలేజ్ కిందకే వస్తుంది.

పాయింట్ ఆఫ్ ఆర్డర్ కింద నేను చెప్పే ప్రయత్నం చేస్తే మధ్యలో నా మైక్ కట్ చేశారు. ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరుకు నిరసనగా సభ నుంచి వాకౌట్ చేశాం. సలహాలు ఇవ్వాలంటే ఇవ్వచ్చని ముఖ్యమంత్రి చెప్పారు, కానీ సలహాలు ఇవ్వడానికి మైక్ ఇవ్వాలని కోరితే ఇవ్వలేదు. ప్రతిపక్షం గొంతు నొక్కే ప్రయత్నం చేస్తున్నారు. తక్కువ సభ్యులు ఉన్నవారికి మైక్ ఇస్తున్నారు, మాకు ఇవ్వడం లేదు.

టిఆర్ఎస్ ప్రభుత్వం బెట్టింగ్ యాప్స్ బ్యాన్ చేస్తూ వచ్చింది. కానీ, కాంగ్రెస్ ప్రభుత్వం 15 నెలల పాలనలో బెట్టింగ్ యాప్స్ ని కంట్రోల్ చేయడంలో విఫలమైంది. రాష్ట్రంలో ప్రతి మూడు గంటలకు ఒక అత్యాచారం, ఆరు గంటలకు ఒక హత్య జరగుతున్నది. లా అండ్ ఆర్డర్ మెయిన్ టైన్ చేయడంలో ప్రభుత్వం ముఖ్యమంత్రి ఫెయిలయ్యారు.

డిజిపి అధికారికంగా విడుదల చేసిన లెక్క ప్రకారం గత సంవత్సరం కంటే 23% క్రైమ్ రేట్ పెరిగింది అని చెప్పారు. 15 నెలల పాలనలో 9 కమ్యూనల్ రైట్స్ అయ్యాయి. ముఖ్యమంత్రిగా, హోం మంత్రిగా రేవంత్ రెడ్డి ఫెయిల్ అయ్యాడు. ఈ విషయాన్ని డీజీపీ ప్రకటించారు. నిన్న ఒకరోజే హైదరాబాదులో రెండు అత్యాచార ఘటనలు రెండు హత్యలు జరిగాయి.

హైదరాబాదులో 50% సీసీ కెమెరాలు పనిచేయడం లేదు. పెట్టిన సీసీ కెమెరాలును మెయింటైన్ చేయడంలో ఫెయిల్ అయ్యారు. పోలీసులకు ఆత్యాధునిక వాహనాలు మేం కొనిస్తే మీరు డీజిల్ పోయించే పరిస్థితిలో కూడా లేరు. పోలీస్ చరిత్రలో పోలీసు కుటుంబాలను పోలీసుల చేత అరెస్టు చేయించిన ఘనుడు సీఎం రేవంత్ రెడ్డి.

అమనగల్ లో ముఖ్యమంత్రి భూముల కోసం నాలుగు లైన్ల రోడ్లు రింగ్ రోడ్డు, రీజనల్ రింగ్ రోడ్ ఉండగా మరో రోడ్డు ఎందుకు? 5000 కోట్లు ఖర్చుపెట్టి 10 లైన్ల రోడ్డు ఎందుకు వేస్తున్నావ్? ఉద్యోగులకు పెన్షనర్లకు ఇవ్వడానికి డబ్బులు లేవని చెబుతూనే 5000 కోట్లతో అత్తగారి ఊరికి రోడ్లు వేస్తారా? రాష్ట్ర ప్రయోజనాల విషయం సోషల్ రెస్పాన్సిబిలిటీ ఉంది కాబట్టే తెలంగాణను నంబర్ 1 గా నిలిపాము. స్టేట్ ఓన్ టాక్స్ రెవెన్యూ (SOTR) కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ నెంబర్ వన్ . అదే విషయాన్ని రేవంత్ రెడ్డి ఈరోజు చెప్పాడు.

జానారెడ్డిని ఆదర్శంగా తీసుకోండి అన్నారు సీఎం . ఎమ్మెల్యేల నియోజకవర్గ అభివృద్ధి కోసం ఏసీడీపీ నిధులు ఇవ్వాలని కోరితే వెంటనే కేసీఆర్ వచ్చారు. మీరు కూడా ప్రతిపక్ష ఎమ్మెల్యేల నియోజకవర్గం అభివృద్ధి కోసం ఏసీ డీపీ నిధులు ఇవ్వండి. ఆర్థిక మాన్యం వల్ల 70 వేల కోట్లు గండి పడిందని సిఎం చెప్పాడు కానీ, ఈరోజు మాట మార్చి 95 శాతం realistic బడ్జెట్ అంటున్నాడు.

ప్రతిపక్షంలో ఉన్నప్పుడు భూములమ్మితే బొంద పెట్టడానికి కూడా స్థలం మిగలదు అని చెప్పి.. ఈరోజు అసెంబ్లీ సాక్షిగా భూముల అమ్మకాన్ని సమర్థిస్తున్నారు. గచ్చిబౌలిలోని 400 ఎకరాలను బీఆర్ఎస్ ప్రభుత్వం కొట్లాడి కాపాడింది. మీరు అధికారంలోకి వచ్చాక కోర్టు తీర్పు వచ్చింది. పార్టీ మారిన ఎమ్మెల్యేలు వాపస్ పోతారనీ డౌట్ వచ్చిందేమో, అందుకు ఉప ఎన్నికలు రావని అసెంబ్లీ సాక్షిగా ముఖ్యమంత్రి మాట్లాడిండు Grok లో బెస్ట్ సిఎం ఎవరు అని అడిగితే కేసీఆర్ అని చెపుతున్నది.

## నాతో పాటు అంతా పరిగెత్తాలి

**మొదటి పేజీ తరువాయి..**

విషయంలో క్రెడిబిలిటీ పోకుండా వ్యవహరించాల్సి ఉంది.

నిధుల కోసం, అప్పుల కోసం ఎన్ని మార్గాలు ఉంటే అన్ని మార్గాలు అన్వేషిస్తున్నాం. అప్పులు తెచ్చేది అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల కోసం. ఇలాంటి సమయంలో అందరం కలిసి పనిచేయాలి. నేను ఒక్కడినే పరిగెత్తుతూ పనిచేస్తే సరిపోదు. నాతో పాటు అంతా పరిగెత్తాలి. అప్పుడే సత్ఫలితాలు వస్తాయి.

గుంతలు పడిన 20 వేల కి.మీ రోడ్లు బాగు చేశాం. ఇంకా రూ.1000 కోట్లు కావాల్సి ఉంది. వాటిని కూడా విడుదల చేస్తాం. పథకాలు, కార్యక్రమాలపై ప్రజలు ఏం అనుకుంటున్నారు అనేది తెలుసుకుంటున్నాం. ప్రజల అభిప్రాయాలు తెలుసుకుని నాణ్యమైన సేవలు అందించవచ్చు. ప్రభుత్వం పీ4ను ప్రతిష్టాత్మకంగా తీసుకుంటోంది. ఉగాది రోజున దీనికి నాంది పలుకుతున్నాం.

జీరో పావర్టీ అనేది మన అందరి లక్ష్యం కావాలి. నేను 1995లో విజన్ డాక్యుమెంట్ గురించి చెబితే ఎగతాళి చేశారు. కానీ కళ్ల ముందు ఫలితాలు ఉన్నాయి. త్వరలో రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్‌లను మనం ప్రారంభిస్తున్నాం. వీటి ద్వారా కొత్త ఆవిష్కరణలకు నాంది పలుకుదాం. గోదావరి పుష్కరాలకు మనం కమిటీ వేశాం. పనులపై దృష్టిపెట్టాలి. అధికారులు ఫీల్డ్‌లో ఎక్కువ ఉండాలి. అప్పుడే ప్రజల సమస్యలు తెలుస్తాయి.

మంత్రులు, ఎమ్మెల్యేలను గౌరవించండి. వారు మీ దృష్టికి తెచ్చిన సమస్యలను పరిష్కరించండి. ప్రజాస్వామ్యంలో అధికారులు, నాయకులు కలిసి పనిచేయాలి. అప్పుడే సమస్యలు వెంటనే పరిష్కారమవుతాయి. లీడర్‌గా ఉండండి. ఫాలోవర్‌గా కాదు. కొత్తగా ఆలోచనలు చేసి అమలు చేయండి.

జిల్లాల్లో ఆకస్మిక తనిఖీలకు వెళ్లండి. మీ నిర్ణయాలు, చర్యలు మీడియా ద్వారా ప్రజలకు తెలియజేయండి. రూ.7 లక్షల కోట్ల పెట్టుబడులకు ఒప్పందాలు చేసుకున్నాం. ఇవన్నీ గ్రౌండ్ అయ్యేలా కలెక్టర్లు చొరవ చూపాలి. పెట్టుబడుదారులకు ఇబ్బందులు కలిగించకండి.

## రాష్ట్రాభివృద్ధికి పర్యాటకం ఒక గేమ్ ఛేంజర్

**మొదటి పేజీ తరువాయి..**

అక్కడ కల్పించాలన్నారు. రాజమండ్రిలో 5వేల గదులు లభ్యత కలిగేలా హెూటళ్ల నిర్మాణానికి కృషి చేయాలన్నారు. కేవలం రాజమండ్రి మాత్రమే కాకుండా విశాఖపట్నం, కాకినాడ, తిరుపతి, అమరావతి, అనంతపురంలో ఒక్కో ప్రాంతంలో 5వేల గదులు లభ్యత ఉండేలా హెూటళ్ల నిర్మాణానికి కలెక్టర్లు ప్రోత్సాహం అందించాలన్నారు.

### గోదావరి పుష్కరాలకు సన్నాహాలు

గోదావరి పుష్కరాలకు సన్నాహక చర్యలు మొదలు పెట్టాలని సీఎం అధికారులకు ఆదేశించారు. దీనికోసం వెంటనే ఇద్దరు ప్రత్యేకాధికారులను నియమిస్తున్నామన్నారు. ఐఏస్ అధికారులు వీరపాండ్యన్‌ను ప్రత్యేకాధికారిగా, విజయరామరాజును అధనపు అధికారిగా నియమిస్తున్న సీఎం తెలిపారు.

### పామాయిల్ సాగులో ప్రగతి సాధించాలి

దేశంలో పామాయిల్ సాగులో మన రాష్ట్రం దేశంలోనే నెంబర్ ఒన్‌గా ఉందన్నారు. దేశంలో 60 శాతం పామాయిల్ సాగు మన రాష్ట్రంలోనే జరుగుతోందన్నారు. మరింత ఎక్కువగా రైతులు పామాయిల్ సాగువైపు ప్రోత్సహించాలన్నారు. జాతీయ రహదారుల వెంబడి కూడా ఖాళీ స్థలల్లో పామాయిల్ చెట్లు పెంచే అవకాశాలను కేంద్ర ప్రభుత్వ సహకారంతో పరిశీలించాలన్నారు. తద్వారా రహదారులవెంబడి పచ్చదనం పెంచడమే కాకుండా రహదారులు శోభాయమానంగా కనిపిస్తాయన్నారు.

### కడియం నర్సరీలో నరేగా పనులు


కడియం నర్సరీలో నరేగా పథకం కింద పనులు చేయాలని దీనికి సంబంధించి వెంటనే చర్యలు తీసుకోవాలని సీఎం కోరారు. ఆక్వారంగం అభివృద్ధికి ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. ఆక్వా వ్యర్థాలు వృథాగా పోకుండా వాటి ద్వారా ప్రొటీన్ ఉత్పత్తులు తయారచేసే పరిశ్రమలను ప్రోత్సహించాలన్నారు.

### డెల్టాలో మూడు పంటలు

కృష్ణా, గోదావరి డెల్టా ప్రాంతాల్లో రైతులు మూడు పంటలు సాగు చేసే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. దానికున్న సాధ్యసాధ్యాలను అంచనా వేసి రైతులు మూడు పంటలు పండించేలా ప్రోత్సహించాలన్నారు. వరి తర్వాత రెండు డ్రై క్రాప్స్ పండిచడానికి వీలు కల్పించాలన్నారు.

### గోదావరి జిల్లాలు పురోగమించాలి

గోదావరి జిల్లాలు పురోగమిస్తూ ప్రగతిపథంలో ముందుకెళ్లాలని, ఆ దిశగా అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. కోనసీమ జిల్లా తలసరి ఆదాయం తక్కువగా ఉందని కారణాలు ఏంటీ అనేది అధికారులు విశ్లేషించుకోవాలన్నారు. కోనసీమ జిల్లాలు పురోగతిలో ముందుండేవి



ఇప్పుడు కాస్తంత వెనుకబడుతున్నాయని, ఇది మంచిది కాదని ఈ జిల్లాల అధికారులు వెంటనే దీనిపై దృష్టి సారించాలన్నారు. మెట్ట ప్రాంతమైన ఏలూరు తలసరి ఆదాయంలో ముందుంటే సారవంతమైన భూములున్న కోనసీమ జిల్లా వెనుకబడిపోవడం సరికాదని దీనిపైన అధికారులు కృషి చేయాలన్నారు. తమ తమ జిల్లాల్లో వృద్ధి రేటు పెంపొందించుకునే దిశగా చర్యలు తీసుకోవాలన్నారు.

## పవన్ పరువు తీసిన ‘మల్లి’కార్జున!

**మొదటి పేజీ తరువాయి..**

మల్లికార్జున మళ్లీ కూటమి సర్కారులో ఎలా ప్రత్యక్షమయ్యారు? జగనన్న పేరు మార్మోగించిన మల్లికార్జున సారును సర్కారు ఎలా తీసుకుంది? అసలు చాలామంది ఐఏఎస్‌లకే పోస్టింగులు లేక చకోరపక్షుల్లా ఎదురుచూస్తుంటే, ఈ మల్లన్నకు మళ్లీ పోస్టు ఇలా వచ్చిందనే కదా మీ డౌటనుమానం? ఏముంది.. సింపుల్. కళాభిమాని మండలి బుద్ధప్రసాద్ లాంటి అమాయకులుంటే.. ఇలాంటి మల్లన్నకు రిటైరయినా పోస్టింగులకు కొదువేముంటుంది? ఏదేమైనా పవన్ పరువు తీసిన మల్లన్న ఆవిధంగా ముందుకెళ్లారన్నమాట!

అమరావతి చిత్రకళ వీధి పోస్టర్ ఆవిష్కరించిన ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్. అయితే ఆ కార్యక్రమంలో భాగంగా భాషా సాంస్కృతిక శాఖ డైరెక్టర్ ఒక చిత్రాన్ని డిప్యూటీ సీఎం కి ఇచ్చారు. ఆ చిత్రం కళాకారుల మధ్యలో ఉప ముఖ్యమంత్రి ఉన్నట్లు చాలా వినూత్నంగా చిత్రించారు. అయితే ఆ చిత్రం గతంలో రోజా మంత్రిగా ఉన్న సమయంలో జగనన్న స్వర్ణోత్సవ సాంస్కృతిక సంబరాలు పేరిట ప్రజా ధనంతో జగన్ రెడ్డికి భజన చేశారు. ఆ సందర్భంగా జగన్ రెడ్డికి ఒక పెయింటింగ్‌ని రేగుళ్ల మల్లిఖార్జున ఇచ్చారు. ఇప్పుడు మళ్లి అదే దానికి పవన్ కళ్యాణ్ పెయింటింగ్ జోడించి, పవన్ మన్ననలు పొందాడు. కానీ పవన్‌కి అసలు నిజం తెలిస్తే.. మల్లిఖార్జున ఏమవుతారో ఏమో చూడాలి.

### మాకంటే భజన ఎవరూ చేయలేరు

ప్రతీ ప్రభుత్వానికి భజన చేయడంలో ఆరితేరిన వ్యక్తి, సాంస్కృతిక శాఖ డైరెక్టర్ రేగుళ్ల మల్లికార్జునరావు. ఆయనకు భజనంటే వృత్తి. ఏ కార్యక్రమం జరిగినా తన మార్క్ బొమ్మ గీయించడంలో అతను అధిగమించలేనివారు. బిజీ షెడ్యూల్‌లోనూ తన ఇంటి వద్ద జగన్ పుస్తకాలతో, చిత్రపటాలతో భజన చరిత్రను రాసేవారన్న ప్రచారం లేకపోలేదు.

### జగన్ భజనలో మల్లికార్జున ప్రత్యేకత

- **భజన చరిత్రకారుడు: జగన్ పుస్తకాలతో కల్పించిన ప్రత్యేక కార్యక్రమాలు చేస్తూ భజనలో కొత్త కోణాలను తెచ్చారు.**
- **“మంచి కళాకారుడివి” – జగన్ ప్రశంసలు:**
- **షిక్కటి నవ్వుతో “నువ్వు గొప్ప కళాకారుడివి మల్లికార్జున!” అంటూ జగన్ పట్ల ఆయనకు ప్రశంసలు అందించేవారు.**


### ప్రతీ మంత్రి కోసం భజన

జగన్ మాత్రమే కాదు, మంత్రి పదవిలో ఎవరు ఉన్నా వారికి మల్లికార్జున భజన చేస్తూ అధికారికి తగిన గౌరవం ఇవ్వకుండా సగం కాలం భజనకే కేటాయించేవారన్న విమర్శలు లేకపోలేదు.

అధికారంలో ఉన్నప్పుడు కేవలం ప్రజల కష్టం పక్కన పెట్టి, పాలకుల ఫోటోలు గీయడం, పుస్తకాలు ప్రచురించడం, అనవసర భజన కార్యక్రమాలతో తన విశేషత చాటుకోవడం మల్లికార్జున ప్రత్యేకత. ఈ క్రమంలో ప్రజల నిధులు వృథా అయ్యాయని కళాకారులూ, అధికారులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.



చివ్వేంల మండలం మొగ్గయ్య గూడెం గ్రామంలో ఎండిన పంటలపొలాలను పరిశీలించి రైతులతో మాట్లాడిన మాజీ మంత్రి, స్థానిక ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డి



డిజిటల్ న్యూస్ పేపర్
గురువారం 27, మార్చి 2025
జనం గుండె చప్పుడు
# మహానాడు
www.mahanaadu.com

# ఆస్తి పన్ను బకాయిదారులకు భలే మంచి అవకాశం!


**ఆస్తి పన్ను బకాయిదారులకు ఏపీ మున్సిపల్ శాఖ గుడ్ న్యూస్**

- అమరావతి: ఆస్తి పన్నుపై వడ్డీలో రాయితీ ప్రకటిస్తూ మున్సిపల్ శాఖ నిర్ణయం
- ఈ నెలాఖరు వరకూ పెండింగ్ ఉన్న వడ్డీ బకాయిల్లో 50 శాతం రాయితీ ఇస్తూ జీవో జారీ
- ప్రజల నుంచి వచ్చిన విజ్ఞప్తులు, పేరుకుపోయిన కోట్లాది రూపాయిల ఆస్తి పన్ను వసూలు కోసం రాయితీ నిర్ణయం తీసుకున్న ఏపీ ప్రభుత్వం










## LOW TAX





**2025 మార్చి 31 లోపు బకాయిలు కడితే వడ్డీలో 50 శాతం రాయితీ**

**ఆస్తి పన్ను బకాయిదారులకు ఏపీ పురపాలక శాఖ బంపర్ ఆఫర్**

జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || గురువారం 27, మార్చి 2025



## కూటమి పాలనలో ప్రజల దరికి ప్రభుత్వ సేవలు

◆ ఎమ్మెల్యే గళ్ళా మాధవి



**గుంటూరు, మహానాడు:** అవినీతి, కక్షపూరిత రాజకీయాలతో గత వైసీపీ సర్కారు, స్థానిక వైసీపీ ప్రజాప్రతినిధులు కాలం గడిపేశారని ఫలితంగా నేడు ప్రజల నుండి సమస్యలు వెల్లువెత్తుతున్నాయని పశ్చిమ నియోజక వర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవి అన్నారు. తెలుగుదేశం పార్టీ ఆదేశాల మేరకు ఇక్కడి టీడీపీ కార్యాలయంలో ఎమ్మెల్యే బుధవారం ప్రజా గ్రీవెన్స్ డే నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు. ప్రజలకు అభివృద్ధి, సంక్షేమాన్ని అందించాలన్న లక్ష్యంతో ఎన్డీయే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని, ప్రజలకు ప్రభుత్వ సేవలను మరింత చేరువ చేయటానికి ఇప్పటికే వాట్సాప్ గవర్నెన్స్ పేరుతో అనేక సేవలను అందిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకుడు సింహాద్రి కనకాచారి, తదితరులు పాల్గొన్నారు.

## నా మాటలు, ఆలోచనలు అర్థం కావడానికి 30 ఏళ్లు!

◆ ఏపీ కలెక్టర్ల సదస్సుల్లో తెలంగాణ ఎమ్మెల్యే కూనంనేని వ్యాఖ్యలపై చంద్రబాబు స్పందన

**అమరావతి, మహానాడు:**

ఉమ్మడి రాష్ట్రంలో చంద్రబాబు సీఎంగా ఉన్న సమయంలో టూరిజంపై చేసిన వ్యాఖ్యలను తెలంగాణ సభలో సీపీఐ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు ప్రస్తావించారు. ఇప్పుడు సమాజంలో ఏ ఇజం లేదు... ఉన్నదంతా టూరిజమే





అని నాడు చంద్రబాబు అనేవారు అంటూ ప్రస్తావించడం విశేషం. చంద్ర బాబు నాడు ఇజంపై చెప్పిన మాటే నిజం అంటూ తెలంగాణ సభలో ఆయన అభిప్రాయపడ్డారు. పత్రికలో వచ్చిన ఆ వార్తను కలెక్టర్ల సదస్సుల్లో టూరిజం అంశంపై మాట్లాడుతూ సీఎం చంద్రబాబు ప్రస్తావించారు. ఏ ఇజం లేదు అని నేను నాడు అంటే కమ్యునిస్టులు నాపై విరుచుకుపడ్డారు...నాపై విమర్శలు చేశారు. ఇప్పుడు తెలంగాణలో శాసన సభ్యుడు మాట్లాడుతూ ఖర్చు లేని ఇజం టూరిజమే అంటూ స్టేట్మెంట్ ఇచ్చారని చంద్రబాబు ఈ సందర్భంగా గుర్తు చేశారు.

తాను చెప్పిన మాటలను, తన ఆలోచనలను అర్థం చేసుకోవడానికి 30 ఏళ్లు పట్టింది అంటూ సీఎం నవ్వుతూ వ్యాఖ్యానించారు. ్న ఇప్పుడు అంత సమయం లేదని... త్వరగా ప్రాజెక్టులు తెచ్చి.... .ప్రజల జీవితాల్లో మార్పులు తేవాలని కోరారు. రాష్ట్రంలో ఇటు రాయలసీమ నుంచి అటు ఉత్తరాంధ్ర వరకు టూరిజం అభివృద్ధికి అనేక అవకాశాలు ఉన్నాయని, కలెక్టర్లు జిల్లాల వారీగా టూరిజం అభివృద్ధి ప్రాజెక్టులపై శ్రద్ధ పెట్టాలని సూచించారు.

తద్వారా స్థానికంగా ఉపాధి అవకాశాలు పెరుగుతాయని.... ఎకనమీ పెరిగి...ప్రభుత్వ ఆదాయం పెరుగుతుందని సీఎం అభిప్రాయపడ్డారు. ఎక్కువ ఖర్చు లేకుండా ఉపాధి కల్పించే రంగం టూరిజం అని ముఖ్యమంత్రి వ్యాఖ్యానించారు. ప్రతి జిల్లాలో కొన్ని ప్రత్యేకతలు ఉన్నాయని, వాటికి అనుగుణంగా పనిచేస్తే టూరిజం పెద్ద ఉపాధి మార్గం అవుతుందన్న సీఎం చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు.

# ఉద్యానవన ఉత్పత్తులకు మార్కెటింగ్ సౌకర్యాలను విస్తృత పరచాలి

◆ జోన్-5లోని జిల్లాల ప్రగతి ప్రణాళికలపై సీఎం చంద్రబాబు సమీక్ష

**అమరావతి, మహానాడు:**


2025-26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన జోన్-5లోని శ్రీ సత్య సాయి, నంద్యాల, అనంతపురం జిల్లాల ప్రగతి ప్రణాళికలను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కలెక్టర్ల సదస్సులో సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.

ఈ జోన్లో హార్టికల్చర్, లైవ్ స్టాక్ అభివృద్ధికి విస్తృత అవకాశాలు ఉన్నాయి. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటూ తలసరి ఆదాయాన్ని పెంచాలని సూచించారు. ఇంకా, సీఎం ఏమన్నారంటే..

ఉద్యానవన పంటల సాగు విషయంలో దేశంలోనే మొదటి స్థానంలో మన రాష్ట్రం ఉంది. ప్రత్యేకించి జోన్ 5 లోని అనంతపురం, నంద్యాల, శ్రీ సత్య సాయి, కర్నూలు, వైఎస్ఆర్ కడప తదితర ఐదు జిల్లాల్లో ఉద్యాన పంటలను విస్తృత స్థాయిలో సాగు అవుతున్నాయి. అయితే ఈ పంటల సాగు విషయంలో ప్రి హార్వెస్టింగ్, హార్వెస్టింగ్, పోస్ట్ హార్వెస్టింగ్‌లో ఉత్తమ విధానాలను అమల్లోకి తెచ్చే అంశంపై జిల్లా కలెక్టర్లు ప్రత్యేక దృష్టి సారించాలి. ఉద్యానవన ఉత్పత్తులకు తగిన ధరలు వచ్చేంతవరకు రైతులు నిలువ చేసుకునే విధంగా కోల్డ్ చైన్ లింకేజీ సౌకర్యాలను పెంచడమే కాకుండా మార్కెటింగ్ సౌకర్యాలను విస్తృత పరచాలి.

ఈ జోన్‌లోని ఐదు జిల్లాల్లో పారిశ్రామిక అభివృద్ధికి కూడా ఎక్కువ అవకాశాలు ఉన్నాయి, ఈ అంశంపై జిల్లా కలెక్టర్లు ప్రత్యేక దృష్టి సారించాలి. రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 20 లక్షల మంది వర్క్ ఫ్రం హోం విధానం ద్వారా పనిచేసే విధంగా అవకాశం కల్పించేందుకై ప్రతి గృహానికి బ్రాడ్ బ్యాండ్ నెట్వర్క్ సౌకర్యాన్ని కల్పించాలి. టెంపుల్ టూరిజానికి విస్తృత స్థాయిలో ఈ జోన్ లో అవకాశం ఉంది. ఈ జోన్ లో టెంపుల్ టూరిజం అభివృద్ధిపై జిల్లా కలెక్టర్లు ప్రత్యేక దృష్టి సారించాలి. రుతుపవనాలు వచ్చే లోపే ఉపాధి హామీ నిధులను ఉపయోగించుకొని పెద్ద ఎత్తున వాటర్ హార్వెస్టింగ్ స్ట్రక్చర్లను నిర్మించడం ద్వారా భూగర్భ జలాల మట్టాలను పెంచే విధంగా జిల్లా కలెక్టర్లు అందరూ ప్రతిష్ఠమైన చర్యలు చేపట్టాలి. రుతుపవనాలు తదుపరి చెరువులు, రిజర్వాయర్ల లోని భూ ఉపరితల జల మట్టాలు తగిన స్థాయిలో నిలువ ఉండేలా తగు జాగ్రత్తలు తీసుకోవాలి.

అదేవిధంగా కెనాల్స్ ద్వారా ప్రవహించే జలాలను కూడా పరిరక్షించే విధంగా స్ట్రక్చర్ల నిర్మించాలి. ఈ ఏడాది నవంబర్ మాసంలో జరుగనున్న శ్రీ సత్య సాయి శత జయంతి ఉత్సవాలను




పటిష్ఠంగా నిర్వహించే విధంగా చర్య చేపట్టాలి. రాయలసీమ స్టీల్ ప్లాంట్ పనులను సకాలంలో పూర్తిచేయాలి. కర్నూలు స్మార్ట్ సిటీ ప్రాజెక్టు ను వర్కౌట్ చేయాలి. కర్నూలు, అనంతపూర్, హిందూపూర్ ను ఇండస్ట్రియల్ జోన్ గా అభివృద్ధి పరచాలి. శ్రీ సత్య సాయి జిల్లా కలెక్టర్ చేతన్, నంద్యాల జిల్లా కలెక్టర్ రాజకుమారి, అనంతపురం జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ వారి జిల్లాలలో 15% ప్లస్ గ్రోత్ రేట్ సాధించే విధంగా జిల్లా ప్రగతి ప్రణాళికలను, ప్రభుత్వ దృష్టికి తీసుకు రావాల్సిన నిర్దిష్ట సమస్యలను ఈ సమావేశంలో వివరించారు.

## కొత్త జిల్లాల అభివృద్ధికి దృష్టి సారించాలి

◆ సీఎం చంద్రబాబు నాయుడు

**అమరావతి, మహానాడు:**

సచివాలయంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన జరుగుతున్న మూడో విడత జిల్లా కలెక్టర్ల సమావేశం రెండోరోజు సీఎం మాట్లాడారు. ఉమ్మడి జిల్లాల్లోని అధికారులతో సంబంధం లేకుండా కొత్త జిల్లాలో జిల్లా అధికార్లకు పూర్తి స్థాయిలో పవర్స్ డెలిగేట్ చేయండి. ఆయా జిల్లాలోని అధికారులు స్వేచ్ఛగా వారి విధులను నిర్వహించుకునే అవకాశం కల్పించండి.

దీనికి సంబంధించిన ఆదేశాలను హెచ్ ఓ డి లు రెండు రోజుల్లో జారీ చేయాలి. కొత్త జిల్లాలలో ఎటువంటి స్టాఫ్ సమస్య లేకుండా స్టాఫ్ రెగ్యులేషన్ కార్యక్రమాలు చేపట్టాలి. పని ఒత్తిడికి తగ్గట్టుగా అధికారులు, సిబ్బందిని కేటాయించాలి. ప్రతి జిల్లా హెడ్ క్వార్టర్ లోను ప్రత్యేకించి కొత్త జిల్లాల హెడ్ క్వార్టర్లో కనీసం మూడు హోటల్స్ ఉండేలా చూడాలి. కొత్త జిల్లాల్లో మౌలిక వసతుల కల్పన అంశంపై కూడా అధికారులు ప్రత్యేక దృష్టి సాధించాలి.

## వ్యవసాయ శాస్త్రవేత్త రాఘవయ్య ఇక లేరు

**గుంటూరు, మహానాడు:** విశ్రాంత వ్యవసాయ శాస్త్రవేత్త బండ్ల రాఘవయ్య(87) కన్నుమూశారు. కొద్ది రోజుల నుంచి అనారోగ్యానికి గురైన ఆయన చికిత్స నిమిత్తం ప్రైవేట్ హాస్పిటల్ లో చేరారు. అక్కడ తెల్లవారుజామున తుదిశ్వాస విడిచారు. హైదరాబాద్ ఎన్జీ రంగా విశ్వవిద్యాలయం, బాపట్ల వ్యవసాయ పరిశోధన కేంద్రంలో కొత్త వంగడాలపై అనేక పరిశోధనలు చేసి జాతీయ అంత ర్జాతీయ స్థాయిలో అవార్డులు సాధించారు. పిడుగురాళ్ల మండలం, జానపాడుకి చెందిన రాఘవయ్య మృతదేహాన్ని గుంటూరులోని సిద్ధార్థ నగర్ 2/2,ఇంద్రప్రస్థ అపార్ట్ మెంట్‌కు తరలించారు. బుధవారం సాయంత్రం స్తంభాలగరువు మహాప్రస్థానంలో అంత్యక్రియలు జరిపినట్టు కుటుంబ సభ్యులు తెలిపారు.



# ఖోఖో, హాకీ క్రీడలకు ప్రచారం అవసరం

◆ హాకీకి ఏపీ ఒకప్పుడు ప్రసిద్ధి

◆ అసోసియేషన్లు తమ కార్యకలాపాలను విస్తృతం చేయాలి

◆ ప్రత్యేక ప్రణాళికలు రూపొందించాలి

◆ దాతలను సంప్రదించాలి

◆ క్రీడలను పల్లెలకు తీసుకువెళ్ళాలి

◆ శాప్ ఛైర్మన్ అనిమిని రవినాయుడు పిలుపు



**విజయవాడ, మహానాడు:**

క్రీడాకారుల అభ్యున్నతే ధ్యేయంగా అసోసియేషన్లు తమ కార్యకలాపాలను విస్తృతం చేయాలని ఏపీ స్పోర్ట్స్ అథారిటీ ఛైర్మన్ అనిమిని రవినాయుడు పిలుపునిచ్చారు. విజయవాడలోని శాప్ కార్యాలయంలో ఏపీ హాకీ, ఖోఖో అసోసియేషన్ల నిర్వాహకులతో బుధవారం ఆయన సమీక్షించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ల కార్యకలాపాలు, సమస్యలు, క్రీడల అభివృద్ధికి సంబంధించిన అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా రవినాయుడు మాట్లాడుతూ అసోసియేషన్లు బలోపేతమవ్వాలని, అలాగే జిల్లాల్లో సైతం కమిటీలను బలోపేతం చేయాలని సూచించారు. స్పోర్ట్స్ ఫెడరేషన్ క్యాలెండర్‌ను మాత్రమే కాకుండా స్టేట్ అసోసియేషన్, జిల్లా అసోసియేషన్లు కూడా క్యాలెండర్లను తయారుచేసి సమర్థవంతంగా క్రీడలను నిర్వహించాలని సూచించారు.

ఖోఖో బలోపేతానికి ప్రత్యేక ప్రణాళికలు రూపొందించాలని, ఒక ప్రాంతానికే ఖోఖోను పరిమితం చేయకుండా రాష్ట్రవ్యాప్తంగా అన్ని నియోజకవర్గాలు, మండలాల్లో సైతం ఖోఖో క్రీడను నిర్వహించాలన్నారు. ముఖ్యంగా ఖోఖో, హాకీ క్రీడలకు ఉన్న బ్రాండ్‌ను అసోసియేషన్లు ఎప్పుడైతే ప్రచారం చేస్తాయో మారుమూల ప్రాంతాలకు సైతం క్రీడలు వేగవతంగా చేరతాయన్నారు. హాకీ క్రీడకు ప్రసిద్ధి చెందిన ఏపీ నేడు వెనుకంజలో ఉందని, హాకీ అసోసియేషన్ పనితీరు మెరుగుపర్చుకోవాలని సూచించారు. అన్ని జిల్లాల్లోనూ హాకీని నిర్వహించేలా చర్యలు చేపట్టాలని, హాకీకి పూర్వ వైభవం తీసుకొచ్చే విధంగా అసోసియేషన్ కృషి చేయాలన్నారు.

### అసోసియేషన్లపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి

క్రీడా అసోసియేషన్లపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తుందని శాప్ ఛైర్మన్ రవినాయుడు పేర్కొన్నారు.

అసోసియేషన్లు ఆర్థికంగా పుంజుకోవాలని, ఆర్థిక పరిపుష్టి కలిగిన వ్యక్తులను, ఔత్సాహికులను అసోసియేషన్లలో భాగస్వామ్యం చేయాలన్నారు. క్రీడాకారులను గుర్తించడంతోపాటు క్రీడలను దత్తత తీసుకునేవిధంగా పీపీపీ విధానాన్ని ముందుకుతీసుకెళ్లాలన్నారు. కొత్త క్రీడాకారులను తయారుచేసేందుకు ప్రణాళికలు రూపొందించాలన్నారు. క్రీడల ద్వారా కొలువుల సంఖ్యను పెంచాలన్నారు. క్రీడాయాప్‌ను ఆయా క్రీడా అసోసియేషన్లు ముందుకు తీసుకెళ్లాలని, క్రీడాయాప్ వల్ల కలిగే ప్రయోజనాలను క్రీడాకారులందరికీ తెలియజేయాలని అన్నారు.

దాతలు ముందుకొచ్చి క్రీడలను, క్రీడాకారులను దత్తత తీసుకోవడంతోపాటు క్రీడలను ప్రోత్సహించేందుకు అవసరమైన నిధులను సమకూర్చేలా అసోసియేషన్లు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీ ఖోఖో అసోసియేషన్ అధ్యక్షుడు ఎమ్.సీతారామి రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ ప్రసాద్, ఏపీ హాకీ అసోసియేషన్ ప్రెసిడెంట్ చాణక్యరామ్, సెక్రటరీ హర్షవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.



## హస్తం, ఫ్యాన్ గుర్తులను రద్దు చేయాలి

◆ పాకా సత్యనారాయణ డిమాండ్

**అమరావతి, మహానాడు:** కాంగ్రెస్‌కు హస్తం గుర్తు, వైఎస్సార్ కాంగ్రెస్‌కు ఫ్యాన్ గుర్తు లను రద్దు చేసి వేరే గుర్తు లను ఆయా పార్టీలకు కేటాయించాలని పాకా సత్యనారాయణ డిమాండ్ చేశారు. కాషాయం రంగు చొక్కా వేస్తే ఆ రంగు బీజేపీదేనంటూ అభ్యంతరం చెబుతున్న సందర్భంలో ప్రతి మనిషికి చెయ్యి ఉంటుంది. దీని ప్రభావం ఉండదా? పోలింగ్ బూత్ లలో ఫ్యాన్ ఉంటోంది? దీని ప్రభావం ఉండదా? అంటూ పాకా ప్రశ్నించారు. ఏపీ ఎలక్షన్ కమీషన్ రాజకీయ పార్టీల సమావేశానికి బీజేపీ నేతలు రాష్ట్ర ఉపాధ్యక్షుడు వేటుకూరి సూర్యనారాయణ రాజు, బీజేపీ రాష్ట్ర డిసిప్లినరీ కమిటీ చైర్మన్ పాకా సత్యనారాయణ హాజరయ్యారు. ఈ సందర్భంగా సత్యనారాయణ మాట్లాడారు. ఈ సందర్భంగా బీజేపీ ఐదు ప్రధాన అంశాలను ఎలక్షన్ కమీషన్ ముందుంచింది. ఎపిక్ కార్డులను బ్లర్ చేసి మోసాలకు పాల్పడున్నారని, తిరుపతి బై ఎలక్షన్లలో ఎపిక్ కార్డుల మోసాలు భారీ సంఖ్యలో గుర్తించామని బీజేపీ నేతలు కమీషన్ దృష్టికి తీసుకువెళ్ళారు. పోలింగ్ బూత్‌ల వద్ద సదుపాయాలు, సౌకర్యాలు పెంచాలని, ఎన్నికల్లో వివాదాలు పరిష్కారానికి కోర్టులను ఆశ్రయించడానికంటే ముందే ఎలక్షన్ కమీషన్ చర్యలు తీసుకోవాలని, ఎన్నిక జరిగిన వీవీపీఏటీలు 50% నుంచీ 20% వరకూ పరిశీలించి తుది నిర్ణయం చెప్పాలి.. ఇది రెండు నెలల వ్యవధిలో జరగాలని కోరారు.

గ్రాడ్యుయేట్, టీచర్స్ ఎంఎల్సీల విషయంలో టీచర్స్ ఓట్లను టీచర్స్ ఎంఎల్సీకి మాత్రమే పరిమితం చేయాలి. టీచర్స్‌కు గ్రాడ్యుయేట్లలో ఇవ్వడంతో గ్రాడ్యుయేట్ ఓట్లను ప్రభావితం చేస్తున్నారు. వృద్ధులు, వికలాంగులకు వేసవి కారణంగా ఇబ్బంది కలుగకుండా సదుపాయాలు పెంచాలని బీజేపీ నేతలు కోరారు.

**వ్యవసాయ శాఖమంత్రి అచ్చెన్నాయుడుకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కేక్ కట్ చేసి అచ్చెన్నాయుడుకు తినిపించిన సీఎం. అచ్చెన్నాయుడుకు శుభాకాంక్షలు తెలిపిన సీఎస్ కె.విజయానంద్, మంత్రులు.**



# ఒళ్ళు దగ్గర పెట్టుకొని మాట్లాడాలి

◆ పర్సంటేజీలను కేటీఆర్ నిరూపించాలి

◆ లేదంటే సభకు, రాష్ట్ర ప్రజలకు క్షమాపణ చెప్పాలి

◆ రాష్ట్రంపై పడి అడ్డగోలుగా దోచుకున్నారు

◆ పోరాటాల ద్వారా తెచ్చుకున్న భూ చట్టాలను ఒక్క కలం పోటుతో కనుమరుగు చేశారు

◆ పట్టాదారు కాలం పెట్టి సాగుకాలం ఎత్తివేసి దుర్మార్గమైన ధరణి చట్టం తెచ్చారు

◆ బడ్జెట్‌పై చర్చలో భాగంగా కేటీఆర్, పల్లా రాజేశ్వర్ రెడ్డిల కు ఘాటుగా సమాధానం ఇచ్చిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు

**హైదరాబాద్:** 30% పర్సంటేజీలు అంటూ సభ్యుడు కేటీఆర్ చేసిన ప్రకటన నిరూపించాలి లేదంటే సభకు, రాష్ట్ర ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు ఘాటుగా స్పందించారు. మేము బాధ్యతతో రాజకీయాల్లోకి వచ్చాం, అణగారిన వర్గాలు, బాధితులు, తాడితులు, పీడితుల పక్షాన నిలబడ్డం. మీలాగా రాష్ట్రంపై పడి అడ్డగోలుగా దోచుకోలేదు.. మీరు రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారు అన్నారు.

సభ్యులు మాట్లాడేటప్పుడు నిబద్ధతతో, ఒళ్ళు దగ్గర పెట్టుకునే మాట్లాడాలి... ఏది మాట్లాడితే అది చెల్లుబాటు అవుతుంది అనుకుంటున్నారా? అని ప్రశ్నించారు. మాట్లాడే ప్రతి మాట జాగ్రత్తగా ఒళ్లు దగ్గర పెట్టుకుని మాట్లాడాలి అన్నారు.

డిస్కషన్, డిబేట్ పేరిట సభలో ప్రతి మాట అబద్ధాలు మాట్లాడితే ఎట్లా అధ్యక్ష అన్నారు. 40,000 కోట్ల పనులకు సంబంధించిన బిల్లులు మీరు పెండింగ్లో పెట్టి పోయారు, మీ పాపం వల్ల మొత్తం లక్ష కోట్ల బిల్లులు పెండింగ్లో పడ్డాయి. పనులు చేసిన వాళ్ల బిల్లులు రాక సెక్రటేరియట్ చుట్టూ తిరుగుతున్నారని తెలిపారు.

రాజీవ్ గాంధీ సివిల్స్ అభయ హస్తం పేరిట అడ్డ గోలుగా ప్రకటనలు ఇచ్చామని అబద్ధాలు మాట్లాడితే ఎట్లా, మేము ప్రకటనలు ఇచ్చింది మీరు చూశారా అని ప్రశ్నించారు.

రాష్ట్రం నుంచి సివిల్ సర్వీస్ పరీక్షలకు మెయిన్స్, ఇంటర్వ్యూలకు ఎంపికైన వారిని ఆర్థికంగా ప్రోత్సహించాలని నిర్ణయించాం, మన రాష్ట్ర విద్యార్థులకు అవకాశం వస్తే మన ప్రతిష్ట పెరుగుతుంది, ఎప్పుడైనా అవకాశం వస్తే రాష్ట్ర ప్రయోజనాలు కాపాడతారు అన్న భావనతో వారిని ప్రోత్సహించినట్లు తెలిపారు.

సాయుధ రైతాంగ పోరాట స్ఫూర్తితో.. దున్నేవారికి భూములపై హక్కులు ఉండాలని కాంగ్రెస్ ప్రభుత్వాలు భూ హక్కులు కల్పించాయని వివరించారు. బూర్గుల రామకృష్ణారావు గారు సీఎంగా ఉన్నప్పుడు రైతులకు, కౌలుదారులకు హక్కులు కల్పించారని వివరించారు. ఆనాటి నుంచి కాంగ్రెస్ తెచ్చిన సిఫారసులు భూ సంస్కరణ ద్వారా 1970 లలో లక్షలాదిమందికి భూ హక్కులు వచ్చాయని వివరించారు.

మీరు వచ్చాక పట్టాదారు కాలం పెట్టి, సాగుకాలం ఎత్తేసి దుర్మార్గమైన ధరణి చట్టం తెచ్చారని ఆగ్రహం వ్యక్తం చేశారు. భూ సంస్కరణల ద్వారా కాంగ్రెస్ ప్రభుత్వం 24 లక్షల మందికి భూములు పంచితే మీరు ధరణి చట్టం ద్వారా పార్ట్- బి లో పెట్టి అధికారుల చుట్టూ రైతులను తిప్పారు. వెరిఫికేషన్ లేకుండా



భూములు రిజిస్ట్రేషన్ చేసే అధికారాన్ని తాసిల్దార్లకు కట్టబెట్టారు. అనేక పోరాటాల ద్వారా వచ్చిన భూ చట్టాలను కాలరాశారు అన్నారు.

ధరణిని బంగాళాఖాతంలో కలిపేస్తామని అన్నాం, ప్రజలు నమ్మరు మాకు ఓటు వేశారు. 1970ల లో ప్రధానమంత్రిగా ఇందిరా, రాష్ట్ర ముఖ్యమంత్రిగా పీవీ నరసింహారావు భూములు పంపిణీ చేశారు. ఇంకా కొన్ని భూములు మిగిలిపోతే నక్షల్ బరీ ఉద్యమం వచ్చింది. మాకు భూములు అక్కరలేదని... భూ స్వాములు తెల్ల కాగితంపై రాసి ఇచ్చి పట్టణాలకు వెళ్లిపోయారు.

సాగుకాలంలో రైతుల పేర్లు రాస్తే విజయ భాస్కర్ రెడ్డి సీఎంగా ఉన్న కాలంలో హక్కులు కల్పించారు. మీరు ఆక్యుపేషన్ కాలం ఎత్తేసి.. పట్టాదారులకు అవకాశం కల్పించి తిరిగి జాగిర్దారులు, జమీందారులకు అవకాశం కల్పించారు.

జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ ‖ గురువారం 27, మార్చి 2025 ‖








# వైసీపీ ఎమ్మెల్యే ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి భూకబ్జా!

- టీడీపీ గ్రీవెన్స్‌లో ఫిర్యాదు
- వైసీపీ హయాంలో పింఛన్లు తొలగించారని ఆవేదన
- వికలాంగుల కోటాలో ప్రభుత్వం ఇచ్చిన ఇంటిపై హక్కు కల్పించాలని వేడుకోలు
- ఆర్జీలను స్వీకరించిన రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ ఛైర్మన్ గోనుగుంట్ల కోటేశ్వరరావు, ఆంధ్రప్రదేశ్ కళింగ వెల్ఫేర్, అభివృద్ధి కార్పొరేషన్ ఛైర్మన్ రోణంకి కృష్ణంనాయుడు

**మంగళగిరి, మహానాడు:** ఇక్కడి టీడీపీ కేంద్ర కార్యాలయంలో బుధవారం నిర్వహించిన ప్రజా వినతుల స్వీకరణ కార్యక్రమంలో వైసీపీ నాయకుల ఆగడాలతోపాటు అనేక సమస్యలపై ఫిర్యాదులు వచ్చాయి. బాధితుల నుంచిరాష్ట్ర గ్రంథాలయ పరిషత్ ఛైర్మన్ గోనుగుంట్ల కోటేశ్వరరావు, ఆంధ్రప్రదేశ్ కళింగ వెల్ఫేర్, అభివృద్ధి కార్పొరేషన్ ఛైర్మన్ రోణంకి కృష్ణం నాయుడులు వినతులు స్వీకరించారు. వీరు సంబంధిత అధికారులతో సానుకూలంగా స్పందించారు.

- మహేశ్వరి రియల్ ఎస్టేట్‌కు చెందిన టి.తమ్మినేని ప్రభాకర్ నాయుడు ప్రైవేటు స్థలం కొనుగోలు నిమిత్తం తాము డబ్బులు చెల్లిస్తే స్థలం ఇవ్వలేదు. నెల నెల కంతుల ప్రకారం చెల్లించిన డబ్బును ఎగ్గొడుతున్నాడు. లక్షలాదిరూపాయలు కట్టించుకున్నాడు. స్థలమివ్వమని అడిగితే తమపై దాడికి దిగుతున్నాడుంటూ తిరుపతి అవిలాల రూరల్ చంద్రగిరి మండలం మాదినేని పెద్దరెడ్డయ్య, మాదినేని లక్ష్మీదేవిలు మొరపెట్టుకున్నారు.
- వికలాంగుల కోటాలో తమకు ప్రభుత్వం ఇచ్చిన గృహంలో నివసించడానికి స్థానిక ఎమ్మార్వో అడ్డుకుంటున్నట్టు కృష్ణా జిల్లా తలపిల్లి గ్రామంలోని కృష్ణాపురంలోని వికలాంగుల కాలనీలోని చింతలచెరువు సుధాకర్ రావు గ్రీవెన్స్ లో తన ఆవేదన వ్యక్తం చేశారు. ఎమ్మార్వో ఆ ఇంటిలోకి ప్రవేశించనివ్వకపోవడంతో తాము బయట పడుకుంటున్నామన్నారు. ప్రభుత్వం వికలాంగుల కోటా కింద ఇచ్చిన ఇంటిపై తమకు హక్కు కల్పించాలని వేడుకున్నారు.







వెంటనే ఫోన్‌లో మాట్లాడి సమస్యల పరిష్కారానికి కృషి చేశారు.

- వైసీపీ ఎమ్మెల్యే ఆకేపాటి అమర్ నాథరెడ్డి ఇతరుల ఆర్ఎస్ఆర్ భూమి అయిన సర్వే నెంబర్ 56/1లోని 5 ఎకరాల పొలం అక్రమంగా ఆన్ లైన్ చేసుకున్నారు. అందులో అర ఎకరా టీడీపీకి రిజిస్టర్ చేసి అందులో టీటీడీ కల్యాణ మండపం నిర్మించి బిల్లు చేసుకున్నారు. మిగతా 5 ఎకరాలు తన భార్య పేరుమీద రాయించుకొని అనుభవిస్తున్నారని విచారణ జరిపి న్యాయం చేయాలంటూ అన్నమయ్య జిల్లా రాజంపేట మండలం మేకవారిపల్లె గ్రామానికి చెందిన గన్నె సుబ్బనర్సయ్యనాయుడు గ్రీవెన్ సెల్‌లో ఫిర్యాదు చేశాడు.
- జగన్ హయాంలో తన వృద్ధాప్య పింఛన్ ఆపేశారని, తన పింఛన్‌ను పునరుద్ధరించాలంటూ బాపట్ల జిల్లా చీరాల నియోజకవర్గం వెటపాలెం మండలం దేశాయిపేట గ్రామానికి చెందిన చల్లా ఏకాంబరం మొరపెట్టుకున్నారు.
- మహాశివరాత్రి అంటే.. గత నెల 27వ తేదీన శ్రీశైలం డ్యామ్ లో పడి చనిపోయిన వారితో పాటు ఇంకా పలువురు తమకు చంద్రన్న బీమా పథకాన్ని అందించాలంటూ మొరపెట్టుకున్నారు. గ్రీవెన్స్ నాయకులు
- ప్రభుత్వం కేటాయించిన స్థలంలో మసీదు నిర్మించుకుంటుంటే వైసీపీకి చెందిన కొందరు నాయకులు తమపై దాడి చేసి పోలీసు స్టేషన్‌లో తప్పుడు కేసులు బనాయించి మసీదు నిర్మాణాన్ని అడ్డుకుంటున్నారు. ప్రభుత్వం మసీదు నిర్మాణానికి ఇచ్చిన డాక్యుమెంట్లను పరిశీలించి మసీదు నిర్మాణానికి అనుమతులు ఇప్పించాల్సిందిగాను, ఎటువంటి అడ్డంకులు లేకుండా మసీదు నిర్మాణానికి సహకరించాలని అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గం పెనగలూరులోని కొందరు ముస్లింలు గ్రీవెన్స్ లో కోరారు.
- వైసీపీ ప్రభుత్వ హయాంలో లేని పొలాన్ని తన పేరున ఉన్నట్టు వీఆర్ఓ 5 ఎకరాల 60 సెంట్లు ఆన్‌లైన్‌లో ఎక్కించారు. తన పేరున ఉన్న 5 ఎకరాల 60 సెంట్ల పొలాన్ని తన పేరు నుంచి తొలగించాలని కృష్ణా జిల్లా గుడివాడకు చెందిన శేషారత్నకుమారి వాపోయారు. ఆన్ లైన్ లో తన పేరున భూమి ఉండడంతో రేషన్ కార్డు మీద వచ్చే పథకాలన్నీ ఇవ్వడంలేదని మొరపెట్టుకున్నారు.
- గ్రీవెన్స్‌లో వీటన్నింటిపై సానుకూలంగా స్పందిస్తూ సంబంధిత అధికారులకు ఫోన్‌లు చేసి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకున్నారు.





# నెరవేరిన 'నిజం గెలవాలి' హామీ!

- గోశాలలో మంచినీటి బోరు నిర్మించిన సీఎం భార్య భువనేశ్వరి

**నంది గోశాల, మహానాడు:** కర్ణాటకలోని కోలార్ జిల్లా కేజీఎఫ్ పరిధిలోని నంది గోశాలను నారా భువనేశ్వరి బుధవారం సందర్శించారు. నిజం గెలవాలి యాత్ర సమయంలో గోశాలలో మంచినీరు లేక గోవులు అల్లాడుతున్నాయని గోశాల నిర్వాహకులు నారా భువనేశ్వరి దృష్టికి తీసుకువెళ్ళారు. దీంతో ఆమె స్పందించి వెంటనే బోరు వేయించారు. ఈ సందర్భంగా నారా భువనేశ్వరి కి మహిళలు ఘన స్వాగతం పలికారు.





# టీడీపీ బలోపేతం దిశగా ప్రతి ఒక్కరూ పనిచేయాలి

- ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ

**రాజుపాలెం, మహానాడు:** రాజుపాలెం మండలంలో రాజుపాలెం గ్రామంలో కల్యాణ మండపం వద్ద బుధవారం మండల బూత్ ఇన్‌ఛార్జీలకు, నాయకులకు కార్యకర్తలకు తెలుగుదేశం పార్టీ సభ్యత్వాన్ని ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.

కుటుంబ సాధికార సారధులను ఏర్పాటు చేసి పార్టీ బలోపేతం దిశగా ప్రతి ఒక్కరూ పనిచేయాలని పిలుపునిచ్చారు. ప్రతి 60 మంది ఓటర్లకు ఒక సారథి ఉంటారని వారికి ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలను తెలియజేయడంతో పాటు పార్టీ బలోపేతానికి కుటుంబ సాధికార సారథులు కృషి చేయాలని కోరారు.

రాజుపాలెంలో నిర్వహించిన ప్రజాదర్బార్ లో ఎమ్మెల్యే పాల్గొని ప్రజల సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. ప్రజల నుంచి వచ్చిన



వినతులను స్వీకరించి సంబంధిత అధికారులతో మాట్లాడి తక్షణమే సమస్యల పరిష్కార దిశగా పనిచేయాలని అధికారులకు సూచించారు.

# మంచి ప్రభుత్వం... మంచే చేస్తుంది

- ఎమ్మెల్యే గోరంట్ల

**రాజమహేంద్రవరం, మహానాడు:** మంచి ప్రభుత్వం వచ్చిందని, ప్రజలకు మంచే చేస్తుందని రాజమహేంద్రవరం రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్యచౌదరి పేర్కొన్నారు. కడియం మండల పరిషత్ కార్యాలయంలో ఎం.పీ.పీ వెలుగుబంటి వెంకట సత్యప్రసాద్ అధ్యక్షతన జరిగిన ఆదరణ–3 అవగాహన సదస్సులో ముఖ్య అతిథిగా గోరంట్ల హాజరయ్యారు. ఆ సందర్భంగా ఎమ్మెల్యే గోరంట్ల మాట్లాడుతూ ఆనాటి తెలుగుదేశ ప్రభుత్వ హయాంలో ఆదరణ పథకం పేరుతో వివిధ కుల వృత్తుల వారికి అనేక రకాల పనిముట్లను అందించామని, గత ప్రభుత్వం ఈ పథకాన్ని తుంగలో తొక్కి ప్రజలకు ఇవ్వవలసిన పనిముట్లను గోదాములకే పరిమితం చేసి తుప్పు పట్టేలా చేసిందని విమర్శించారు.

సమావేశానికి విచ్చేసిన నాయకులందరూ ఏ వృత్తుల వారికి ఏ ఏ



పరికరాలు అవసరం అవుతాయో అధికారులకు తెలపాలని, వారికి ఉపాధి పెంచే విధంగా ప్రభుత్వం ఆలోచన చేస్తుందన్నారు. నాణ్యమైన పనిముట్లు అందించే విధంగా కార్యచరణ జరుగుతుందని తెలిపారు. అర్హులైన వారికి కులమతాలు, పార్టీలు చూడకుండా పనిముట్లు అందించి, పేద ప్రజలను ఆదుకోవాలని కోరారు.

ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కే.రమేష్, మండల పరిషత్ ఉపాధ్యక్షుడు పంతం గణపతి, కలిదిండి విశాలాక్షి గోవింద్, మార్గాని సత్యనారాయణ, చెల్లుబోయిన శ్రీనివాస్, సర్పంచులు మోసగంటి సత్యవతి, చెక్కపల్లి మురళీకృష్ణ, పాటంశెట్టి రాంజీ, ప్రత్తిపాటి రామారావు చౌదరి, గట్టి సుబ్బారావు, నాగిరెడ్డి రామకృష్ణ, పాతూరి రాజేష్, ముమ్మిడి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



# శ్రీకాకుళం జిల్లాలో కెమికల్ ఇంజినీర్లకు డిమాండ్

- ఫార్మా సంస్థలకు ఈ నైపుణ్య వనరుల కొరత ఉంది
- జిల్లా తలసరి ఆదాయం పెంపు దిశగా చర్యలు
- ప్రభుత్వ ఉద్యోగులందరికీ ఏఐ టూల్స్‌పై శిక్షణ
- కలెక్టర్ స్వప్నిల్ దినకర్

**అమరావతి, మహానాడు:** శ్రీకాకుళం జిల్లాలో కెమికల్ ఇంజినీర్లకు విపరీతమైన డిమాండు ఉందని శ్రీకాకుళం జిల్లా కలెక్టరు స్వప్నిల్ దినకర్ తెలిపారు. ఫార్మా రంగంలో జిల్లా వేగంగా అభివృద్ధి చెందుతోందని చెప్పారు. కలెక్టర్ల సదస్సులో ఆయన తన జిల్లా ప్రగతి గురించి పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. జిల్లాలో ఫార్మా సంస్థల నుంచి కెమికల్ ఇంజినీర్లకు డిమాండు ఎక్కువగా ఉందని తెలిపారు. పాలిటెక్నిక్ కళాశాలలో ఇప్పటికే కెమికల్ ఇంజినీరింగ్‌లో డిప్లొమా కోర్సులు ప్రారంభించామన్నారు. తలసరి ఆదాయంలో శ్రీకాకుళం జిల్లాలో తలసరి ఆదాయం పెంచేదిశగా చర్యలు తీసుకుంటున్నాం.

2025-2026 ఆర్థిక సంవత్సరంలో జిల్లాలో తలసరి ఆదాయం రూ.1.85 లక్షలు సాధించాలని లక్ష్యంగా పెట్టుకున్నా మని చెప్పారు. జిల్లాలో రైతులు కేవలం వరి పంట మాత్రమే ప్రధానంగా సాగు చేస్తున్నారు. ప్రత్యామ్నాయ పంటల సాగు దిశగా కూడా ప్రోత్సహించనున్నామన్నారు. వ్యవసాయం, పరిశ్రమలు, సేవల రంగంలో శ్రీకాకుళం జిల్లాలో ప్రగతి సాధించడానికి ఉన్న అన్ని అవకాశాలను వినియోగించుకోబోతున్నట్టు తెలిపారు.

జిల్లాలో అరసవల్లి, శ్రీకూర్మం పర్యాటక, ఆధ్యాత్మిక క్షేత్రాలుగా ఉన్నాయని, పర్యాటకరంగం పరంగా కూడా జిల్లాను అభివృద్ధి చేయనున్నామన్నారు. జిల్లాలో ప్రభుత్వ ఉద్యోగులందరికీ కూడా ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ టూల్స్ ఉపయోగించడంపై ప్రత్యేకంగా శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ప్రతి మూడు నెల లకు ఒకసారి 200 మంది ఉద్యోగులకు ఈ శిక్షణ అందించనున్నామన్నారు.



# 'పార్వతీపురం మన్యం'... 'డోలీ' రహిత జిల్లాగా మార్చేందుకు కృషి

- కందుల సాగును ప్రోత్సహిస్తున్నాం
- వెయ్యి ఎకరాల్లో నిమ్మగడ్డి సాగు
- తలసరి ఆదాయం పెంచే దిశగా చర్యలు
- కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ ప్రణాళికలు

**అమరావతి, మహానాడు:** పార్వతీపురం మన్యం జిల్లాను డోలీల రహిత జిల్లాగా మార్చడానికి ప్రణాళికాబద్ధంగా పనిచేస్తున్నామని పార్వతీపురం మన్యం జిల్లా కలెక్టరు శ్యామ్ ప్రసాద్ తెలిపారు. జిల్లా కలెక్టర్ల సదస్సులో బుధవారం ఆయన తన జిల్లా ప్రగతిపైన పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఇచ్చారు. జిల్లాలో గిరిజనం ఎక్కువగా ఉన్నారని, కొండ ప్రాంతాల్లో రహదారి సదుపాయం లేకు డోలీలు ఉపయోగిస్తున్నారని, ఆ పరిస్థితి కనిపించకుండా ఉండేలా రహదారి సదుపాయం కల్పనే ధ్యేయంగా పనిచేస్తున్నామన్నారు. 250 మంది ప్రజలున్న ఆవాసాలకు కూడా రహదారి సదుపాయం కల్పించాలనే దిశగా ప్రణాళికలు రూపొందించామన్నారు.

అరకు కాఫీ బ్రాండ్ ఇమేజ్ వచ్చిందని అలాగే మన్యం ప్రాంతంలో జీడిపప్పు సాగును ప్రోత్సహించి ఇక్కడి జీడికి కూడా బ్రాండ్ ఇమేజ్ వచ్చేలా చేస్తామన్నారు. అపరాల సాగును కూడా ప్రోత్సహిస్తున్నామని చెప్పారు. జిల్లాలో అనీమియా ఎక్కువగా ఉందని దాన్ని కూడా తగ్గించేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు.

కంటైనర్లలో హెల్త్ క్లినిక్‌లు ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. ప్రస్తుతం జిల్లా తలసరి ఆదాయం రూ.1.67లక్షలుగా ఉందని దాన్ని వచ్చే 2025-26 ఆర్థిక సంవత్సరంలో రూ.1.94 లక్షలకు పెరిగేలా చర్యలు తీసుకుంటున్నట్టు చెప్పారు. జిల్లా ప్రగతికి పర్యాటరంగం ఎంతో దోహదపడుతుందని, పర్యాటక రంగంలో జిల్లాను అభివృద్ధి చేయడానికి ప్రణాళికలు రచించామన్నారు. జిల్లాలో ట్రైబల్ ఇంజినీరింగ్ కాలేజీ నిర్మాణ పనులు 60 శాతం పూర్తి కావచ్చాయని తెలిపారు.



# 'మ్యాంగో క్లస్టర్ జోన్'గా విజయనగరాన్ని తీర్చిదిద్దుతాం!

- భోగాపురం విమానాశ్రయం పనులు 70 శాతం పూర్తి
- సమీపంలో ఫైవ్ స్టార్ హెూటల్ నిర్మిస్తోంది
- తారకరామా ప్రాజెక్టును పూర్తి చేసి నీళ్లిస్తాం
- ప్రతి పోలీసు స్టేషన్‌కు ఒక డ్రోన్
- జిల్లా కలెక్టర్ బీఆర్ అంబేద్కర్

**అమరావతి, మహానాడు:** భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయ నిర్మాణ పనులు దాదాపు 70 శాతం పూర్తి అయ్యాయని విజయనగరం జిల్లా కలెక్టర్ బీఆర్ అంబేద్కర్ తెలిపారు. జిల్లా కలెక్టర్ల సదస్సులో బుధవారం ఆయన తన జిల్లా ప్రగతి గురించి పవర్ పాయింట్ ప్రజంటేషన్ 2ఇచ్చారు. జిల్లాను మ్యాంగో క్లస్టర్ జోన్ ఏర్పాటు చేసే ప్రయత్నాలు చేస్తున్నామని తెలిపారు. భోగాపురం విమానాశ్రయం నిర్మాణపనుల కారణంగా జిల్లాలో నాలుగు లక్షల మెట్రిక్ టన్నుల ఇసుక అవసరముందని ఈ డిమాండుకు తగ్గట్టు జిల్లాలో ఇసుక లభ్యతకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. విమానాశ్రయానికి దగ్గర్లో ఒక ఫైవ్ స్టార్ హెూటల్ కూడా రాబోతోందన్నారు. విమానాశ్రయం పూర్తయిన తర్వాత విమానాశ్రయానికి రోజుకు 5 ఎంఎల్డీ నీళ్లు సరఫరా చేయాల్సి ఉంటుందని, దీని కోసం తారకరామా ప్రాజెక్టును పూర్తిచేయాల్సిన అవసరముందని, ఆ దిశగా కూడా చర్యలు తీసుకుంటున్నామన్నారు. జిల్లాలో ప్రతి పోలీసు స్టేషన్లో ఒక డ్రోన్ ఏర్పాటు చేస్తున్నాం. విజయనగరం ప్రభుత్వాసుపత్రిలో ఒక డయాలసిస్ సెంటర్ ఏర్పాటు చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. జిల్లాలో పైడితల్లి ఆలయం, రామతీర్థంలు పర్యాటక ఆధ్యాత్మిక క్షేత్రాలుగా అభివృద్ధి చేసి పర్యాక రంగంలోనూ జిల్లాలో ఆదాయం పెంచుతామన్నారు. జిల్లాలో ఏర్పాటు చేసిన గిరిజన విశ్వవిద్యా లయంలో జూన్ నెల నుంచి తరగతులు ప్రారంభం కానున్నాయని చెప్పారు.



# ఎరువుగా గుర్రపుడెక్క ఆకు

- ప్రాసెసింగ్ పరిశ్రమలకు ప్రోత్సహం
- 612 హెక్టార్లలో కొత్తగా ఉద్యాన పంటల సాగు
- పశ్చిమ గోదావరి జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి

**అమరావతి:** సాగు నీటి కాలవల్లో విస్తారంగా పెరిగే గుర్రపుడెక్క ఆకును ఎరువుగా మార్చి సద్వినియోగం చేసుకునే దిశగా కృషి చేస్తున్నామని పశ్చిమ గోదావరి జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి తెలిపారు. ఈ దిశగా ముందుకొచ్చే సంస్థలకు ప్రోత్సహించే చర్యలు తీసుకుంటున్నామన్నారు.

కలెక్టర్ల సదస్సులో ఆమె తమ జిల్లా ప్రగతి గురించి వివరించారు. పశ్చి మ గోదావరి జిల్లాలో సాగునీటి కాలువల్లో గుర్రపుడెక్క ఆకు విపరీతంగా పెరుగుతుందని, ఇది సాగునీటి ప్రవాహానికి కూడా ఇబ్బందికరంగా ఉంటుందని, అయితే ఈ గుర్రపు డెక్క ఆకును ఎరువుగా మార్చే దాన్ని సద్వినియోగం చేసుకోవడం ద్వారా అటు గుర్రపు డెక్క ఆకు సమస్యను పరిష్కరించుకునే అవకాశాలపైన కూడా తాము పనిచేస్తున్నామని వివరించారు. రాబోయే ఆర్థిక సంవత్సరంలో జిల్లాలో తలసరి ఆదాయం రూ.3.50లక్షలు సాధించాలన్నది తమ లక్ష్యమన్నారు.

జిల్లాలో ఆక్వారంగంలో గణనీయమైన ప్రగతి సాధించాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. ప్రస్తుతం జిల్లాలో చేపలు, రొయ్యల సాగు 1.33 లక్షల ఎకరాల నుంచి 1.50లక్షల ఎకరాలకు పెంచే దిశగా పనిచేస్తున్నామన్నారు. జిల్లాలో పశువైద్యశాలల భవనాలు చాలా వరకు శిథిలావస్థలో ఉన్నాయని వాటిని వెంటనే మరమ్మతులు చేయడం, కొత్తవి నిర్మించడానికి సహకారం కావాలని కోరారు.

జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || గురువారం 27, మార్చి 2025



# సంజయ్.. సీఎం రేవంత్ కోవర్ట్

- కాంగ్రెస్ వైఫల్యాలను విమర్శించరేం?
- అధికారంలో ఉన్నది మేమా? కాంగ్రెస్సా?
- రేవంత్ ఏడుస్తాడు.. బండి అరుస్తాడు
- ఇద్దరూ కలసి ఒకే నాటకం ఆడుతున్నారు
- సంజయ్‌కు బీఆర్ఎస్ ఎమ్మెల్సీ డాక్టర్ దాసోజు శ్రవణ్ సవాల్

హైదరాబాద్: "తెలంగాణ రాజకీయాల్లో మ్యాచ్‌ఫిక్సింగ్ కేసులు నడుస్తున్నాయి. కేంద్రహోం శాఖ సహాయమంత్రి బండి సంజయ్ ఇక్కడ సీఎం రేవంత్ రెడ్డికి కోవర్టుగా పనిచేస్తున్నారు. రేవంత్ ఏడుస్తాడు.. బండి అరుస్తాడు.. చివరకు ఇద్దరూ కలసి ఒకే నాటకం ఆడతారు. ఎక్కడైనా ప్రతిపక్షాలు ప్రతిపక్షాన్ని విమర్శిస్తాయా? అధికార పార్టీని కదా విమర్శించాలి? కానీ సంజయ్.. అధికారంలో ఉన్న కాంగ్రెస్ అక్రమాలు, ప్రజావ్యతిరేక విధానాలను విమర్శించకుండా.. ప్రధాన ప్రతిపక్షమైన మా పార్టీని మాత్రమే లక్ష్యంగా పెట్టుకున్నారంటే, ఆయన సీఎం రేవంత్ కోవర్టు కాక మరేమనాలి? మేం దశాబ్దాల నుంచి ప్రజాక్షేత్రంలో పోరాడుతున్నాం. మాకు నిందలు, జైళ్లు కొత్త కాదు. కానీ కేసీఆర్‌పై నువ్వు చేసిన ఆరోపణలు నీకు దమ్ముంటే నిరూపించు" అని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ డాక్టర్ దాసోజు శ్రవణ్, కేంద్రమంత్రి బండి సంజయ్‌కు సవాల్ విసిరారు.

దాసోజు ఇంకా ఏమన్నారంటే...

తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కెసిఆర్ పై బండి సంజయ్ చేస్తున్న అసందర్భ- అకాల దాడి చూస్తుంటే ఒక విషయం ఇప్పటికే స్పష్టంగా కనిపిస్తోంది. కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి పదవి వహిస్తున్న బండి సంజయ్ కుమార్ , నిజానికి తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల్లో ఒక రాజకీయ తోలు బొమ్మగా మారిపోయారు. ఆయన తాను గెలిచిన కరీంనగర్ పార్లమెంట్ స్థానం కోసం రేవంత్ రెడ్డి అందించిన "సహాయానికి" బహుశా ఈ విధంగా కృతజ్ఞతలు తెలుపుతున్నట్టున్నారు.

ఇటీవల ఆయన చేసిన ఆరోపణలు - చాలా సంవత్సరాల క్రితం కాంగ్రెస్ నేతలు చేసిన అసత్య ఆరోపణలను.. అచ్చంగా పడికట్టు మాదిరిగా పదేపదే పునరుక్తి చేయడం ద్వారా, ఆయన నిజంగా బీజేపీకి చెందిన నాయకుడిగా కాకుండా, కాంగ్రెస్ పార్టీకి, ప్రత్యేకించి రేవంత్ రెడ్డి కి సంబంధించిన గుట్టుచప్పుడు కాకుండా పనిచేస్తున్న కోవర్ట్ అని స్పష్టమవుతుంది.

తెలంగాణలో నిజమైన ప్రజాభిమానాన్ని కలిగి ఉండే నాయకుడైతే, బండి సంజయ్ ఇప్పుడు అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వ పాలన వైఫల్యాలను, అవినీతిని, స్కాంలను ప్రశ్నించాల్సింది. కానీ ఆయన అధికార పార్టీపై నోరుమూసి, మరో విపక్షమైన బీఆర్ఎస్ ను మాత్రమే టార్గెట్ చేయడం వల్ల, ఆయన లోపభూయిష్టమైన రేవంత్ రెడ్డి పట్ల విధేయత బయటపడుతోంది. ఇది తెలంగాణలో కాంగ్రెస్ - బీజేపీ మధ్య ఉన్న దుర్నీతి అక్రమ సంబంధం నిర్ధ్వంతంగా బయటపెడుతోంది.



ఈ కుట్ర క్రమం చూస్తే ఇది మరింత స్పష్టమవుతుంది: కాంగ్రెస్ నేతలు ఒకప్పుడు నిరాధార ఆరోపణ చేశారు. ఇప్పుడు అదే ఆరోపణను బండి సంజయ్ రేవంత్ చేతిలోని చిలుకలా పదేపదే చెపుతున్నారు. కాంగ్రెస్ - బీజేపీ ఇద్దరూ కలిసి, బీఆర్ఎస్ పార్టీని, కల్వకుంట్ల చంద్రశేఖర్ రావుని లక్ష్యంగా చేసుకుని దుష్ప్రచారానికి పాల్పడుతున్నారు.


ఇది తెలంగాణ ప్రజలు అర్థం చేసుకోవలసిన నగ్న సత్యం ఏమిటంటే "రేవంత్ ఏడుస్తాడు, బండి అరుస్తాడు. ఇద్దరూ కలసి ఒకే నాటకం ఆడుతున్నారు."

వాస్తవాలను నిరూపించని పాత ఆరోపణలను మళ్ళీ బయటపెట్టి, ఎలాంటి విచారణ లేకుండా ప్రచారం చేయడం వల్ల బండి సంజయ్ కాంగ్రెస్ పార్టీతో కలిసిపోయారని స్పష్టమవుతోంది.

బీఆర్ఎస్ ఈ విధమైన కుట్రలకు ఎదురొడ్డి నిలబడుతుంది. బండి సంజయ్, అతని సహచరులు చేసిన నిందలకు సంబంధించి ప్రతీ చట్ట పరమైన మార్గాన్ని వినియోగించుకొని, న్యాయం కోసం పోరాడుతుంది. కేసీఆర్ తెలంగాణ రాష్ట్రం కోసం చేసిన త్యాగాలను, సాధనను ఎటువంటి గటర్ రాజకీయాలు చెరిపివేయలేవు. బండి సంజయ్.. మీ ఆరోపణలకు స్పష్టమైన ఆధారాలు చూపండి. లేదా చట్టపరంగా, రాజకీయపరంగా, నైతికంగా ఎదురయ్యే ఫలితాలను ఎదుర్కొనండి.

# ఫసల్ బీమా యోజన అమలు చేయకుండా ప్రభుత్వం అడ్డుకుంటోంది.

- పంటలకు బోనస్ ఇవ్వడం లేదు
- కాంగ్రెస్ రైతు వ్యతిరేక విధానాలు
- బీజేపీ తెలంగాణ రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కొండపల్లి శ్రీధర్ రెడ్డి



హైదరాబాద్: గత కొన్ని రోజులుగా బిజెపి నాయకులు జిల్లాల వారీగా పర్యటిస్తూ రైతుల సమస్యలు తెలుసుకున్నారు. అసెంబ్లీ వేదికగా బిజెపి శాసనసభ్యులు రైతుల సమస్యలపై ప్రస్తావిస్తే, కాంగ్రెస్ ప్రభుత్వం పట్టనట్లు వ్యవహరిస్తోంది. ఫసల్ బీమా యోజనను అమలు చేయకుండా రాష్ట్ర ప్రభుత్వం అడ్డుకుంటోంది.

ఎన్నికల వేళ ప్రత్యేక బీమాతో పంటల బీమా పథకం తీసుకొస్తామని చెప్పారు. ఇంతవరకు అమలుకు నోచుకోలేదు. రైతుల ప్రయోజనాల కోసం బిజెపి కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో పోరాటం కొనసాగిస్తాం. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలను నెరవేర్చేంత వరకు, రైతులకు ప్రయోజనాల కోసం బిజెపి కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో సుమారు 8 జిల్లా కలెక్టర్‌ల దగ్గర రైతు సత్యాగ్రహ దీక్ష చేస్తున్నాం.

మార్చి 28వ తేదీన ఉమ్మడి జిల్లాల్లో కలెక్టరేట్ల ఎదుట ఉ. 10 గం.ల నుంచి మ. 2 గం.ల వరకు రైతు సత్యాగ్రహ దీక్ష చేస్తాం. కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో రూ. 2 లక్షల రుణమాఫీ పూర్తికాలేదు, రైతు భరోసా నిధులు ఇవ్వడం లేదు, కౌలు రైతులకు సాయం మాటలకే పరిమిత మైంది, పంటలకు బోనస్ ఇవ్వడం లేదు. ప్రధాన ప్రతిపక్షంగా ఉన్న బీఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ పార్టీని కాపాడే ప్రయత్నం చేస్తోంది. రైతుల సమస్యలను పక్కదోవ పట్టించే ప్రయత్నం చేస్తోంది.

కాంగ్రెస్-బీఆర్ఎస్ పార్టీలు తెలంగాణలో కుస్తీ పడినట్లు నటిస్తూ, స్టాలిన్ ఇంట్లో దోస్తీ కట్టాయి. కేటీఆర్ కు రాములవారి తలంబ్రాలకు, అక్షింతలకు తేడా తెలియకుండా హేళనగా, హిందూ సమాజాన్ని అవమానించేలా మాట్లాడుతున్నరు. బీఆర్ఎస్ పార్టీ ప్రజా సమస్యలను చర్చకు రాకుండా చేస్తూ, కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కాపాడుతూ, ప్రజాదృష్టిని మరల్చుతోంది.

బీజేపీ కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో రైతుల పక్షాన కొట్లాడుతాం. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చేంతవరకు, రైతుల పక్షాన శాంతియుతంగా నిరసనలు, ధర్నా కార్యక్రమాలు నిర్వహిస్తాం.

# వైసీపీ నేత కొడాలి నానికి అస్వస్థత



హైదరాబాద్: వైసీపీ నేత కొడాలి నాని అస్వస్థతకు గురయ్యారు. హైదరాబాద్ గచ్చిబౌలిలోని ఏఐజీ ఆసుపత్రికి ఆయనను తరలించారు. ప్రస్తుతం ఆయనకు వైద్యులు చికిత్స అందిస్తున్నారు. కొడాలి నాని అస్వస్థతకు గురయ్యారనే వార్త తెలియగానే గుడివాడ వైసీపీ నేతల్లో ఆందోళన నెలకొంది. ఆయనను పరామర్శించేందుకు, కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పేందుకు ఒక్కొక్కరుగా ఆసుపత్రికి బయలుదేరారు.


మంగళవారం రాత్రి ఆయనకు గ్యాస్ట్రిక్ సమస్య తలెత్తడంతో ఆసుపత్రిలో చేరారు. ఆయనకు గుండె సంబంధిత సమస్య ఉందని గుర్తించిన వైద్యులు చికిత్స అందిస్తున్నారు. ఇప్పటికే వైద్యులు కొన్ని పరీక్షలు పూర్తి చేశారు. బుధవారం మధ్యాహ్నం తర్వాత కొడాలి నాని ఆరోగ్య పరిస్థితికి సంబంధించి డాక్టర్లు హెల్త్ బులిటెన్ విడుదల చేసే అవకాశముంది. గత రెండు రోజులుగా ఆయన అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నారు. మరోవైపు కిడ్నీ సమస్య ఉన్నట్లు సమాచారం.

కాగా రాష్ట్రంలో వైసీపీ అధికారం కోల్పోవడంతో కొన్నాళ్లుగా కొడాలి నాని యాక్టివ్‌గా లేరు. పార్టీ కార్యక్రమాలకు ముందుడే ఆయన.. సరిగా కనిపించడంలేదు. ఇక సోషల్ మీడియాలో ఆయన అనారోగ్య కారణలతో రాజకీయాలకు దూరంగా ఉంటున్నారంటూ వార్తలు చక్కర్లు కొడుతున్నాయి. ఈ నేపథ్యంలోనే ఆయనకు హార్ట్ఎటాక్ రావడం అటు పార్టీ శ్రేణుల్లో.. ఇటు కుటుంబ సభ్యుల్లోనూ ఆందోళన నెలకొంది. వైసీపీ హయాంలో మంత్రిగా పని చేసిన కొడాలి నాని.. రెండేళ్ల కిందటే అనారోగ్య సమస్యలతో హైదరాబాద్ లో చికిత్స తీసుకున్నారు.

ఆ తరువాత కోలుకున్నారు. జగన్ వద్ద సమావేశాలకు మాత్రం హాజరవుతున్నారు. వైసీపీ అధికారంలో ఉన్న సమయంలో కొడాలి నాని తన వ్యాఖ్యలతో వివాదాస్పదంగా మారారు. టీడీపీ, చంద్రబాబు పైన అనుచిత వ్యాఖ్యలతో ఆయన తీరు వివాదాస్పదంగా మారింది. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత కొడాలి నాని పైన చర్యలు తీసుకోవాలని టీడీపీ మద్దతు దారులు డిమాండ్ చేసారు. కొడాలి నాని అనుచరుల పైన కేసులు నమోదయ్యాయి. వల్లభనేని వంశీ ఇప్పటికే జైలులో ఉన్నారు. రాజకీయంగా వరుస పరిణామాలు చోటు చేసుకుంటున్న ఈ క్రమంలో కొడాలి నాని తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. ఛాతీ నొప్పి రావటంతో ప్రస్తుతం ఆయనను హైదరాబాద్ లోని ఏఐజీ ఆస్పత్రిలో చికిత్స కోసం తరలించారు. గ్యాస్ సంబంధిత సమస్యలని చెబుతున్నా.. పూర్తి పరీక్షల తరువాత నిర్ధారిస్తామని చెబుతున్న వైద్యులు.. పరిస్థితి నిలకడగానే ఉందని చెబుతున్నారు.

# రేవంత్ మంచోడు కాబట్టే మీరు ఫామ్ హౌస్‌లో ప్రశాంతంగా ఉన్నారు


## కాంగ్రెస్ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి



హైదరాబాద్: రేవంత్ రెడ్డి మంచోడు కాబట్టే మీరు ఫామ్ హౌస్‌లో ప్రశాంతంగా ఉన్నారు. లేకపోతే నిన్నటి నుంచి ఒక లెక్క, ఈరోజు నుంచి మరో లెక్క అన్నట్టుగా ఉండేదని కాంగ్రెస్ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి చెప్పారు. పీసీసీ పదవిని రేవంత్ రెడ్డి రూ. 50 కోట్లకు కొన్నాడని కోమటిరెడ్డి చెప్పారంటూ, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చేసిన వ్యాఖ్యలపై రాజగోపాల్ రెడ్డి మండిపడ్డారు. బీఆర్ఎస్ కు నాయకుడే లేడని, అసెంబ్లీకి రావడమే మానేశారని ఎద్దేవా చేశారు. బీఆర్ఎస్ హయాంలో ఎన్నో తప్పుడు నిర్ణయాలు తీసుకుని రాష్ట్రాన్ని అప్పులపాలు చేశారని మండిపడ్డారు. ప్రతిపక్షమే లేకుండా చేసిన బీఆర్ఎస్ పార్టీ ఇప్పుడు తమకు నీతులు చెబుతోందని విమర్శించారు. బీఆర్ఎస్ గురించి మాట్లాడటం కంటే, ఆ సమయాన్ని ప్రజల కోసం కేటాయిస్తే బాగుంటుందని చెప్పారు.

బీఆర్ఎస్ పాలన అహంకారంతో సాగిందని సభ మీ సొంతమా? అధికారం లేకపోయేసరికి బీఆర్ఎస్ నేతలు పిచ్చిపిచ్చిగా మాట్లాడుతున్నారని రాజగోపాల్ రెడ్డి అన్నారు.

# స్వరూపానంద కబ్జా.. చర్యలెలా?



జగన్మోహన్ రెడ్డి రాజగురువుగా ప్రసిద్ధి చెందిన స్వరూపానందకు చెందిన ఆశ్రమంలో ఇరవై రెండు సెంట్ల మేర ప్రభుత్వ స్థలాన్ని కబ్జా చేసినట్లుగా అధికారులు తేల్చారు. కబ్జా స్థలంలో నిర్మించిన కట్టడాలను వెంటనే తొలగించాలని ఆదేశాలు జారీ చేస్తూ నోటీసులు ఇచ్చారు. గతంలో వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు ఎవరూ పట్టించుకోలేదు. కానీ ఇప్పుడు మాత్రం ప్రతి గజం లెక్క చెప్పాల్సిన వస్తోంది.

స్వరూపానందకు మొదట్లో ఓ అద్దె ఇంట్లో ఉంటూ స్వామిజీ అవతారం ఎత్తారు. తర్వాత ఓ వ్యక్తి స్థలం చూపించడంతో చినముషిడివాడలో శారదా పీఠం పేరుతో ఆశ్రమం పెట్టారు. ఆ ఆశ్రమం పక్కనే ప్రభుత్వ భూమి ఉంది. పలుకుబడి పెరిగే కొద్దీ దాన్ని కబ్జా చేస్తూ పోయారు. మొత్తంగా 22 సెంట్లు అంటే పదిహేను వందల గజాల వరకూ కబ్జా చేసి నిర్మాణాలు చేశారు. గతంలో సర్వే చేయడానికి కూడా అనుమతించేవారు కాదు.

ఇప్పుడు స్వరూపానంద విశాఖలో ఉండటం లేదు. ఆయన వారసుడిగా ప్రకటించుకున్న వ్యక్తి కూడా పెద్దగా బయట కనిపించడం లేదు. ఇప్పుడు ఈ కబ్జాలు తొలగిస్తారా లేదా అన్నది చర్చనీయాంశంగా మారింది. తొలగించకపోతే కూల్చివేస్తారు. అక్కడ ఆలయాల్లాంటి నిర్మాణాలు చేసి ఉంటే సమస్యలు వస్తాయి. అందుకే ఈ ఆక్రమణల విషయంలో ప్రభుత్వం వ్యవహరించే విధానంపై ఉత్కంఠ ఏర్పడింది.



# అయ్యో రామా.. హతవిధీ

- అక్రమ నిర్మాణం కుప్పకూలింది
- ఏడుగురు విగత జీవులయ్యారు

(బహదూర్)

భద్రాచలంలో ఘోరం. నిర్మాణంలోని ఆరు అంతస్థుల భవనం కుప్ప కూలిపోగా.. ఏడుగురు ప్రాణాలు గాలిలో కలిసిపోయాయి. ఈ దుర్ఘటన బుధవారం మధ్యాహ్నం జరిగింది. టూ ప్లస్ వన్ భవనం నిర్మాణానికి అనుమతి తీసుకుని.. ఫైవ్ ప్లస్ వన్ తో అపార్ట్మెంట్లు నిర్మిస్తుండగా.. ఈ విషాదం జరిగింది. రియల్ ఎస్టేట్ పాపం పండింది. కానీ ఏడుగురు భవన నిర్మాణ కార్మికుల కుటుంబాల ఆధారం కూలిపోయింది. ఈ భవన నిర్మాణానికి అనుమతి ఇచ్చిన కొత్తగూడెం పట్టణ అభివృద్ధి సంస్థ.. భద్రాచలం మున్సిపాలిటీ.. అధికారులందరూ దోషులే. కుడా వైస్ చైర్మన్, బీఎంసీ కమిషనర్.. టౌన్ ప్లానర్.. బిల్డింగ్ ఇన్స్పెక్టర్ సహా అందరూ జైలుకు వెళ్లేందుకు అర్హులే. చూద్దాం పాలకులు ఏంచేస్తారో? మృతుల కుటుంబాలకు పరిహారం చెల్లించి.. అసలు సమస్యను పక్కదోవ పట్టిస్తారో? లేక నిజాన్ని నిజాయితీగా నిరూపిస్తారో.. చూద్దాం.



# నకిలీకి కేరాఫ్ బీజేపీ

ప్రపంచ కుబేరుడు ఎలాన్ మస్క్‌కు చెందిన ఏఐ చాట్‌బాట్ 'గ్రోక్' బయటపెడుతున్న నిజాలు. ప్రధాని మోదీ సహా బీజేపీ నాయకులందరికీ ముచ్చెమటలు పట్టిస్తున్నాయి. బీజేపీ పరివారం ఇంతకాలం సాగించిన అసత్యాల బాగోతాన్ని ఈ చాట్‌బాట్ ఆధారాలతో సహా తుత్తునియలు చేస్తున్నది.

- అసత్య వార్తలు ప్రచారం చేస్తున్న టాప్-10 ఇండియన్ ఇన్‌ఫ్లూయెన్సర్లు
- అసత్య వార్తల్ని ప్రచారం చేసే వాళ్లంతా కమలదళమే
- పార్టీ నేతలు, సానుభూతి పరులు ఇలా అందరూ వాళ్లే
- నెటిజన్ ప్రశ్నకు 'గ్రోక్' చాట్‌బాట్ వివరణాత్మక జవాబు.

ప్రపంచ కుబేరుడు ఎలాన్ మస్క్‌కు చెందిన ఏఐ చాట్‌బాట్ 'గ్రోక్' బయటపెడుతున్న నిజాలు ప్రధాని మోదీ సహా బీజేపీ నాయకులందరికీ ముచ్చెమటలు పట్టిస్తున్నాయి. బీజేపీ పరివారం ఇంతకాలం సాగించిన అసత్యాల బాగోతాన్ని ఈ చాట్‌బాట్ ఆధారాలతో సహా తుత్తునియలు చేస్తున్నది.

ఈ క్రమంలో 'ఎక్స్' వేదికగా అసత్య వార్తలను ప్రచారం చేస్తున్న టాప్-10 ఇండియన్ ఇన్‌ఫ్లూయెన్సర్ల జాబితాను విడుదల చేయాలంటూ 'గ్రోక్'ను అఖిలేశ్ మౌర్య అనే ఓ నెటిజన్ కోరారు. 'ఫ్యాక్ట్-చెకింగ్ డాటా మార్చి-2025' ప్రకారం గ్రోక్ విడుదల చేసిన ఈ జాబితాలోని అందరూ దాదాపుగా బీజేపీ నేతలు లేదా ఆ పార్టీ సానుభూతిపరులు కావడం గమనార్హం.

### నుపుర్ శర్మ :

గతంలో బీజేపీ ప్రతినిధిగా విధులు నిర్వహించారు. ఓ టీవీ ఛానెల్‌లో జరిగిన డిబేట్‌లో మహమ్మద్ ప్రవక్తపై వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. దీంతో బీజేపీ ఆమెను పార్టీ నుంచి బహిష్కరించింది. ఆమె ఇప్పటికీ బీజేపీకి సానుభూతిపరురాలిగా కొనసాగుతున్నారు.

### రాహుల్ రోషన్ :

ఓపీఇండియా వెబ్‌సైట్‌కు సహవ్యవస్థాపకుడు. బీజేపీకి అనుకూలంగా ఈ వెబ్‌సైట్ వార్తలను ప్రచురిస్తుందనే ఆరోపణలున్నాయి. 2020 ఢిల్లీ అలర్లు, కొవిడ్ వ్యాప్తికి సంబంధించి రాహుల్ తన ఎక్స్ ఖాతాలో వెరిఫై చేసుకోకుండా పోస్టులు పెట్టడం వివాదమైంది.




### అమిత్ మాలవీయ :

బీజేపీ ఐటీ సెల్‌కు ఇంచార్జ్. నల్ల చట్టాలకు వ్యతిరేకంగా 2020లో రైతన్నలు సాగించిన ఉద్యమాన్ని నిర్వీర్యం చేయడానికి తప్పుడు వార్తలు ప్రసారం చేశారన్న ఆరోపణలున్నాయి. రైతు ఆందోళనను తప్పుదోవ పట్టించడానికి వీడియోలను మార్ఫింగ్ చేసినట్టు వార్తలొచ్చాయి.

### అర్ణబ్ గోస్వామి :

అర్ణబ్ గోస్వామి రిపబ్లిక్ టీవీ ఎండీగా వ్యవహరిస్తున్నారు. సాధారణంగా ఈయన చర్చా కార్యక్రమాలు బీజేపీకి అనుకూలంగా ఉంటాయి. బాలీవుడ్ నటుడు సుశాంత్ సింగ్ రాజ్‌పుత్ మృతి కేసులో తప్పుడు కథనాలను ప్రసారం చేశారన్న ఆరోపణలు ఉన్నాయి.

### కంగనా అండ్ టీమ్:

కంగన బాలీవుడ్ నటి, బీజేపీ ఎంపీ. 2020-21 రైతుల ఉద్యమం, 2024లో బంగ్లాదేశ్‌లో జరిగిన అల్లర్లు, కొవిడ్-19, భారత స్వాతంత్ర్య పోరాటం ఇలా పలు అంశాలపై తప్పుడు వార్తల్ని ప్రచారాన్ని చేశారంటూ ఆరోపణలున్నాయి.

### వివేక్ అగ్నిహెూత్రి :

దర్శకుడు. బీజేపీ సానుభూతిపరుడు. కశ్మీర్‌పై బీబీసీ సర్వేను మార్ఫింగ్ చేశారని ఆరోపణలున్నాయి. నకిలీ వార్తలు ప్రచారం చేస్తున్న వ్యక్తిగా పేర్కొన్నందుకు అగ్నిహెూత్రికి తాను క్షమాపణ చెప్పినట్టు జరుగుతున్న ప్రచారం తప్పేనని 'గ్రోక్' తేల్చిచెప్పింది.

### షెహజాద్ :

బీజేపీ జాతీయ ప్రతినిధిగా వ్యవహరిస్తున్నారు. లోక్‌సభ ఎన్నికల్లో పోలింగ్ శాతాన్ని పెంచడానికి అమెరికా 21 మిలియన్ డాలర్లు ఖర్చు చేసిందంటూ తప్పుడు వార్తలు ప్రచారం చేశారు.

### కపిల్ శర్మ :

ఢిల్లీ బీజేపీ మంత్రి. 2020 ఢిల్లీ అలర్లకు సంబంధించి తప్పుడు కథనాలు వ్యాప్తి చేశారన్న ఆరోపణలు ఉన్నాయి. 2020 ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలను 'ఇండియా వర్సెస్ పాకిస్థాన్'గా అభివర్ణిస్తూ ఆప్‌ను టార్గెట్ చేయడం వివాదానికి దారితీసింది.

### సురేశ్ చావాంకే :

బీజేపీ అనుకూల మీడియా సుదర్శన్ టీవీ సీఎండీ. 2020లో 'యూపీఎస్సీ జీహాద్' పేరిట ఒక వర్గాన్ని టార్గెట్ చేస్తూ ప్రోగ్రామ్‌ను ప్రసారం చేశారు. ఇది వివాదాస్పదమైంది. పలు నకిలీ వార్తలను ప్రచారం చేశారన్న ఆరోపణలు ఉన్నాయి.

### పుష్పేంద్రకుమ్:

ఈయన ఓ క్రిప్టో ఇన్‌ఫ్లుయెన్సర్. బిట్‌కాయిన్‌కు సంబంధించి తప్పుడు వార్తలు ప్రసారం చేస్తారన్న ఆరోపణలు ఉన్నాయి.

- కాపు శ్రీనివాస్

జనం గుండె చప్పుడు
# మహానాడు
06
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ || గురువారం 27, మార్చి 2025

# అభివృద్ధికి క్రియేటివ్‌గా ఆలోచించాలి

◆ **సీఎం చంద్రబాబు నాయుడు**

**అమరావతి, మహానాడు:** జోన్–5 లోని వైయస్సార్ కడప, కర్నూలు జిల్లాల 2025–26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన జిల్లా ప్రగతి ప్రణాళికలను ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సమీక్షించారు. జిల్లా కలెక్టర్ల స్థాయిలో పరిష్కరించదగిన సమస్యల మినహా పాలసీ విధానాలకు సంబంధించిన సమస్యలను మాత్రమే ప్రభుత్వం దృష్టికి తేవాలని, జిల్లా కలెక్టర్లు థియారిటికల్ గా ఆలోచించవద్దు, క్రియేటివ్ గా మాత్రమే ఆలోచిస్తూ డ్రోన్ టెక్నాలజీని ఇంతవరకు ఏయే రంగంల్లో ప్రత్యేకించి వ్యవసాయ రంగంలో ఏ మేరకు ఉపయోగించి అభివృద్ధిని సాధించారో, వాటి కేస్ స్టడీస్ ను సమావేశంలో వివరిస్తూ అందరికీ ఆదర్శంగా నిలవాలని సీఎం సూచించారు. ఇంకా, ఆయన ఏమన్నారంటే..

రాష్ట్ర మానవనుల అభివృద్ధి శాఖ మంత్రి నారా లోకేష్ తెలిపినట్టుగా రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్ని ప్రభుత్వ పాఠశాలలో వర్చువల్ టీచింగ్ విధానం పూర్తిస్థాయిలో అమలు కావడం లేదని, ప్రస్తుతం 80% పాఠ శాలల్లో మాత్రమే అమరవుతున్నదని, మిగిలిన 20% పాఠశాలలో కూడా ఈ విధానాన్ని అమలులోకి తేవాలి. కడప జిల్లా కలెక్టర్ సిహెచ్ శ్రీధర్, కర్నూలు జిల్లా కలెక్టర్ రంజిత్ బాష వారి జిల్లాల జిల్లా ప్రగతి ప్రణాళికలను, ప్రభుత్వ దృష్టికి తీసుకు రావాల్సిన నిర్దిష్ట సమస్యలను ఈ సమావేశంలో వివరించారు.

# పర్యాటక అభివృద్ధిలో ఉత్తరాంధ్రకు పెద్దపీట!

◆ **కలెక్టర్ల సమావేశంలో సీఎం చంద్రబాబు**

**అమరావతి, మహానాడు:** రాష్ట్రంలో ప్రతి జిల్లా అభివృద్ధి చెందాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆకాంక్షించారు. రెండో రోజు కలెక్టర్ల సదస్సులో జోన్–1 పరిధిలోని ఆరు జిల్లాలపై సీఎం సమీక్షించారు. కలెక్టర్ల నుంచి 2025–26 యాక్షన్ ప్లాన్ ను తీసుకున్న సీఎం.. జిల్లాస్థాయిలో పాలనపై పలు సూచనలు చేశారు. ముఖ్యంగా టూరిజం రంగంపై ఎక్కువ దృష్టి పెట్టాలని సీఎం కోరారు. తాను 30 ఏళ్లుగా పర్యాటకాభివృద్ధి కోసం మాట్లాడుతున్నానని, అప్పుడు తన మాటలను అర్థం చేసుకోని కమ్యూనిస్టులు కూడా ఇప్పుడు టూరిజంపై తనతో ఏకీభవిస్తున్నారని ముఖ్యమంత్రి చంద్రబాబు చెప్పారు. నిన్న తెలంగాణ అసెంబ్లీలో చర్చ సందర్భంగా సీపీఐ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు మాట్లాడిన విషయాన్ని చంద్రబాబు ప్రస్తావించారు.

ఉత్తరాంధ్రలో ముఖ్యంగా విశాఖ, అనకాపల్లి, అల్లూరి జిల్లాల్లో పర్యటకాభివృద్ధిపై దృష్టి పెట్టాలని సీఎం సూచించారు. ఉత్తరాంధ్రతో పాటు రాష్ట్రంలో కాస్మోపాలిటిన్ సిటీగా వృద్ధి చెందుతున్న విశాఖలో కనీసం ఐదు వేల హోటల్ గదులు అందుబాటులో ఉండాలని సీఎం సూచించారు. అదేవిధంగా అనకాపల్లి, అరకు ప్రాంతాల్లో కూడా అధునాతన వసతులతో పర్యాటకులకు ఆతిథ్యం కల్పించాలని కలెక్టర్లకు నిర్దేశించారు.

కొత్తగా ఏర్పడిన అనకాపల్లి, అల్లూరి, పార్వతీపురం మన్యం జిల్లాల్లో కలెక్టరేట్లతోపాటు ఇతర ప్రభుత్వ కార్యాలయాల నిర్మాణానికి నిధులు కేటాయిస్తామని తెలిపారు. పాత జిల్లా కేంద్రాలతో సమానంగా కొత్త జిల్లా కేంద్రాలు, జిల్లాలు అభివృద్ధి చెందాలని సీఎం సూచించారు. అల్లూరి జిల్లాను పూర్తిగా సేంద్రియ సేద్యం దిశగా ప్రోత్సహించాలని, విశాఖ, అనకాపల్లి జిల్లాలు పారిశ్రామికంగా అభివృద్ధి చెందేలా కలెక్టర్లు యాక్షన్ ప్లాన్ అమలు చేయాలన్నారు. ఇప్పటికే అనకాపల్లి జిల్లాకు భారీ పరిశ్రమలు వస్తున్నాయని, ఈ పరిశ్రమల్లో పనిచేసేవారికి వసతి సమస్య రాకుండా ఇళ్ల నిర్మాణాలను కూడా ప్రోత్సహించాలని సీఎం సూచించారు.

**తలసరి ఆదాయంలో విశాఖ ఫస్ట్.. శ్రీకాకుళం లాస్ట్**

తలసరి ఆదాయంలో విశాఖ జిల్లాలో రాష్ట్రంలోనే తొలి స్థానంలో ఉందని ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రశంసించారు. రాష్ట్ర సగటు కన్నా విశాఖ ఎక్కువ తలసరి ఆదాయం సాధిస్తోందని ముఖ్యమంత్రి చంద్రబాబు అభినందించారు. విశాఖ తర్వాత అనకాపల్లి, అల్లూరి జిల్లాలు నిలుస్తున్నాయన్నారు. ఉత్తరాంధ్రలోని శ్రీకాకుళం జిల్లా



తలసరి ఆదాయంలో బాగా వెనకబడిందని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ జిల్లాలో వ్యవసాయ, పారిశ్రామిక రంగాలను ప్రోత్సహించి ప్రజల జీవన ప్రమాణాలను పెంచాల్సిన అవసరం ఉందని ముఖ్యమంత్రి చంద్రబాబు సూచించారు.

**వీఎంఆర్డీఏలో రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్**

వచ్చే ఏడాదిలోగా నియోజకవర్గానికి ఒక ఇండస్ట్రియల్ పార్కు ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు కలెక్టర్లను సూచించారు. లక్ష మంది పారిశ్రామిక వేత్తలు, వన్ ఫ్యామిలి–వన్ ఎంటర్ ప్రెన్యూర్ అనే లక్ష్యాలతో ప్రభుత్వం పనిచేస్తోందని సీఎం వెల్లడించారు. విశాఖలో ఏర్పాటు చేయనున్న రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ ను త్వరలో ప్రారంభిస్తామన్నారు. ఇందుకోసం వీఎంఆర్డీఏ భవనాలను సిద్ధం చేసినట్లు విశాఖ జిల్లా కలెక్టర్ చెప్పడంతో వచ్చేనెలలో ప్రారంభానికి ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. విశాఖ నగరానికి కావాల్సిన కూరగాయలు అనకాపల్లి, అల్లూరి జిల్లాల నుంచి పంపేలా కలెక్టర్లు ప్రణాళిక రచించాలని సీఎం సూచించారు.

అదేవిధంగా అల్లూరి జిల్లాలో ఆదివాసీలకు సమస్యగా మారిన ఆధార్ కార్డులను త్వరలో పంపిణీ చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. లక్ష మంది గిరిజనులు, 35 వేల మంది పిల్లలకు ఆధార్ కార్డులు లేని విషయాన్ని గుర్తించిన సీఎం చంద్రబాబు వెంటనే వారికి ఆధార్ కార్డులు జారీ అయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

# ఆందోళనకరంగా విద్యా విధానం

**మొదటి పేజీ తరువాయి..**

యువతలో నైపుణ్యం కొరవడి వెనుకబడిపోతున్నారు. నైపుణ్యతలను పెంచడానికి యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ (YISU)ని ఏర్పాటు చేశాం. అలాగే, మూస పద్ధతిలో సాగుతున్న ఐటీఐలను సంస్కరిస్తూ కాలం చెల్లిన కోర్సులకు స్వస్తి పలుకుతూ వాటిని అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్లుగా (ATC) అప్‌గ్రేడ్ చేస్తున్నాం. వంద అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఈ ఏటీసీలను ఏర్పాటు చేస్తున్నాం.

క్రీడాకారులను తయారు చేయడం, ఒలింపిక్స్ క్రీడలు లక్ష్యంగా యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ, అకాడమీలను ప్రారంభిం చబోతున్నాం. దీనికి సంబంధించి త్వరలోనే విధివిధానాలను ప్రకటిస్తాం. కొత్తగూడెంలో మైనింగ్ యూనివర్సిటీని ఏర్పాటు చేయాలని భావిస్తున్నాం" అని వివరించారు.



## తెలంగాణ ఏర్పాటులో కీలక పాత్ర పోషించిన వ్యక్తి జైపాల్ రెడ్డి

**- ఎమ్మెల్సీ కవిత వ్యాఖ్యలకు సీఎం రేవంత్ రెడ్డి కౌంటర్**

పాలమూరు రంగారెడ్డికి గతంలో ఏ పేరు లేదు. అందుకే పాలమూరు ఎత్తిపోతలకు జైపాల్ రెడ్డి పేరు పెట్టాం. హైదరాబాద్ కు మెట్రో రావడానికి కారణం జైపాల్ రెడ్డి. వారు కోరుకుంటే హైదరాబాద్ మెట్రోకు కూడా జైపాల్ రెడ్డి పేరు పెట్టినా తప్పులేదు. తెలంగాణ ఏర్పాటులో కీలక పాత్ర పోషించిన వ్యక్తి జైపాల్ రెడ్డి. ఉత్తమ పార్లమెంటేరియన్ అయిన ఆయన సేవలు మరువలేం. ఆయన పేరును పాలమూరు ఎత్తిపోతలకు పెట్టుకోవడం సహేతుకం. ఏప్రిల్ 1, 2025 నుంచి మార్చి 31, 2026 లోగా 12 వాయిదాలలో గత ప్రభుత్వం పెండింగ్ పెట్టిన ఫీజు రియింబర్స్ మెంట్ బకాయిలు చెల్లిస్తాం. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత నుంచి ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను సమయాను గుణంగా ఎప్పటికప్పుడు చెల్లిస్తాం. కొందరు ఫీజు రీయింబర్స్ మెంట్ బకాయిలు పెండింగ్ పెట్టి రిటైర్డ్ లైఫ్ హ్యాపీగా ఎంజాయ్ చేస్తున్నారు. రిటైరైన వారి లయబిలిటీస్ ను తీసుకుని బకాయిలు చెల్లించే బాధ్యత మాది.

## ఇవీ.. చదువుల్లో మన ర్యాంకులు!

2021 నేషనల్ అచీవ్ మెంట్ సర్వే జరిగింది. ఈ సర్వేలో మూడో తరగతి, ఐదో తరగతి చదివేవారిలో 75 శాతం మంది విద్యార్థులు ఏ సబ్జెక్టులో కనీస ప్రాథమిక సామర్థ్యం కూడా చూపలేదు. సబ్జెక్టుల వారీగా దేశంలో 37 ర్యాంకుల్లో తెలంగాణ ఏ స్థానంలో ఉందో గమనిస్తే మూడో తరగతికి సంబంధించి తెలుగు, ఇంగ్లీష్, హిందీ భాషల్లో తెలంగాణది 36 వ ర్యాంకు, గణితంలో 35 గా ర్యాంకు,ఈవీఎస్ లో 36 వ ర్యాంకు, ఐదవ తరగతికి సంబంధించి తెలుగు, ఇంగ్లీష్, హిందీ భాషల్లో తెలంగాణది 36 వ ర్యాంకు, గణితంలో 35 వ ర్యాంకు, ఈవీఎస్ లో 36 వ ర్యాంకు, మూడో తరగతిలో ఉండి కనీసం రెండో తరగతి పుస్తకాలు చదవగలిగినవారు.. 2018 లో 18.1 శాతం, 2022 లో 5.2 శాతం, 2024 లో 6.3%ా% 5 వ తరగతిలో ఉండి కనీసం రెండో తరగతి పుస్తకాలు చదవగలిగిన వారు. 2018 లో 43.6 శాతం, 2022 లో 31.7 శాతం, 2024 లో 31.5. 3 వ తరగతిలో ఉండి కనీసం 2 వ తరగతి లెక్కలు చేయగలిగిన వారు 2018 లో 34.5 శాతం, 2022 లో 28.7 శాతం, 2024 లో 31.0% 5 వ తరగతిలో ఉండి కనీసం 2 వ తరగతి లెక్కలు చేయగలిగిన వారు 2018 లో 48.7 శాతం, 2022 లో 44.6 శాతం, 2024 లో 41.1 ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల చేరిక సంఖ్య 6.50 లక్షలు తగ్గింది. 10 వేల మంది టీచర్ల ఉద్యోగాలు భర్తీ చేశాం. 36 వేల మంది టీచర్లను బదిలీలు ఎలాంటి ఆరోపణలు లేకుండా పూర్తి చేశాం. రాష్ట్రంలో 26, 100 ప్రభుత్వ పాఠశాలలు ఉన్నాయి. రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాల్లో ఒక్కో డే స్కాలర్ విద్యార్థిపై 1,08000 ఖర్చు పెడుతుంది. 98000 రెసిడెన్షియల్ స్కూల్స్ లో చదివే ఒక్కో విద్యార్థిపై ఖర్చు పెడుతున్నాం. మరి ప్రభుత్వం ఎక్కడ విఫలమైందో చెప్పండి? మన విద్యా ప్రమాణాలు పడిపోవడంపై కేవలం ప్రభుత్వమే కాదు.. తెలంగాణ సమాజం కూడా బాధ్యత వహించాలి. విద్యా ప్రమాణాల విషయంలో ప్రక్షాళన మొదలు పెట్టాల్సిన అవసరం ఉంది

# ఏ ఉప ఎన్నికలు రావు

- ◆ రీజనల్ రింగ్ రోడ్డు నిర్మించాలా వద్దా?
- ◆ వ్యసనాలకు తెలంగాణలో తావులేదు
- ◆ మీపై మాకు ద్వేషం లేదు
- ◆ ప్రజలు మిమ్మల్ని ఎప్పుడో శిక్షించారు
- ◆ ఇప్పటి వరకు బిల్లీరావు నుంచి భూమిని వెనక్కు తీసుకోలేదు
- ◆ శాసనసభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

**హైదరాబాద్:** ఆన్‌లైన్ యాప్స్, ఆన్ లైన్ రమ్మీ, ఆన్ లైన్ బెట్టింగ్స్, డిజిటల్ బెట్టింగ్ గేమ్స్‌పై కఠినంగా వ్యవహరించాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. కేవలం ప్రచారం కల్పించేవారిని విచారించడం ద్వారా, ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం లభించదు. పక్క రాష్ట్రాలు, పక్క దేశాల్లో కూడా విచారణ చేయాల్సి ఉంటుంది. అందుకే అవసరమైన చర్యలు తీసుకునేందుకు స్పెషల్ ఇన్వెస్టిగేటివ్ టీమ్‌ను నియమించాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఎవరైనా ప్రత్యక్షంగా, పరోక్షంగా బెట్టింగ్ యాప్స్ ను ప్రోత్సహించినా, నిర్వహణలో భాగస్వాములైనా ప్రభుత్వం కఠినంగా వ్యవహరిస్తుంది. అవసరమైతే చట్ట సవరణ చేసి శిక్షను పెంచాల్సిన అవసరం ఉంది. వ్యసనాలకు తెలంగాణలో తావులేదు.

రాష్ట్రంలో శాంతి భద్రతలు లోపించాయని కొందరు మాట్లాడుతున్నారు. ఏ చిన్నసంఘటన జరిగినా రాష్ట్ర ప్రభుత్వం అప్రమత్తంగా వ్యవహరిస్తోంది. నడి బజారులో న్యాయవాద దంపతులను నరికి చంపితే ఆనాటి ప్రభుత్వం స్పందించలేదు. ఆనాటి వెటర్నరీ డాక్టర్ అత్యాచార ఘటన విషయంలో ఏం జరిగిందో అందరికీ తెలుసు. మహిళలపై జరిగిన అత్యాచారాల్లో 2020 లో దేశంలోనే రాష్ట్రం నాలుగో స్థానంలో ఉంది బాధితులపై సానుభూతితో ఉండి నేరగాళ్లపై కఠినంగా వ్యవహరించాలి

కానీ ఇలాంటి ఆరోపణలు చేసి ప్రభుత్వంపై దురుదేశాన్ని ఆపాదిస్తున్నారు. రాష్ట్రానికి పెట్టుబడులు రాకుండా శాంతిభద్రతలు క్షీణించాయని దురుద్దేశంతో మాట్లాడుతున్నారు. తెలంగాణ అభివృద్ధిపై యాసిడ్ దాడులు చేస్తున్న పరిస్థితి ఉంది. రాష్ట్రాన్ని దివాళా తీయించి తెలంగాణ ప్రతిష్టను మసకబార్చేలా కుట్రలు చేస్తున్నారు. ఈ కుట్రలను తెలంగాణ సమాజం సహించదు. అధికారం లేకపోతే క్షణం కూడా ఉండలేమన్న తరహాలో వారు వ్యవహరిస్తున్నారు. ఇది తెలంగాణ సమాజానికి ఏ రకంగా మేలు చేస్తుంది?

15 నెలలుగా శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా పాలన సాగిస్తున్నాం. అప్పుడే మీకు అంత అసహనం ఎందుకు? కడుపునిండా విషం పెట్టుకుని ఎందుకు మాట్లాడుతున్నారు? ప్రతిపక్ష నాయకుడిగా జానారెడ్డి లాంటి వారిని ఆదర్శంగా తీసుకోండి.. సూచనలు ఇవ్వండి. మీరు హడావిడి చేసినంత మాత్రాన ఎన్నికలు రావు. ఎన్నికలు వచ్చేది 2028.

బీఆరెస్ లో వాళ్ల మధ్య పోటీ రాష్ట్ర ప్రభుత్వానికి తల నొప్పిగా మారుతోంది. ముఖ్యమంత్రిగా నా దగ్గరకు తీసుకొచ్చిన సమస్యలు పరిష్కరించే ప్రయత్నం చేస్తా. గజ్వేల్ శాసనసభ్యుడు వచ్చినా, ఆ నియోజకవర్గ సమస్యలు పరిష్కరించే ప్రయత్నం చేస్తాం. మొన్న పద్మారావు గారు తన నియోజకవర్గంలో సమస్యలపై కలిశారు. వెంటనే ఆదేశాలు ఇచ్చాం. మేం మంచిని మంచి అంటాం. చెడును చెడు అంటాం. మాకు చెడు ఆలోచనలు లేవు. మమ్మల్ని బదనాం చేస్తే మీరు మంచి వారు కాలేరు.

మేం వివక్ష చూపం.. వివక్ష మా విధానం కాదు. డాంబికాలతో మేం బడ్జెట్ ను ప్రవేశపెట్టలేదు. చేసేదే చెప్తాం.. చెప్పిందే చేస్తాం అనే విధానంతో బడ్జెట్ ప్రవేశపెట్టాం. 95 శాతం మేం ప్రవేశ పెట్టిన బడ్జెట్ నిజం కాబోతుంది. రాష్ట్ర అభివృద్ధి కోసం ప్రభుత్వం భూసేకరణ చేస్తుంటే వాళ్లు అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నారు. 25 ఏండ్ల క్రితం బిల్లీరావుకు గచ్చిబౌలిలో భూమిని కేటాయించారు. ఆ భూమితో సెంట్రల్ యూనివర్సిటీకి ఎలాంటి సంబంధం లేదు. ఇప్పటి వరకు బిల్లీరావు నుంచి భూమిని వెనక్కు తీసుకోలేదు. ఆ భూమిలో గుంట నక్కలు ఉన్నాయి. ఆ గుంట నక్కలకి గుణపాఠం చెప్తాం.



ఓపెన్ ఆక్షన్ ద్వారా పెట్టుబడుల కోసం అంతర్జాతీయ సంస్థలకు ఇవ్వాలని ముందుకు వస్తే.. అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నారు. అంతర్జాతీయ స్థాయిలో పెట్టుబడులకు తీసుకొచ్చేందుకు అక్కడ విస్తరణ చేయాలనుకుంటున్నాం. హరీష్ రావును సూటిగా అడుగుతున్నా. రీజనల్ రింగ్ రోడ్డు నిర్మించాలా వద్దా? రేడియల్ రోడ్లు వేయాలా వద్దా? అభివృద్ధి కోసం భూములు సేకరించాలా వద్దా? ఫ్యూచర్ సిటీని అభివృద్ధి చేయాలా వద్దా?

కొండపోచమ్మ సాగర్ నుంచి ఫామ్ హౌస్ లకు డైరెక్టు కాలువలు తీసుకెళ్లింది ఎవరు? ప్రతీది అడ్డుకోవాలనే కుట్ర ఏ రకంగా మంచిది? మేం తెలంగాణకు ప్రాతినిధ్యం వహిస్తున్నాం.. మొత్తం తెలంగాణ అభివృద్ధి కోసం కృషి చేస్తున్నాం. మీ కుట్రలు, కుతంత్రాలకు, అసెంబ్లీలో మైకును వాడుకుంటామంటే ఒప్పుకోం. అభివృద్ధి, భూసేకరణ విషయంలో మీరు అడ్డుపడకండి. పరిహారం ఏం ఇవ్వాలో సూచనలు చేయండి. ఇది ప్రభుత్వ ఖజానా నుంచి ఇచ్చేదే తప్ప, ఎవరి ఇంట్లో నుంచి ఇచ్చేది కాదు.

మల్లన్న సాగర్ లో, పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు విషయంలో %ా%కేసులు వేయించింది వాళ్లే, పార్టీలో చేర్చుకున్నది వాళ్లే. ఆనాడు పార్టీ మారిన వాళ్లు మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేసినా.. ఉప ఎన్నికలు రాలేదు. గతంలోనే రాని ఉప ఎన్నికలు ఇప్పుడెలా వస్తాయి? గతంలో ఆచరించిన సంప్రదాయాలనే ఇప్పుడు మనం ఆచరిస్తున్నాం. సభ్యులెవరూ ఆందోళన చెందొద్దు.. ఏ ఉప ఎన్నికలు రావు.

మా దృష్టి ఉప ఎన్నికలపై లేదు., మా దృష్టి రాష్ట్ర అభివృద్ధిపైనే. ప్రతిపక్షానికి మేం సూచన చేస్తున్నాం. మీ పై మాకు ద్వేషం లేదు. ప్రజలు మిమ్మల్ని ఎప్పుడో శిక్షించారు. ఇక మీపై మాకు కోపం ఎందుకుని ఉంటుంది? ప్రభుత్వానికి సహేతుకమైన సలహాలు, సూచనలు ఇవ్వండి.

## పాస్టర్ ప్రవీణ్ మృతిపై దర్యాప్తు చేయిస్తాం

◆ **మంత్రి లోకేష్**



**అమరావతి, మహానాడు:** పాస్టర్ పగడాల ప్రవీణ్ హఠాన్మరణం దిగ్భ్రాంతికి గురి చేసింది. వారి ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థిస్తున్నాను. కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సంతాపం తెలియజేస్తున్నాను. పోలీసుల ప్రాథమిక దర్యాప్తులో రోడ్డు ప్రమాదంగా గుర్తించారు. వివిధ సంఘాలు పాస్టర్ మృతిపై అనుమానాలు వ్యక్తం చేస్తున్న నేపథ్యంలో, పూర్తిస్థాయి దర్యాప్తు చేయిస్తామని విద్య, ఐటి శాఖల మంత్రి నారా లోకేష్ బుధవారం ఒక ప్రకటనలో హామీ ఇచ్చారు.

## దుకాణాల్లో అగ్నిమాపక పరికరాలు తప్పనిసరి

◆ **వీఎంఆర్డీఏ చైర్మన్ ఎంవీ ప్రణవ్ గోపాల్**



**విశాఖపట్నం, మహానాడు:** వీఎంఆర్డీఏకి చెందిన దుకాణాల్లో, వాణిజ్య సముదాయాల్లో తప్పనిసరిగా అగ్ని మాపక పరికరాలు అమర్చాలని వీఎంఆర్డీఏ చైర్మన్ ఎంవీ ప్రణవ్ గోపాల్ ఆదేశించారు. బుధవారం ఉదయం సెంట్రల్ పార్క్ ఎదురుగా వీఎంఆర్డీఏ కి చెందిన షాప్ 14లో అగ్నిప్రమాదం జరిగిన సంఘటన గురించి తెలుసుకున్న చైర్మన్... వీఎంఆర్డీఏ కార్యదర్శి మురళీ కృష్ణ, కార్యనిర్వాహక ఇంజనీర్ రామరాజు తో కలిసి సందర్శించారు. ప్రమాద తీవ్రత ను అడిగి తెలుసుకున్నారు. ఇకపై వీఎంఆర్డీఏ కి చెందిన అన్ని షాప్ ల్లో అగ్ని ప్రమాదాలు జరగకుండా ఉండేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

పర్యాటక ప్రదేశాల్లో ఉన్న షాపుల్లో ఇలాంటి ప్రమాదాలు జరగకుండా అన్నింటిలో కూడా అగ్ని మాపక పరికరాలు ఎట్టిపరిస్థితుల్లో ఉంచాలని ఆదేశించారు. ఈ విషయంలో ఎవరైనా నిర్లక్ష్యం వహిస్తే వారిపై చర్యలు తీసుకోవాలని, అవసరమైతే నోటీసులు జారీ చేసి జరిమానా విధించాలని ఆదేశాలు జారీ చేశారు. ఆయనతో పలువురు సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రభుత్వాల దృష్టికి కాశినాయన క్షేత్రం సమస్యలు

◆ **ఎమ్మెల్యే చదిపిరాళ్ళ**

**జమ్మలమడుగు, మహానాడు:** ప్రముఖ పుణ్యక్షేత్రం కాశిరెడ్డి నాయన జ్యోతి క్షేత్రాన్ని జమ్మలమడుగు ఎమ్మెల్యే చదిపిరాళ్ల ఆదినారాయణ రెడ్డి, జమ్మల మడుగు నియోజవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్‌ఛార్జి చదిపిరాళ్ల భూపేష్ సుబ్బరామి రెడ్డి బుధవారం సందర్శించి, పూజలు చేశారు. అనంతరం



ఆలయ కమిటీ వారితో స్థానిక అవసరాలను సమస్యలను పరిష్కరించడం కోసం సమావేశం నిర్వహించారు. సమస్యలను రాష్ట్రం, కేంద్ర ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్ళి తొందరలోనే పరిష్కరిస్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బద్వేల్ నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్‌ఛార్జి విజయమ్మ, ఎన్డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలు, భక్తులు పాల్గొన్నారు.

## సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ

**వినుకొండ, మహానాడు:**

ఇక్కడి ప్రభుత్వ చీఫ్ విప్ కార్యాలయంలో ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు బుధవారం లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ముఖ్యమంత్రి



సహాయనిధి పేద ప్రజలకు ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ఈ నిధి ద్వారా అనేక మందికి వైద్య ఖర్చులకు, ఇతర అవసరాలకు సహాయం అందుతోందని తెలిపారు. ఈ కార్యక్రమానికి మాజీ శాసన సభ్యుడు మక్కెన మల్లికార్జున రావు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అకాల వర్షానికి తంటీ కొండలో నేలకొరిగిన వరి పంట పొలాలు

**దెబ్బతిన్న పంట పొలాలను పరిశీలించిన అధికారులు టిడిపి నాయకులు**

**జగ్గంపేట:**గోకవరం మండలం తంటికొండ గ్రామంలో సోమవారం సాయంత్రం కురిసిన అకాల వర్షాలకు వరి పంట పొలాలు నేల కు వరిగాయి. భారీ పంట నష్టం జరిగింది. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ వెంటనే స్పందించి ఎమ్మార్వో ను, వ్యవసాయ శాఖ అధికారులను, వీఆర్వోను పంట నష్టాలను అంచనా వేసి పంట పొలాలను పరిశీలించాలని ఆదేశించడంతో వారు మంగళవారం నష్టపోయిన పంట పొలాలను పరిశీలించారు. ప్రభుత్వానికి నివేదిక పంపిస్తామని తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో బదిరెడ్డి అచ్చన్న దొర, బదిరెడ్డి బాబి, నాగం వెంకటపతి, గేద్దం బాబు తదితరులు పాల్గొన్నారు.

# ఇక జర్నలిస్టులు అనే జీవులు కనిపించకుండా పోతారా?

రిపోర్టర్లు లేరు.. సబ్ ఎడిటర్లు లేరు.. ప్రూఫ్ రీడర్లు లేరు.. పేజీ మేకప్ ఆర్టిస్టుల్లేరు.. ఫోటోగ్రాఫర్లు లేరు.. ఐనా సరే, డెయిలీ పేపర్ పబ్లిషైంది.. ప్రింట్ ఎడిషన్, డిజిటల్ ఎడిషన్ మార్కెట్‌లోకి వచ్చేశాయి.

నిజం.. "ఇల్ ఫోగ్లియో" (IL Foglio) అనే ఇటాలియన్ పత్రిక తొలిసారిగా పూర్తిగా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) సాయంతో ఒక ఎడిషన్‌ను ప్రచురించడం ద్వారా చరిత్ర సృష్టించింది. ఈ ప్రయోగం 2025 మార్చి 18 నుంచి ప్రారంభమైంది, ఒక నెలపాటు కొనసాగుతుంది.



అంటే ఇక జర్నలిస్టులు కనిపించరా..? ఆ వృత్తికి మంగళం పాడినట్టేనా..? వీళ్లందరూ వేరే వృత్తులు వెతుక్కోవల్సిందేనా..? అసలే ప్రింట్ మీడియా రోజులు లెక్కపెట్టుకుంటోంది.. ఇక ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ కూడా పిడుగుపాటుగా మారనుందా?

అనేక రంగాల్లో ఎఐ ప్రవేశించాక కొలువులు పోతున్నాయి.. ఎఐ ఆ స్థానాల్ని ఆక్రమిస్తోంది.. జర్నలిజం గతి కూడా అంతేనా..? ఇదీ ఓ ప్రశ్న.. ముందుగా ఆ ఎఐ డెయిలీ గురించి నాలుగు ముక్కలు.

ఈ ప్రత్యేక ఎఐ ఎడిషన్, "ఇల్ ఫోగ్లియో ఏఐ" పేరుతో, నాలుగు పేజీలతో కూడిన ఒక సప్లిమెంట్‌గా రూపొందించబడింది, ఈ పత్రిక రోజువారీ వార్తలు, విశ్లేషణలు, సంపాదకీయాలు మరియు పాఠకుల నుంచి వచ్చిన లేఖలను కూడా ఏఐ ద్వారా రూపొందించింది.

**ప్రాజెక్ట్ ఉద్దేశం:** ఈ ప్రయోగం జర్నలిజంలో ఏఐ యొక్క ప్రభావాన్ని పరీక్షించడానికి మరియు దాని ఉపయోగాన్ని ఆచరణాత్మకంగా అర్థం చేసుకోవడానికి రూపొందించబడింది. పత్రిక సంపాదకుడు క్లాడియో సెరాసా (Claudio Cerasa) దీనిని "జర్నలిజాన్ని పునరుజ్జీవింప జేయడం" కోసం ఒక అవకాశంగా చూశారు, అది దాన్ని నాశనం చేయడానికి కాదని పేర్కొన్నారు.

**కంటెంట్:** మొదటి ఎడిషన్‌లో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌కు సంబంధించిన ఒక కథనం, "పుతిన్, ది 10 బిట్రేయల్స్" అనే వ్యాసం (రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ యొక్క 20 ఏళ్ల వాగ్దాన ఉల్లంఘనలు), ఇటలీ ఆర్థిక వ్యవస్థ గురించి ఒక సానుకూల కథనం, మరియు యువ యూరోపియన్లలో "సిచుయేషన్‌షిప్స్" (స్థిరమైన సంబంధాలకు దూరంగా ఉండే ధోరణి) గురించిన విశ్లేషణ ఉన్నాయి.

చివరి పేజీలో ఏఐ రాసిన పాఠకుల లేఖలు కూడా ఉన్నాయి, వాటిలో ఒకటి "ఏఐ మనుషులను నిష్ప్రయోజనం చేస్తుందా?" అని ప్రశ్నించింది.

**ప్రక్రియ:** జర్నలిస్టులు ఏఐ టూల్స్‌కు ప్రశ్నలు వేయడం, ఆ సమాధానాలను చదవడం మాత్రమే చేశారు. వ్యాసాలు, శీర్షికలు, కోట్స్, సారాంశాలు అన్నీ ఏఐ ద్వారా రూపొందించబడ్డాయి. వ్యాసాలు



స్పష్టంగా, వ్యాకరణ దోషాలు లేకుండా ఉన్నప్పటికీ, మానవుల నుంచి నేరుగా కోట్స్ లేకపోవడం ఒక పరిమితిగా కనిపించింది.

**ప్రభావం:** మొదటి రోజు పత్రిక అమ్మకాలు 60% పెరిగాయని సెరాసా తెలిపారు. ఈ ప్రయోగం కొత్త పాఠకులను ఆకర్షించింది మరియు జర్నలిజంలో ఏఐ యొక్క సామర్థ్యంపై చర్చను రేకెత్తించింది.

ఐతే నిజంగానే ఇది జర్నలిజానికి చరమగీతం పాడుతుందా సమీప భవిష్యత్తులో.. ఇదీ అసలు ప్రశ్న.. ఒక ఉదాహరణ ముందుగా చెప్పుకుందాం.. ఎఐ ఆధారితంగా ఆమధ్య టీవీ న్యూస్ రీడింగ్ చేయించారు గుర్తుందా..? ఏమైంది..? దిక్కూమొక్కూ లేకుండా కొట్టుకుపోయింది ఆ ప్రయోగం.. ఒరిజినల్ ఒరిజినలే, ఆర్టిఫిషియల్ ఆర్టిఫిషియలే..

ఏఐ సాంకేతికత వేగంగా అభివృద్ధి చెందుతోంది, ఇల్ ఫోగ్లియో ప్రయోగం దీనికి ఒక ఉదాహరణ. ఏఐ సాధారణ వార్తల రచన, సారాంశాలు, డేటా విశ్లేషణలు వంటి పనులను త్వరగా, తక్కువ ఖర్చుతో చేయగలదు. కానీ, కొన్ని కీలక అంశాల్లో జర్నలిస్టుల పాత్ర ఇప్పటికీ అనివార్యం.

**ఇన్వెస్టిగేటివ్ జర్నలిజం:** ఏఐ ఇంటర్వ్యూలు చేయలేదు, మానవ సోర్స్‌ల నుంచి సమాచారం సేకరించలేదు లేదా సంక్లిష్ట కథనాలను వెలికితీయలేదు. ఇవి జర్నలిస్టుల సృజనాత్మకత మరియు నైతిక ఆలోచనలపై ఆధారపడతాయి.

**నైతికత మరియు బాధ్యత:** ఏఐ వాస్తవాలను తప్పుగా అర్థం చేసుకోవచ్చు లేదా సందర్భాన్ని పట్టించుకోకపోవచ్చు. మానవ జర్నలిస్టుల ద్వారా వాస్తవాలను తనిఖీ చేయడం, నిష్పాక్షికతను నిర్వహించడం ఉంటుంది..

**సృజనాత్మకత:** ఏఐ రాసిన వ్యాసాలు సాంకేతికంగా సరైనవైనా, మానవ జర్నలిస్టులు అందించే లోతైన అంతర్దృష్టి, భావోద్వేగ సంబంధం లేకపోవచ్చు.

### సెరాసా అభిప్రాయం ఏమిటంటే..?

"ఏఐ మానవులతో పోటీపడగలదు, కానీ దీర్ఘకాలంలో ఈ పోటీ సామర్థ్యాన్ని పెంచాలి" అని... భవిష్యత్తులో, ఏఏఐ రొటీన్ పనులను చేస్తుండగా, జర్నలిస్టులు మరింత సృజనాత్మకంగా, విమర్శనాత్మకంగా ఆలోచించే పాత్రలకు మారవచ్చు. కాబట్టి, జర్నలిస్టుల అవసరం పూర్తిగా తొలగిపోకపోవచ్చు, కానీ వారి పనితీరు ఖచ్చితంగా మారుతుంది

07

జనం గుండె చప్పుడు
మహానాడు
www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ ॥ గురువారం 27, మార్చి 2025 ॥

# రేవంత్.. రైతులకు ఏదీ బీమా ధీమా?

- అసెంబ్లీ సాక్షిగా రైతులకు క్షమాపణ చెప్పాలి
- రైతు భరోసా నిధులను వెంటనే విడుదల చేయాలి
- బిజెపి తెలంగాణ రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి



**హైదరాబాద్:** తెలంగాణ రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం రైతులను నట్టేటముంచింది. ఎన్నికల ముందు వరంగల్ రైతు డిక్లరేషన్ పేరుతో వాగ్దానాలు చేశారు. ఇవాళ ఏ ఒక్క వాగ్దానం నెరవేర్చలేదు. గత కేసీఆర్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా, అరచేతిలో వైకుంఠం చూపించి, రైతులను మోసం చేసింది. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం అంతకంటే మోసకారిగా మారింది.

రైతులకు రూ. 2 లక్షల రుణమాఫీ: 64 లక్షల మంది రైతులు పంట రుణాలు తీసుకున్నారు. అయితే 25 లక్షల మంది రైతులకు కూడా రుణమాఫీ చేయలే. కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే మిగతా రైతులకు రుణమాఫీ చేయాలి. లేదంటే అసెంబ్లీ సాక్షిగా రైతులకు క్షమాపణ చెప్పాలి. లేదంటే రైతులు క్షమించరు.

ఎన్నికలకు ముందు రూ. 15 వేల రైతు భరోసా పేరు ఇస్తామన్నరు. అధికారంలోకి వచ్చాక మాటమార్చి ఎకరానికి రూ. 12 వేలు రెండు విడతలుగా ఇస్తామని చెప్పారు. కానీ, ఇంతవరకు రైతులకు పెట్టుబడి సాయం అందలేదు. రైతు భరోసాపై ఉపసంఘం కేవలం సాగుచేసే భూములకే రైతు భరోసా సాయం అందిస్తామని చెప్పింది. రాష్ట్ర ప్రభుత్వం కాలయాపనతో రైతులను ఇబ్బంది పెడుతోంది. కాంగ్రెస్ ప్రభుత్వంలో రైతులకు భరోసా లేకుండా పోయింది. రైతులందరికీ రైతు భరోసా నిధులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తున్నాం.

కౌలు రైతులకు రూ. 15 వేలు, రైతు కూలీలకు రూ. 12 వేలు ఆర్థిక సాయం అందిస్తామన్నరు. ఎంతమందికి రైతు కూలీలకు సాయం అందించారు..? 14 పంటలకు బోనస్ ఇస్తామని కాంగ్రెస్ మేనిఫెస్టోలో పేర్కొన్నారు. ఇప్పుడు సన్నవడ్లకే బోనస్ ఇస్తమని చెప్తున్నారు. కాని ఇంతవరకు రైతులకు బోనస్ ఇవ్వకుండా ఎగ్గొట్టింది. కేంద్ర ప్రభుత్వం క్వింటాలు ధాన్యానికి రూ. 2320 కనీస మద్దతు ధర నిర్ణయించి, రైతులకు అండగా నిలుస్తోంది. కానీ, రేవంత్ రెడ్డి ప్రభుత్వం మద్దతు ధరకు ధాన్యం కొనుగోలు చేయలేని దుస్థితిలో ఉంది.

క్వింటాలు ధాన్యానికి కనీస మద్దతు ధర (రూ.2,320), మండీ హమాలీ చార్జెస్, ట్రాన్స్ పోర్టేషన్ ఛార్జీలు, ఐకేపీ సెంటర్లు, రైతు సంఘాలు, మార్కెట్ యార్డులకు కమీషన్, గోడౌన్లకు ఛార్జీలు, ప్రభుత్వ అధికారులకు ఛార్జీలు, వడ్ల బస్తాలకు, గన్నీ బ్యాగులకు.. ఇలా ప్రతి పైసా కేంద్ర ప్రభుత్వమే భరిస్తున్నది. మరి రాష్ట్ర ప్రభుత్వం మద్దతు ధర ఇచ్చి ఎందుకు ధాన్యం కొనుగోలు చేయడం లేదు.

రాష్ట్ర ప్రభుత్వం తీరుతో రైతులు రైస్ మిల్లుల దగ్గర కేవలం రూ. 2 వేల కంటే తక్కువ ధరకే క్వింటాలు ధాన్యాన్ని అమ్ముకుని నష్టపోతున్నారు. రాష్ట్రంలో ఎండలు మండిపోతున్న కారణంగా అనేక చోట్ల కాల్వల్లో నీరు ఉన్నప్పటికీ, వాటిని సరిగ్గా నీటి విడుదల చేయకపోవడం వల్ల రైతులు పంట నష్టపోతున్న పరిస్థితి ఎదురైంది. కాంగ్రెస్ నాయకులకు ఎండిపోయిన రైతుల పంటలు కనపడటం లేదా? అకాల వర్షాలు, వడగండ్ల కారణంగా పంట నష్టపోయిన రైతులను ఎందుకు ఆదుకోవడం లేదు?

కేంద్ర ప్రభుత్వం డిజాస్టర్ మేనేజ్ మెంట్ కింద ఇచ్చే నిధులు రైతులకు అందాలంటే సర్వే పూర్తిచేసి రిపోర్టును కేంద్రానికి పంపాలి. పంట నష్ట అంచనా సర్వేను చేయకుండా, కేంద్రం ఇచ్చే సాయం రైతులకు అందకుండా రాష్ట్ర ప్రభుత్వం అడ్డుకుంటోంది. ప్రకృతి వైపరీత్యాలతో పంట నష్టపోయిన రైతులను ఆదుకునే ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన పథకాన్ని రేవంత్ ప్రభుత్వం రాష్ట్రంలో అమలు చేయడం లేదు. రాష్ట్రంలో ఫసల్ బీమా లేదు.. పంటల బీమా లేదు.. రైతు బీమా అందడం లేదు. బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు దొందు దొందే. రెండు పార్టీలు పంటలకు బోనస్ ఇవ్వలే.. ఫసల్ బీమా యోజనను అమలు చేయలేదు. ఇప్పటికైనా రైతులను సాయాన్ని అందించి ఆదుకోవాలి. లేదంటే రైతుల సమస్యలు పరిష్కారమయ్యేవరకు రైతుల పక్షాన బిజెపి పోరాటం కొనసాగిస్తుంది.

మక్కల కొనుగోలుకు కేంద్ర ప్రభుత్వం మద్దతు ధర క్వింటాల్‌కు రూ. 2225 అందిస్తోంది. కాని రాష్ట్ర ప్రభుత్వం మద్దతు ధర కల్పించకపోవడంతో ధాన్యాన్ని రూ.2 వేల కంటే తక్కువ ధరకు అమ్ముకుని నష్టపోతున్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం మద్దతు ధరకు కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలి. కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న సాయాన్ని రైతులకు చేరేలా రాష్ట్ర ప్రభుత్వం పనిచేయాలి.

రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ రైతులకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ, రైతుల ప్రయోజనాల కోసం మార్చ్ 28 వ తేదీన ఉమ్మడి జిల్లా కేంద్రాల్లో బిజెపి కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో రైతు సత్యాగ్రహ దీక్ష నిర్వహిస్తుంది. రైతులు పెద్దఎత్తున పాల్గొని ఈ ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని విజ్ఞప్తి చేస్తున్నాం.





# ఇఫ్తార్ విందుకు హాజరైన జగన్

- ముస్లిం సోదరులకు ఈద్ ముబారక్ అంటూ ఉర్దూలో రంజాన్ ముందస్తు శుభాకాంక్షలు



**విజయవాడ,మహానాడు:**

పవిత్ర రంజాన్ మాసంలో ఉపవాస దీక్షల సందర్భంగా వైఎస్సార్‌సీపీ ఆధ్వర్యంలో ముస్లింలకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. విజయవాడ ఎస్ఏసీ కల్యాణ మండపంలో ఏర్పాటుచేసిన ఇఫ్తార్ విందుకు వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి శ్రీ వైయస్ జగన్ హాజరయ్యారు. ముస్లిం సోదరులతో కలిసి ఆయన ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు. ముస్లిం సోదరులకు ఈద్ ముబారక్ అంటూ ఉర్దూలో ముందస్తు రంజాన్ మాస శుభాకాంక్షలు తెలిపారు. అందరి ప్రార్థనలు సఫలం కావాలని ఆకాంక్షించారు. అల్లాహ్ చల్లని ఆశీస్సులతో అందరూ బాగుండాలని ఆయన కోరుకున్నారు.

### టోపీ, కండువా ధరించి నమాజ్

ఇక ముస్లిం సంప్రదాయం ప్రకారం టోపీ, పవిత్ర కండువా ధరించిన వైయస్ జగన్ ముస్లిం సోదరులతో కలిసి నమాజ్ చేశారు. అనంతరం వారితో కలిసి ఇఫ్తార్ విందు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో పలువురు మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకులతో పాటు పలువురు ముస్లిం పెద్దలు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి

- ఎమ్మెల్యే శిరీష విజయ భాస్కర్

**రంపచోడవరం, మహానాడు:**

రంపచోడవరం ఎమ్మెల్యే కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఎమ్మెల్యే మిరియాల శిరీష విజయభాస్కర్, మఠం విజయభాస్కర్ ప్రజా దర్బార్ బుధవారం నిర్వహించారు. నియోజకవర్గం నుంచి పలు ప్రాంతాల ప్రజలు వచ్చి సమస్యలను వినతుల రూపంలో ఎమ్మెల్యే కి వినతులు అందించారు. ఈ సందర్భంగా శిరీష విజయభాస్కర్ మాట్లాడుతూ ఇకనుంచి ప్రతి బుధవారం ప్రజా సమస్యలపై ప్రజాదర్బార్ నిర్వహిస్తామని అన్నారు. నేటి ప్రజా దర్బార్‌లో 41 వినతులు రాగా ప్రతి దరఖాస్తు ను పరిశీలించి, వాటి పరిష్కారం కోసం సంబంధిత శాఖ అధికారులతో మాట్లాడి పరిష్కార మార్గం చూపుతామని పేర్కొన్నారు. అదేవిధంగా ఇకనుంచి దరఖాస్తుకి వారి ఆధార్ కార్డు జిరాక్సు కాపీని జోడించి తీసుకుని రావాలని కోరారు.

ఎటపాక మండలం లక్ష్మీపురం గ్రామస్తులు రోడ్డు సౌకర్యం, లిఫ్ట్ ఇరిగేషన్ పనులు, పట్టుచీర గ్రామంలో నూతన అంగన్వాడీ భవన నిర్మాణం చేపట్టాలని, రంపచోడవరం మండలం దబ్బ వలస గ్రామస్తులు రేషన్ డిపోను మంజూరు చేయాలని, వీఆర్ పురం గ్రామానికి చెందిన ముత్యాల లక్ష్మి ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ కావాలని, పెద్ద గెద్దాడ



గ్రామస్తులు చెక్ డ్యాం నిర్మాణం ఇలా పలు సమస్యలపై వినతులను అందిచారని ఎమ్మెల్యే తెలిపారు.

ఈ కార్యక్రమంలో నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షుడు మఠం విజయభాస్కర్, రంపచోడవరం మండలం తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి పెంటపాటి అనంత మోహన్, ఎటపాక టీడీపీ మండలం అధ్యక్షుడు పుట్టి రమేష్, మాజీ మండల అధ్యక్షులు అడబాల బాపిరాజు, వై.నిరంజనీదేవి, బాపన్న దొర తదితరులు ఉన్నారు.

# అసైన్మెంట్ కమిటీలు ఏర్పాటు చేసి భూ సమస్యలు పరిష్కరిస్తాం

- ప్రజా దర్బార్ కార్యక్రమంలో ఎమ్మెల్యే పరిటాల సునీత
- ఈ నెలఖరులోగా కేఎస్ఎస్‌లో ప్రతి ఒక్కరు నమోదు కావాలన్న సునీత

**రామగిరి:** ఏ గ్రామంలో చూసినా భూ సమస్యలు ఎక్కువగా కనిపిస్తున్నాయని... అసైన్మెంట్ కమిటీలు ఏర్పాటు చేస్తే కాస్తైనా వీటికి పరిష్కారం లభిస్తుందని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అభిప్రాయపడ్డారు. శ్రీ సత్య సాయి జిల్లా రామగిరి మండలం వెంకటాపురంలో నిర్వహించిన ప్రజా దర్బార్ కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు.

ఉదయం ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. అలాగే కార్యకర్తలు తీసుకొచ్చిన సమస్యలు కూడా విన్నారు. ఆ తర్వాత టిడిపి ముఖ్య నాయకులతో సమావేశం నిర్వహించారు. వారు చెప్పిన అన్ని అంశాలను ఓపికగా విన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ గతంలో ప్రతి శనివారం ప్రజాదర్బార్ కార్యక్రమం నిర్వహించే వారమని.. దానిని బుధవారంకు మార్చినట్లు తెలిపారు. వారంలోగా ప్రజలు తీసుకొచ్చిన సమస్యలను పరిష్కారించే దిశగా అడుగులు వేస్తున్నామని తెలిపారు. ముఖ్యంగా ఎక్కడ ప్రజాదర్బార్ కార్యక్రమం నిర్వహించినా.. భూ సమస్యలే ఎక్కువగా వస్తున్నాయన్నారు. ఇప్పటికే వీటిని మంత్రి సత్య ప్రసాద్ దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. అన్నదమ్ములు, పాస్ బుక్కులు, సరిహద్దు వివాదాలు వంటివి ఎక్కువగా ఉన్నాయని వీటిని గ్రామాల్లో పెద్దల సమక్షంలో పరిష్కరించుకుంటే మంచిదని సూచించారు. అసైన్మెంట్ కమిటీల ద్వారా దీనికి కొంత పరిష్కారం లభిస్తుందని... మంత్రి కూడా వెంటనే కమిటీలు ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. భూమి తక్కువగా ఉండి.. పాస్ బుక్కులు ఎక్కువగా ఉన్న సమస్యలు కూడా ఉన్నాయని.. ఇలాంటి చోట రెవెన్యూ అధికారులు రిసర్వేలు చేసి తగిన పరిష్కారం చూపాలన్నారు.

గత ప్రభుత్వంలో కక్ష కట్టి రేషన్ కార్డులు తొలగించిందని.. వీటిని




త్వరలోనే మంజూరు చేస్తామని చెప్పారు. పింఛన్ల విషయంలో కూడా గత ప్రభుత్వం కక్షపూరితంగా వ్యవహరించిందన్నారు. కొంతమంది అన్ని అవయవాలు సక్రమంగా ఉన్నప్పటికీ.. 15వేల రూపాయలు పింఛన్లు తీసుకున్నారని.. దీనిపై సర్వే కూడా పూర్తయిందన్నారు. కచ్చితంగా ఇలాంటి వాటిని తొలగిస్తామన్నారు. ఇక ఇల్లు లేని ప్రతి ఒక్కరికి ఇంటి పట్టాలతో పాటు ఇళ్లు నిర్మించి ఇచ్చే బాధ్యత ప్రభుత్వం తీసుకుంటుందన్నారు. పార్టీ కార్యకర్తలు గ్రామస్థాయిలో ప్రజలకు దగ్గరగా ఉంటూ పని చేయాలని సూచించారు. ఇటీవల పార్టీ అధిష్టానం తీసుకొచ్చిన కుటుంబ సాధికార సారధి కార్యక్రమాన్ని ఈనెల ఆఖరు లోగా పూర్తి చేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపైందన్నారు. జాతీయ అధ్యక్షుడు నుంచి బూత్ ఇన్‌ఛార్జ్, బూత్ కమిటీ సభ్యుల వరకు అందరూ ఇందులో నమోదు కావాల్సి ఉందన్నారు.

పార్టీ సభ్యత్వం తీసుకున్న తర్వాత ఏ పదవి కావాలన్నా, నామినేటెడ్ పోస్ట్ కావాలన్నా.. కెఎస్ఎస్ లో ఉండాల్సిందేనన్నారు. పార్టీ ఏ పిలుపునిచ్చినా 120 మంది ఓటర్లతో కూడిన కేఎస్ఎస్ ని కలవాలని అన్నారు. కేఎస్ఎస్ కార్యక్రమం తర్వాత పార్టీలో అన్ని కమిటీలను నియమిస్తామని ఎమ్మెల్యే సునీత స్పష్టం చేశారు.


# గౌరీశంకర్ సమర్పించిన పత్రానికి ప్రశంసలు

**శ్రీకాకుళం, మహానాడు:** ఉస్మానియా విశ్వవిద్యాలయం వేదికగా కేంద్రీయ భాషా ప్రాధికార సంస్థ, తెలుగు భాషా వేదిక, ఉస్మానియా విశ్వావిద్యాలయం తెలుగు విభాగం సంయుక్తంగా ఈ నెల 25,26 తేదీలలో 13వ అంతర్జాతీయ భాషా శాస్త్రవేత్తల సదస్సు నిర్వహించాయి. ఈ కార్యక్రమంలో శ్రీకాకుళంలోని గాయత్రీ కాలేజీ ఆఫ్ సైన్స్ అండ్ మేనేజ్ మెంట్ తెలుగు విభాగాధిపతి, కథా రచయిత భమిడిపాటి గౌరీశంకర్ పాల్గొన్నారు. నూతన విద్యా విధానం – భారతీయ భాషలు అనే అంశంపైన గౌరీశంకర్ పత్రాన్ని సమర్పించి, ప్రశంసలు అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయనను గురజాడ విద్యా సంస్థల అధినేత జీవీ స్వామి నాయుడు, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పులఖండం శ్రీనివాసరావు, వైస్ ప్రిన్సిపాల్ కేవీవీ సత్యన్నారాయణ, డాక్టర్ మార్తండ కృష్ణ, సీతారాం నాయుడు, మేజర్ వి.మహేష్ తదితరులు, అభినందించారు.




# భవాని ద్వీపంలో పునర్నిర్మాణ, అభివృద్ధి పనులకు నూకసాని ప్రారంభం

**విజయవాడ:** ఆంధ్రప్రదేశ్ పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్ డాక్టర్ నూకసాని బాలాజీ విజయవాడ పున్నమి ఘాట్ సమీపంలోని భవాని ఐలాండ్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా పార్క్ పునర్నిర్మాణ, అభివృద్ధి ప్రణాళికలను సమీక్షించి, నూతన పర్యాటక సదుపాయాల కల్పనకు అవసరమైన పనులను ప్రారంభించారు.



ఇటీవల సంభవించిన వరదలు కృష్ణా నదిపై పచ్చని తివాచీ పరిచినట్లు ఉండే భవాని దీపాన్ని ముంచెత్తి, అతలాకుతలం చేసిన విషయం తెలిసిందే. పేరుకుపోయిన ఇసుక మేటలు, విరిగిన చెట్లు, నాశనం అయిన గేమ్ జోన్లు మరియు ప్రకృతి సౌందర్యాన్ని పునరుద్ధరించేందుకు అవసరమైన పనులకు డాక్టర్ నూకసాని బాలాజీ శంకుస్థాపన చేశారు.భవాని ఐలాండ్‌లో పర్యాటకులకు అధునాతన సదుపాయాలు, ఆకర్షణీయ గేమ్ జోన్లు, సురక్షిత వాతావరణం అందించేందుకు పునరుద్ధరణ, అభివృద్ధి పనులు ప్రారంభమయ్యాయి.సందర్శన అనంతరం, స్థానిక అధికారులు, పర్యాటక సంస్థ ప్రతినిధులతో సమీక్షా సమావేశం నిర్వహించి, ద్వీపానికి పర్యాటక సందర్శన పెంపొందించే చర్యలపై చర్చించారు.

ఈ ప్రాజెక్టు పూర్తయిన తర్వాత భవాని ఐలాండ్, విజయవాడ పర్యాటక మ్యాప్‌లో ప్రముఖ ఆకర్షణగా మారి, దేశీయ మరియు అంతర్జాతీయ పర్యాటకులను ఆకర్షించేలా అభివృద్ధి చేయనున్నారు.

చైర్మన్ డాక్టర్ నూకసాని బాలాజీ మాట్లాడుతూ.. "ఆంధ్రప్రదేశ్‌లో పర్యాటక రంగాన్ని ప్రపంచ స్థాయికి చేర్చే లక్ష్యంతో APTDC కట్టుబడి పని చేస్తోంది. భవాని ఐలాండ్ అభివృద్ధి, దీనిలో ముఖ్యమైన మైలురాయి. ఆధునిక సదుపాయాలు, స్థానిక సంస్కృతి, ప్రకృతి సంపదను సమ్మిళితం చేసి, పర్యాటకులకు విశిష్టమైన అనుభూతిని అందించేందుకు కృషి చేస్తున్నాం" అని చైర్మన్ పేర్కొన్నారు.

ఈ ప్రాజెక్టులో సైకిల్ ట్రాక్‌లు, సాంస్కృతిక కార్యక్రమాల కోసం ప్రత్యేక స్టేజీ, ఫుడ్ జోన్, డిజిటల్ లైటింగ్ వంటి సదుపాయాలు ఏర్పాటు చేయనున్నారు. పర్యావరణ పరిరక్షణ దృష్ట్యా సౌరశక్తి వినియోగం, వ్యర్థ నిర్వహణ వ్యవస్థలను అమలు చేయనున్నారు.

ఈ అభివృద్ధి పనులు పూర్తయితే భవాని ద్వీపం విజయవాడను ప్రధాన పర్యాటక కేంద్రంగా మార్చడమే కాకుండా, స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడంలో కీలకపాత్ర కానుంది . ఈ ప్రాజెక్టును సాధ్యమైనంత త్వరగా పూర్తిచేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు చైర్మన్ తెలిపారు.

జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

08

డిజిటల్ న్యూస్ పేపర్ || గురువారం 27, మార్చి 2025 ||


## గుంటూరులో చిల్లీ కాంక్లేవ్!

● జిల్లా కలెక్టర్ నాగలక్ష్మీ



**అమరావతి, మహానాడు:** వచ్చే సెప్టెంబరులో గుంటూరులో చిల్లీ కాంక్లేవ్ పేరిట ఒక పెద్ద సదస్సు నిర్వహించనున్నామని గుంటూరు జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మీ వెల్లడించారు.

సచివాలయంలో జరిగిన జిల్లా కలెక్టర్ల సదస్సులో ఆమె తమ జిల్లా ప్రగతికి సంబంధించి ప్రజెంటేషన్ ఇచ్చారు. గుంటూరులో మిర్చి సాగు విస్తారంగా చేస్తారని, ప్రస్తుతం జిల్లాలోని శీతల గోదాముల్లో 40 లక్షల బస్తాల మిర్చి ఉందన్నారు. ఎగుమతి మార్కెట్ ప్రస్తుతం ఆశాజనకంగా లేకపోవడంతో మంచి ధరల కోసం రైతులు తమ పంటను గోదాముల్లో భద్రపరచుకున్నారని తెలిపారు. నగరంలో భూగర్భ డ్రైనేజీ వ్యవస్థ నిర్మాణం దీర్ఘకాలిక సమస్యగా ఉందని ఈ పథకం నిర్మాణం కోసం ప్రభుత్వం నుంచి తగిన ఆర్థిక సహకారం అవసరమన్నారు. గుంటూరు ఛానెల్‌ను రూ.625 కోట్లతో ఆధునికీకరించాలనే ప్రతిపాదనలు ప్రభుత్వానికి అందజేశామని వెల్లడించారు. మల్లాయపాలెం, చిన్నకాకాని వద్ద ఇండస్ట్రియల్ పార్కులు ఏర్పాటు చేయడానికి ఇప్పటికే బడ్జెట్ ప్రతిపాదనలు పంపామని చెప్పారు.

## పాస్టర్ ప్రవీణ్ మృతిపై సిబిసిఐడి చేత సమగ్ర విచారణ జరిపించాలి

◆ సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ డిమాండ్.



**అమరావతి:** క్రైస్తవ మత ప్రచారకుడు పగడాల ప్రవీణ్ అనుమానాస్పద మరణంపై సిబిసిఐడి చేత సమగ్ర దర్యాప్తు జరిపించాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె రామకృష్ణ డిమాండ్ చేశారు. ఈ మేరకు కె రామకృష్ణ నేడు ఒక ప్రకటన విడుదల చేశారు. పాస్టర్ పగడాల ప్రవీణ్ తూర్పుగోదావరి జిల్లా, రాజానగరం మండలం, కొంతమూరు పెట్రోల్ బంక్ సమీపంలో అనుమానాస్పద స్థితిలో మరణిం చడం మరణించడం బాధాకరం.

ఆయన మరణంపట్ల ప్రజల్లో, క్రైస్తవ సంఘాల్లో పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. క్రైస్తవ మత ప్రచారకుడనే కారణంగా పాస్టర్ ప్రవీణ్ హత్య గావించబడినట్లు క్రైస్తవ సంఘాలు ఆరోపిస్తున్నాయి. లౌకిక భారతావనిలో మతపరమైన హత్యలు, దూషణలు సరైనవి కావు. పాస్టర్ ప్రవీణ్ మరణంపై సీబీసీఐడీ చేత సమగ్ర దర్యాప్తు జరిపించి నిజానిజాలు నిగ్గు తేల్చాలి. దోషులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తున్నాం.

## నిడదవోలు ఎర్రకాలువ ముంపు వల్ల నష్టపోయిన రైతాంగానికి ఇన్ పుట్ సబ్సిడీ విడుదలకు లైన్ క్లియర్

◆ త్వరలోనే సంబంధిత రైతులకు ఇన్ పుట్ సబ్సిడీ

◆ మంత్రి కందుల దుర్గేష్



**అమరావతి:** నిడదవోలు ఎర్రకాలువ ముంపు వల్ల నష్టపోయిన రైతాంగానికి ఇన్ పుట్ సబ్సిడీ విడుదలకు లైన్ క్లియర్ అయిందని మంత్రి కందుల దుర్గేష్ వెల్లడించారు. బుధవారం వెలగపూడి సెక్రటేరియట్ 5వ బ్లాక్ లో రెండవ రోజు జరుగుతున్న కలెక్టర్ల సదస్సులో భాగంగా సంబంధిత సమస్యను మంత్రి కందుల దుర్గేష్ సీఎం దృష్టికి తీసుకెళ్లారు.

ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆర్థిక శాఖ అధికారులను పిలిచి సమస్యను త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశాలు జారీ చేసినట్లు మంత్రి దుర్గేష్ ప్రకటనలో పేర్కొన్నారు. ఇప్పటికే రెండు మూడు పర్యాయాలు మంత్రి దుర్గేష్ కేబినెట్ దృష్టికి ఇన్ పుట్ సబ్సిడీ అంశం తీసుకెళ్లగా సీఎం సుముఖత వ్యక్తం చేశారని, వివిధ కారణాల వల్ల ఆర్థిక శాఖలో సంబంధిత ఫైల్ క్లియరెన్స్ కు జాప్యం జరిగిందన్నారు.

అయినప్పటికీ నేడు కలెక్టర్ల సదస్సులో సంబంధిత అంశాన్ని మంత్రి కందుల దుర్గేష్ మరోసారి ఈ అంశం ప్రస్తావించగా సీఎం చంద్రబాబు నాయుడు వెంటనే సమస్యకు చెక్ పెట్టారని తెలిపారు. 2024 జులై నెలలో సంభవించిన భారీ వర్షాలు, విపత్తు వల్ల నష్టపోయిన రైతాంగానికి ఇప్పటికే ఇన్ ఫుట్ సబ్సిడీ ప్రకటన చేశామని మంత్రి కందుల దుర్గేష్ ఈ సందర్భంగా గుర్తుచేశారు. ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు కృతజ్ఞతలు తెలియజేశారు.


## డీఆర్‌డీఓ ఛైర్మన్ డాక్టర్ సమీర్ విక్రాంత్‌తో విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని) భేటీ

**న్యూఢిల్లీ:** విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని) బుధవారం ఢిల్లీలోని డీఆర్‌డీఓ భవన్‌లో భారత రక్షణ పరిశోధన అభివృద్ధి సంస్థ (డీఆర్‌డీఓ) ఛైర్మన్ డాక్టర్ సమీర్ విక్రాంత్‌ను మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ



సందర్భంగా ఎంపీ శివనాథ్, డీఆర్‌డీఓ ఛైర్మన్‌కు తిరుపతి ప్రసాదం అందజేశారు. వీరిద్దరూ రక్షణ రంగానికి సంబంధించిన పలు అంశాలపై చర్చించారు. ఎపి నూతన రాజధాని అమరావతి లో భాగమైన విజయవాడ పరిసర ప్రాంతాలు పారిశ్రామికంగా అభివృద్ధి చేయడానికి రక్షణ ఉత్పత్తి పరిశ్రమలను ఏర్పాటు చేయాలని ఎంపీ శివనాథ్ (చిన్ని) కోరగా, డీఆర్‌డీఓ ఛైర్మన్ డాక్టర్ సమీర్ విక్రాంత్ ఈ ప్రతిపాదనను సానుకూలంగా పరిశీలిస్తామని తెలిపారు.



**పిఠాపురం మాజీ ఎమ్మెల్యే వర్మ పార్టీ కార్యాలయం నందు "కార్యకర్తే అధినేత" సమస్యలకు పరిష్కారం కార్యక్రమం జాతీయ తెలుగుదేశం పార్టీ ఆదేశాలు మేరకు నిర్వహించడం జరిగింది. కార్యకర్తలు నుండి 100 ఫిర్యాదులను స్వీకరించడం జరిగింది.**

# విద్యారంగంపై కూడా కాంగ్రెస్ రాజకీయమా?

- విద్యారంగం పట్ల ప్రభుత్వానికి చిన్న చూపు ఎందుకు ?
- ప్రభుత్వం ఏర్పాటు చేసిన విద్యా కమిషన్... రాజకీయ కమిషన్ల వ్యవహరిస్తోంది
- రాష్ట్రంలో విద్యా వికాసానికి కేసీఆర్ హయాంలో పునాది
- కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక 1900కు పైగా పాఠశాలల మూసివేత
- ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలల మంజూరులో వివక్ష తగదు
- 55 ఇంటిగ్రేటెడ్ పాఠశాలలు మంజూరు చేస్తే ఒక్కటి మాత్రమే బీఆర్ఎస్ ప్రాతిధ్యం - వహించే నియోజకవర్గానికి కేటాయించడం దారుణం
- కెసిఆర్ హయాంలో ప్రభుత్వ పాఠశాలలు పెరిగాయి తప్ప ఒకటి కూడా మూసివేయలేదు
- కాంగ్రెస్ నాయకులు దుష్ప్రచారం చేయడం మానుకోవాలి
- శాసనమండలిలో విద్యారంగంపై చర్చలో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత వ్యాఖ్యలు







**హైదరాబాద్:** విద్యారంగంపై కూడా కాంగ్రెస్ ప్రభుత్వం రాజకీయం చేయడం ఆ పార్టీ దివాలాకోరుతనాన్ని నిరూపించుకుంటుందని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత విరుచుకుపడ్డారు. విద్యారంగంపై కాంగ్రెస్ పార్టీకి చిన్న చూపు ఎందుకని నిలదీశారు.

అత్యధికంగా పేద ప్రజల పిల్లలు చదువుకునే ప్రభుత్వ పాఠశాలలను మరింత మెరుగుపరచాల్సింది పోయి బీఆర్ఎస్ పార్టీపై దుష్ప్రచారం చేయడం ఏంటని ప్రశ్నించారు. తెలంగాణ ఏర్పడిన వెంటనే రాష్ట్రంలో విద్యా వికాసానికి కెసిఆర్ గారు పునాది వేశారని, వందలాది గురుకులాలను, ప్రభుత్వ పాఠశాలలను కొత్తగా తెరిచి లక్షలాది మందిని విద్యావంతులుగా తీర్చిదిద్దారని తెలిపారు.

బుధవారం శాసనమండలిలో విద్యారంగంపై జరిగిన స్వల్పకాలిక చర్చలో ఎమ్మెల్సీ కవిత మాట్లాడుతూ... అగ్రశ్రేణి విద్యాసంస్థల్లో సీట్లు సాధించేలా తాము గురుకుల విద్యార్థులను తీర్చిదిద్దితే కాంగ్రెస్ ప్రభుత్వం వారిని వల్లకాటికి పంపుతోందని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో గురుకుల విద్యార్థులు ఐఐటీలు, ఐఐఎంలు సహా ప్రఖ్యాత విద్యాసంస్థల్లో సీట్లు సాధించారని గుర్తు చేశారు.

ప్రఖ్యాత ఢిల్లీ యూనివర్సిటీకి తాము వేల మంది ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ బిడ్డలను పంపితే కాంగ్రెస్ ప్రభుత్వం 15 నెలల్లో 84 మంది బిడ్డలను కాటికి పంపిందన్నారు. పేదతల్లి తన పిల్లలను చదివించుకునేందుకు ఎలా తపన పడుతుందో అలాంటి బాధ్యతను ప్రభుత్వం తీసుకోవాలని కేసీఆర్ గారు పరితపించారని అన్నారు. ప్రస్తుత ప్రభుత్వం కూడా విద్యపై ఖర్చు చేసే విషయంలో ఈ అంశాలను పరిగణలోకి తీసుకోవాలని సూచించారు. తెలంగాణ ఏర్పడే నాటికి 200 గురుకులాలు ఉంటే తమ ప్రభుత్వం వాటిని వెయ్యికి పెంచిందన్నారు. ఇప్పుడు ఆ గురుకులాలు ఎలా దెబ్బతిన్నాయో అందరికీ తెలుసన్నారు.

రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన విద్యా కమిషన్ రాజకీయ కమిషన్ లా వ్యవహరించడం ఏమిటని ప్రశ్నించారు. ప్రభుత్వం తీరును తప్పు బట్టే విధంగా విద్యా కమిషన్ ఎలా వ్యాఖ్యానిస్తుందని.. గత తొమ్మిదిన్నరేళ్లలో విద్యా వ్యవస్థ నాశనమైందని కమిషన్ ఎలా చెబుతోందని నిలదీశారు. తెలంగాణ బిడ్డల చదువుకు మంచి బాటలు వేయాలని కమిషన్ అనుకుంటే గత 60 సంవత్సరాల చరిత్రను ప్రస్తావించాలన్నారు. నిజాం హయాంలో తెలంగాణలో అక్షరాస్యత కేవలం నాలుగు శాతమేనని.. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో తెలంగాణ ప్రాంతంలో విద్యా వికాసానికి అప్పటి ప్రభుత్వాలు చేసిందేమి లేదన్నారు.

కేసీఆర్ సీఎం అయ్యాకే విద్యావ్యవస్థను మెరుగు పరిచేందుకు బలమైన పునాదులు వేశారన్నారు. వ్యవస్థలో లోపాలుంటే విద్యా కమిషన్ ఎత్తి చూపాలి కానీ ఇలా పొలిటికల్ కమిషన్ లా వ్యాఖ్యలు చేయడం ఏమిటని నిలదీశారు. కమిషన్ ను ఏర్పాటు చేసిన ప్రభుత్వం ఆ సిఫార్సులను ఎంతమాత్రం పరిగణలోకి తీసుకోలేదని బడ్జెట్ ప్రతిపాదనలతో తేలిపోయిందన్నారు. రాష్ట్రంలోని 632 మండలాల్లో రూ.31 వేల కోట్లతో పబ్లిక్, ఫౌండేషన్ స్కూళ్లు ఏర్పాటు చేయాలని కమిషన్ సిఫార్సు చేసిందని, మొదటి ఏడాదిలో వంద మండలాల్లో రూ.5 వేల కోట్లతో ఈ స్కూళ్లు నిర్మించాలని సిఫార్సు చేస్తే ప్రభుత్వం బడ్జెట్ లో రూ.వంద కోట్లు మాత్రమే కేటాయించిందన్నారు.

దీంతోనే కమిషన్ సిఫార్సుల అమలుపై ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధి ఎంతో తేటతెల్లమవుతుందన్నారు. ప్రభుత్వానికి విద్యావ్యవస్థను మెరుగు పరచాలన్న చిత్తశుద్ధి లేనప్పుడు కమిషన్ ఎందుకు ఏర్పాటు చేసిందో చెప్పాలన్నారు. కేసీఆర్ ప్రభుత్వం ప్రభుత్వ స్కూళ్లను మూసేసిందని తప్పుడు ప్రచారం చేశారని.. కానీ 15 నెలల కాంగ్రెస్ ప్రభుత్వంలోనే 1,913 స్కూళ్లను మూసేశారని తెలిపారు.

కేసీఆర్ పాలనలో ప్రభుత్వ స్కూళ్లు మూతపడ్డాయని ప్రచారం చేసే వారి కళ్లు తెరిపించేలా కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్ సాక్షిగా సమాధానం ఇచ్చిందన్నారు. తెలంగాణ ఏర్పడేటప్పుడికి 29,268 ప్రభుత్వ పాఠశాలలు ఉంటే, 2023-24 నాటికి వాటి సంఖ్య 30,022కు పెరిగిందని.. ప్రైవేటు పాఠశాలల సంఖ్య 15,069 నుంచి 12,126కు తగ్గిందని అలాంటప్పుడు బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలను ఎక్కడ మూసివేసిందో చెప్పాలన్నారు. ప్రైవేటు విద్యాసంస్థలతో పోటీ పడేలా ప్రభుత్వ స్కూళ్లను కేసీఆర్ ప్రోత్సహించారని, అందుకే గవర్నమెంట్ స్కూళ్లలో ఎన్ రోల్మెంట్ పెరిగిందన్నారు.

ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో ఫీజు చెల్లించే విధానాన్ని కేసీఆర్ రద్దు చేయడంతోనే అదనపు అడ్మిషన్లు పెరిగాయని, ఉన్నత విద్య అడ్మిషన్లలోనూ దేశ సగటుతో పోల్చితే తెలంగాణను కేసీఆర్ గారు నంబర్ వన్ గా నిలబెట్టారని వివరించారు. రాష్ట్రంలోని నిరుద్యోగులు ఏర్పాటు చేసుకున్న బడ్జెట్ స్కూళ్లను దెబ్బతీసి కార్పొరేట్ విద్యాసంస్థలకు అనుకూలంగా విద్యా కమిషన్ నివేదిక ఉందని ఆక్షేపించారు. ప్రైవేటు స్కూళ్లు, బడ్జెట్ స్కూళ్ల గొంతును నొక్కాలని ప్రభుత్వం ప్రయత్నం చేయడం సరికాదని.. దీంతో లక్షలాది మంది నిరుద్యోగులు రోడ్డున పడే ప్రమాదముందన్నారు.

ఉమ్మడి రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం బకాయి పెట్టిపోయిన రూ.3 వేల కోట్ల ఫీజు రీయింబర్స్ మెంట్ బకాయిలను పేద విద్యార్థుల చదువు కొనసాగించేందుకు బీఆర్ఎస్ ప్రభుత్వం చెల్లించిందన్నారు. అవి కాకుండా తొమ్మిదిన్నరేళ్లలో ఫీజు రీయింబర్స్ మెంట్ కోసం రూ.24 వేల కోట్ల నిధులు ఖర్చు చేశామన్నారు. విద్యార్థులకు ఇచ్చే స్కాలర్‌షిప్ లను రెట్టింపు చేశామన్నారు. దేశంలోనే ఎక్కడలేని విధంగా విదేశాల్లో చదివే విద్యార్థులకు రూ.20 లక్షల చొప్పున స్కాలర్‌షిప్ లు అందజేశామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి రూ.8 వేల కోట్ల ఫీజు రీయింబర్స్ మెంట్ నిధులు విడుదల చేయకుండా బకాయి పెట్టిందన్నారు.

రూ.1.50 లక్షల కోట్ల అప్పులు చేసి బడా కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లించే ఈ ప్రభుత్వానికి పేద పిల్లల బకాయిలు చెల్లించేందుకు ఎందుకు మనసు రావడం లేదని ప్రశ్నించారు. డిగ్రీ కాలేజీల్లో ఫీజులను నియంత్రించేందుకు కేసీఆర్ గారు దోస్త్ అనే వ్యవస్థను తీసుకువచ్చారని.. గ్రామీణ ప్రాంతాల్లోని డిగ్రీ కాలేజీలు దోస్త్ లో చేరితే హైదరాబాద్ లో ఉన్న బడా కాలేజీలు కోర్టుకు వెళ్లి ఫీజు పెంపునకు మినహాయింపులు తెచ్చుకున్నాయని గుర్తు చేశారు.

యూనివర్సిటీల్లో ఖాళీగా ఉన్న1,050 టీచింగ్ పోస్టులను బీఆర్ఎస్ ప్రభుత్వం నోటిఫై చేసిందని కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి 15 నెలలైనా వాటి భర్తీకి ఎందుకు నోటిఫికేషన్ ఇవ్వలేదో చెప్పాలన్నారు. కేంద్ర ప్రభుత్వం మోడల్ స్కూళ్లను ఏర్పాటు చేసి నిధులివ్వలేమని చేతులెత్తేస్తే కేసీఆర్ మొత్తం ఖర్చు భరించి మోడల్ స్కూళ్లను కొనసాగించారని గుర్తు చేశారు. లక్ష కోట్లకు పైగా సెంట్రల్లీ స్పాన్సర్డ్ స్కీం నిధులను రాష్ట్రాలు ఖర్చు చేయలేదని కేంద్రం చెప్తోందని.. అందులో తెలంగాణ విద్యారంగానికి కేటాయించిన నిధులెన్ని.. రాష్ట్ర ప్రభుత్వం ఖర్చు చేయకుండా వెనక్కి పోయిన నిధులెన్నో ప్రజలకు లెక్కలు చెప్పాలన్నారు.

కాంగ్రెస్ ను గెలిపిస్తే 25 వేల పోస్టులతో మెగా డీఎస్సీ వేస్తామని ఇచ్చిన హామీని ఎప్పుడు నిలబెట్టుకుంటారో చెప్పాలన్నారు. కేసీఆర్ ప్రభుత్వం టీచర్ పోస్టులే భర్తీ చేయలేదని తప్పుడు ప్రచారం చేశారని అన్నారు. డీఎస్సీ 2017 ద్వారా 8,792 టీచర్ పోస్టులు భర్తీ చేశామని, గురుకులాల్లో 3 వేల పోస్టులకు పైగా భర్తీ చేశామన్నారు. డిగ్రీ, జూనియర్ లెక్చరర్ పోస్టులు 1,500లకు పైగా భర్తీ చేశామన్నారు. 2023లో 5 వేల పోస్టులతో తాము డీఎస్సీ నోటిఫికేషన్ ఇస్తే కాంగ్రెస్ ప్రభుత్వం దానిని రద్దు చేసి ఇంకో 6 వేల పోస్టులు కలిపి నోటిఫికేషన్ ఇచ్చి చేతులు దులుపుకుందన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వం తమ 15 నెలల పాలనలో విద్యారంగానికి చేసింది శూన్యం అన్నారు. రేవంత్ రెడ్డి సీఎం అయిన కొత్తలో రవీంద్ర భారతిలో నిర్వహించిన ఒక కార్యక్రమంలో గురుకులాలతో విద్యార్థులు, వారి తల్లిదండ్రుల మధ్య సంబంధాలు దెబ్బతింటున్నాయని వ్యాఖ్యానించారని.. ఆ వ్యాఖ్యల అర్థమేంటో అప్పుడు బోధ పడలేదు కానీ గురుకులాలను దెబ్బతీసి కార్పొరేట్ విద్యాసంస్థలకు కొమ్ము కాస్తున్నారనే విషయం తర్వాత తెలిసివచ్చిందన్నారు.

రాష్ట్ర ప్రభుత్వం 58 ఇంటిగ్రేటెడ్ స్కూళ్ల నిర్మాణానికి అనుమతులు ఇస్తే అందులో ఒక్క ఆసిఫాబాద్ మాత్రమే బీఆర్ఎస్ ఎమ్మెల్యే ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజకవర్గమని చెప్పారు. కాంగ్రెస్ ఎమ్మెల్యేలు ఉన్న నియోజకవర్గాలకు మాత్రమే ఇంటిగ్రేటెడ్ స్కూళ్లను మంజూరు చేస్తారా? మిగతా తెలంగాణతో కాంగ్రెస్ ప్రభుత్వానికి సమాధానం లేదా అని నిలదీశారు.

## చెరువు పనుల్లో అలసత్వం వద్దు

● అధికారులకు ఎమ్మెల్యే ప్రత్తిపాటి ఆదేశం

**లింగంగుంట్ల, మహానాడు:** నియోజకవర్గంలోని తాగునీటి చెరువుల నిర్వహణలో ఎలాంటి సమస్యలు లేకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని, చెరువుల చుట్టూ రక్షణ కంచె ఏర్పాటు చేసి, గట్లపై మంచి మొక్కలు పెంచాలని మాజీ మంత్రి, శాసన సభ్యుడు ప్రత్తిపాటి పుల్లారావు సూచించారు. చిలకలూరిపేట మండలం లింగంగుంట్ల గ్రామంలోని మంచినీటి చెరువును, కుప్పగంజి వాగుపై ఉన్న ఎత్తిపోతలపథకాన్ని(లిఫ్ట్) బుధవారం గ్రామస్తులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన ఏమన్నారంటే.. మూడు గ్రామాలకు తాగునీరు అందించే చెరువును జాగ్రత్తగా నిర్వహించండి. చెరువులోని పూడిక తొలగించి చుట్టూ మొక్కలు పెంచండి. చెరువులోని పూడికను వేసవిలోనే తొలగించాలని, ఎలాంటి నాచు, తూటికాడసహా, ఇతర వ్యర్థాలు లేకుండా చూడాలని, చెరువు గట్టుపై మంచి మొక్కలు పెంచాలని పుల్లారావు ఆర్.డబ్ల్యూఎస్, పంచాయతీ అధికారుల్ని ఆదేశించారు.

నాదెండ్ల మండలంలోని తూబాడు గ్రామంలో రూ.21లక్షలతో వేస్తున్న సిమెంట్ రోడ్డు, నిర్మాణంలో ఉన్న డ్రైనేజ్ లను ఎమ్మెల్యే పరిశీలించారు. నాణ్యత ప్రమాణాలు తగ్గకుండా రోడ్డు వేయాలని కాంట్రాక్టర్ కు, అధికారులకు సూచించారు. మెటీరియల్ లో తేడా రాకూడదని, రోడ్డు, డ్రైనేజ్ లు పూర్తయ్యాక నాణ్యతపై గ్రామస్తుల నుంచి ఫిర్యాదులు వచ్చినా బాధ్యులపై చర్యలు తీసుకుంటామని



హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జనసేన ఇన్‌ఛార్జి తోట రాజా రమేష్, టీడీపీ నాయకులు నెల్లూరి సాదాశివరావు, జవ్వాజి మదన్ మోహన్, బండారుపల్లి సత్యనారాయణ, తుబాటి కిషోర్, అధికారులు, గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## 'దర్శి' ప్రజలకు ఓ సేవకురాలునవుతా...

● నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి

**దర్శి, మహానాడు:** దర్శి నియోజకవర్గ ప్రజల సమస్యలు పరిష్కరిస్తూ వారికి ఓ సేవకురాలిగా ఉంటానని నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి అన్నారు. ఈ మేరకు ఆమె బుధవారం ఆర్ అండ్ బి బంగ్లా ఆవరణలో దర్శి మండల సమస్యలపై ప్రజా దర్బార్ నిర్వహించారు. ఈ సందర్భంగా లక్ష్మి మాట్లాడారు. ప్రజలను ప్రభుత్వ కార్యాలయాలు చుట్టూ తిప్పుకోకుండా తక్షణమే పరిష్కారమయ్యే సమస్యలను పరిష్కరించి, ప్రజా ప్రభుత్వంలో ప్రజలకు జవాబుదారీతనంతో అధికార యంత్రాంగం పనిచేయాలని ఆమె కోరారు.

దీర్ఘకాలిక సమస్యల పరిష్కారానికి అధికారులు సమిష్టిగా పనిచేయాలని ఆమె కోరారు. కూటమి ప్రభుత్వం తొమ్మిది నెలల పాలనలో



అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేపడుతోం దన్నారు. రాష్ట్రాభివృద్ధి కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, ఐటీ శాఖ మంత్రి లోకేష్ నిరంతరం శ్రమిస్తున్నారని తెలిపారు.

తక్షణం ప్రజా సమస్యలను పరిష్కరించేందుకు, ప్రజల అవసరాలను తీర్చేందుకు ఈ ప్రజా దర్బార్ అనే ఒక మంచి కార్యక్రమానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టింది... ప్రజా దర్బార్ వల్ల ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందని విశ్వసిస్తున్నట్టు తెలిపారు.

ఈ కార్యక్రమంలో మాజీ శాసన సభ్యుడు నారపుశెట్టి పాపారావు, డిఎస్సీ లక్ష్మీనారాయణ, దర్శి నగర పంచాయతీ ఛైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య, దర్శి ఎమ్మార్వో శ్రావణ్‌కుమార్, ఎంపీడీవో కృష్ణమూర్తి, ఈవోఆర్డీ ఆవుల సుధాకర్, దర్శి మున్సిపల్ కమిషనర్ మహేష్, విద్యుత్ శాఖ అధికారులు ఏడీ క్రిష్ణా రెడ్డి, టౌన్, రూరల్ ఏఈలు టి. చిన్న అంకబాబు, బి. వేణుబాబు, తదితరులు పాల్గొన్నారు.

జనం గుండె చప్పుడు
# మహానాడు
www.mahanaadu.com
09
డిజిటల్ న్యూస్ పేపర్ || గురువారం 27, మార్చి 2025 ||










# తల్లిదండ్రులే స్ఫూర్తి!



- పేదరికం లేని సమాజమే సీఎం లక్ష్యం
- టెక్నాలజీని విధ్వంసానికి వాడకండి
- దేవాన్ష్‌లాగే తక్కువ స్క్రీన్ టైమింగ్ పాటించండి
- సైన్స్ అండ్ టెక్నాలజీలతో భారత్ గ్లోబల్ లీడర్‌గా ఎదగాలి
- అగస్త్య ఇంటర్నేషనల్ ఫౌండేషన్ విద్యార్థులతో నారా భువనేశ్వరి

**కుప్పం, మహానాడు:**

ప్రతి ఒక్కరికి అందుబాటులోకి వస్తున్న టెక్నాలజీని వ్యక్తిత్వ వికాసానికి వాడుకోవాలేగానీ విధ్వంసానికి కాదని నారా భువనేశ్వరి పేర్కొన్నారు. డిజిటల్ యుగంలో టెక్నాలజీని వాడుకోవడం తెలియక కొంతమంది యువత దుర్వినియోగం చేస్తోందని, ఇది వారి భవిష్యత్తును కాలరాస్తోందని ఆమె ఆందోళన వ్యక్తం చేశారు. మొబైల్ ఫోన్లు, గాడ్జెట్లను ఎంతమేరకు వాడుకోవాలో అందరూ తెలుసుకోవాలని అన్నారు. కుప్పంలోని అగస్త్యఇంటర్నేషనల్ ఫౌండేషన్‌ను నారా భువనేశ్వరి సందర్శించారు. విద్యార్థులనుద్దేశించి ఆమె మాట్లాడారు.

దేశ భవిష్యత్తు విద్యార్థుల చేతుల్లోనే ఉందని, అందరూ గొప్పగా చదువుకొని దేశానికి గర్వకారణంగా మారాలని అన్నారు. విద్యార్థులకు చదువే ప్రథమ ప్రాధాన్యం కావాలని, అతిగా ఫోన్ల వాడకం, అధిక సమయం ఆ తెరలు చూడడం విద్యపైన ఉండాల్సిన వారి దృష్టిని మరల్చుతుందని అన్నారు. ఈ విషయంలో విద్యార్థులు జాగ్రత్తలు పాటించాలని, తమ మనవడు దేవాన్ష్ కూడా టెక్నాలజీని ఎంతమేరకు నేర్చుకోవాలో అంత మేరకు మాత్రమే ఫోన్లు, గాడ్జెట్లు వాడతాడని, అధిక సమయం ఫోన్‌ల మీద గడపడం ఉండదని అన్నారు. ఓ తల్లిగా చెబుతున్నానని, టెక్నాలజీని వ్యక్తిత్వ వికాసానికి మాత్రమే వాడుకోవాలని నారా భువనేశ్వరి సూచించారు.

## విద్య, పరిశోధనలకు అధిక ప్రాధాన్యం

విజ్ఞానంతో నడిచే ఆర్థిక వ్యవస్థ ఉండాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎప్పుడూ కోరుకుంటారు. సామాజిక, ఆర్థిక ప్రగతికి విద్య చాలా కీలకమని ఆయన భావిస్తారు. విద్య, పరిశోధనలు దేశ ప్రగతికి కీలకం కాబట్టి తన పాలనలో సైతం విద్యకు అధిక ప్రాధాన్యం ఇచ్చారు. విద్యార్థుల్లో సైంటిఫిక్ టెంపర్ ఎప్పుడూ ఉండాలని చంద్రబాబు కోరుకుంటారు. అందుకనే శాస్త్రీయ అవగాహనను పెంచే సంస్థ అయిన అగస్త్య ఇంటర్నేషనల్ ఫౌండేషన్ కు 1999లో 172 ఎకరాలు కేటాయించారు. దీని కారణంగా ఎటువంటి ఫలితాలు వస్తున్నాయో ఇప్పుడు చూస్తున్నాం. ప్రపంచంలో జనభాలో రెండో స్థానంలో ఉన్న మన దేశం సైన్స్ అండ్ టెక్నాలజీలో 53వ స్థానంలో ఉంది. 2023లో సైన్స్ అండ్ టెక్నాలజీలో పేటేంట్లు పొందడంతో భారత్ ఆరో స్థానంలో ఉంది. త్వరలోనే మన దేశం గ్లోబల్ లీడర్ గా ఎదగాలి. సైన్స్ రంగంలో పరిశోధనలకు ఎక్కువ నిధులు కేటాయించాలి. సైంటిఫిక్ టెంపర్ ను విద్యార్థుల్లో



పెంచడం కోసం తన మద్దతు పూర్తిస్థాయిలో ఉంటుంది.

## నిత్యం ప్రజా సేవలోనే...

ముఖ్యమంత్రి చంద్రబాబుకి ప్రజలే కుటుంబ సభ్యులు. ఆయన నిత్యం ప్రజల గురించే ఆలోచిస్తారు. ఏపీని నెంబర్ వన్ స్టేట్ చేయాలని, పేదరికం లేని సమాజం స్థాపించాలని ఆయన అనునిత్యం తపిస్తారు. స్వర్ణాంధ్ర – విజన్ 2047 లక్ష్యంగా ఆయన పనిచేస్తున్నారు. చంద్రబాబు క్రమశిక్షణ కలిగిన వ్యక్తి . ఒక్కోసారి ఆయన రాత్రి 12 గంటల వరకూ పనిచేస్తారు. అయినా ఉదయం నాలుగు గంటలకే నిద్రలేచి యోగా చేస్తారు. నాకు చిన్న వయసులోనే వివాహమైంది. రాజకీయాల గురించి అప్పట్లో నాకు తెలీదు. నేను హెరిటేజ్ వ్యవహారాలు, ఎన్టీఆర్ ట్రస్ట్ ద్వారా సేవా కార్యక్రమాలు చూసుకునేదాన్ని. చల్లపల్లిలోని ఎన్టీఆర్ మోడల్ స్కూల్ లో చదువుతున్న విద్యార్థులు క్రమశిక్షణకు మారుపేరుగా నిలిచారు. వారిని చూస్తే నాకు గర్వంగా అనిపిస్తుంది. యువత బాగా చదువుకోవాలి. ఉన్నతమైన లక్ష్యాలు పెట్టుకుని వాటిని సాధించాలి. టెక్నాలజీ మీద అవగాహన పెంచుకోవాలి. యువత క్రమశిక్షణతో మెలుగుతూ చదువుపై దృష్టి పెడితే అద్భుత ఫలితాలు సాధించవచ్చు.

## తల్లిదండ్రులే నాకు స్ఫూర్తి

నా తల్లిదండ్రులే నాకు స్ఫూర్తి. మా నాన్నగారు ఎంతో కష్టపడి పైకి వచ్చారు. చిన్న వయసులో ఇంటింటికీ వెళ్లి పాలు అమ్మేవారు. ఆ తర్వాత స్కూల్ కి వెళ్లి చదువుకునే వారు. కుటుంబం కోసం ఆయన పడిన కష్టం మేము కళ్లారా చూశాం. షూటింగులతో బిజీగా ఉండటం వల్ల మేము ఆయన్ని చాలా రోజులు చూసేవాళ్లం కాదు. మేము నిద్రపోయినప్పుడు వచ్చేవాళ్లు... లేచేప్పటికి వెళ్లిపోయేవాళ్లు. మా తల్లిదండ్రులు మమ్మల్ని చాలా పద్ధతిగా పెంచారు. ఇంటికి వచ్చే అతిథులను ఎలా గౌరవించాలో మా అమ్మగారు మా అందరికీ చెప్పేవారని నారా భువనేశ్వరి అన్నారు. అగస్త్య ఇంటర్నేషనల్ ఫౌండేషన్ లో విద్యార్థులు, ఉపాధ్యాయులతో కలిసి నారా భువనేశ్వరి భోజనం చేశారు.













మొదటి రోజు కుప్పం పర్యటనలో భాగంగా గుడిపల్లి మండలం, గుడి చేబంబగిరి గ్రామంలో మహిళలతో నారా భువనేశ్వరి సమావేశమయ్యారు. మహిళల నుంచి వినతులు స్వీకరించారు. సమస్యలు పరిష్కస్తామని హామీ ఇచ్చారు. అనంతరం మహిళలతో కలిసి నారా భువనేశ్వరి కోలాటం ఆడారు.



జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ ‖ గురువారం 27, మార్చి 2025 ‖



## పుట్టపర్తిలో ఘనంగా ఇఫ్తార్ వేడుకలు



**పుట్టపర్తి:** ముస్లింల పవిత్ర పండగైన రంజాన్ వేడుకల సందర్భంగా ముస్లిం మైనార్టీలకు రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో ఇఫ్తార్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. బుధవారం సాయంత్రం పుట్టపర్తి మున్సిపాలిటీ పరిధిలోని ఎనులపల్లి గణేష్ సర్కిల్లోని డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం షాదీ మహల్ లో ప్రభుత్వం తరపున ఇచ్చారు వేడుకలను ఘనంగా నిర్వహించారు. సాయంత్రం ముస్లిం సోదరులు ఉపాస దీక్షను అక్కడే వినిపింపజేసి ఇఫ్తార్ వేడుకల్లో పాల్గొన్నారు.

ఈ సందర్భంగా పుట్టపర్తి శాసనసభ్యుల పల్లె సింధూర రెడ్డి జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్ మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డిలు మాట్లాడుతూ... ముస్లింలకు అత్యంత పవిత్రమైన రంజాన్ పర్వదినాన ప్రభుత్వం తరపున ఇఫ్తార్ వేడుకల్లో పాల్గొనడం తమ అదృష్టమన్నారు.



గ్రీవెన్స్ డే సందర్భంగా పార్టీ ఆఫీసు నందు ప్రజలతో మమేకమై అర్జీలు తీసుకొంట్టున్న పెడన నియోజక వర్గ ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్



అసెంబ్లీ కమిటీని హాల్‌లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో CISCO బృందం సమావేశం. స్కిల్ యూనివర్సిటీలో నైపుణ్య శిక్షణ అందించేందుకు ప్రభుత్వంతో ఎంవోయూ కుదుర్చుకున్న CISCO, TASK. పాల్గొన్న మంత్రి శ్రీధర్ బాబు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, ఉన్నతాధికారులు.



అసెంబ్లీ కమిటీ హాల్‌లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో ప్రీమియర్ ఆఫ్ సౌత్ ఆస్ట్రేలియా పీటర్ మాలినాస్కస్ ఎంపీ బృందం మర్యాదపూర్వక భేటీ. హాజరైన మంత్రి శ్రీధర్ బాబు, ఆస్ట్రేలియా హై కమిషనర్ టు ఇండియా ఫిలిప్ గ్రీన్ OAM, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, ఉన్నతాధికారులు, ఆస్ట్రేలియా ప్రతినిధి బృందం.



**అమరావతి:** కొత్తగా నియమించిన ఐదు అసెంబ్లీ కమిటీలతో స్పీకర్ అయ్యన్నపాత్రుడు, డిప్యూటీ స్పీకర్ రఘురామరాజు భేటీ



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన శాతవాహన యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ ఉమేష్ కుమార్

# ‘అమృత్ 2.0’ నిధులతో గుడివాడ రూపురేఖలు మారుస్తా!

- ఎమ్మెల్యే రాము

**గుడివాడ, మహానాడు:** పట్టణంలోని పేద, అల్పాదాయ వర్గాలు నివసించే ప్రాంతాల్లో మౌలిక వసతులు కల్పించేందుకు రూ.86 కోట్లతో ప్రతిపాదనలు సిద్ధం చేసినట్టు ఎమ్మెల్యే వెనిగండ్ల రాము వెల్లడించారు. రాజేంద్రనగర్ లోని స్వగృహంలో పబ్లిక్ హెల్త్, మున్సిపల్ అధికారులతో ఎమ్మెల్యే బుధవారం సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు అధికారులు రూ.22.50 కోట్లతో మంచినీటి పంపిణీ నిర్వహణకు, పైప్లైన్లు, నూతన ట్యాంకుల నిర్మాణ ప్రతిపాదనలు, రూ.10.90 కోట్లతో కనీస వసతుల కల్పనకు, రూ.52.74 కోట్లతో పట్టణంలోని పెద్ద వీధి, కొత్తపేట, ముబారక్ సెంటర్, కొత్తపేట, బైపాస్ రోడ్డు, గుడ్ మాన్ పేట తదితర 13 కిలోమీటర్ల పరిధిలోనీ ప్రాంతాల్లో డ్రైనేజీ వ్యవస్థ మెరుగు ప్రతిపాదనలు చేసినట్టు తెలిపారు. సీనరైజ్ మురుగు నీటి శుద్ధి ట్యాంక్ నిర్మాణానికి పైలెట్ ప్రాజెక్టుగా రూపొందించిన అంచనాల ప్రతిపాదనలను.... గుడివాడ పట్టణ శాటిలైట్ మ్యాప్ నమూనా ద్వారా ఎమ్మెల్యే రాముకు వివరించారు.

పట్టణ పరిధిలో జరుగునున్న అభివృద్ధి పనులు వివరాలు, వాటి నిర్మాణం వల్ల ప్రజలకు కలిగే ప్రయోజనాల వివరాలను ఎమ్మెల్యే రాము అధికారులను అడిగి తెలుసుకున్నారు. అభివృద్ధి పనులకు సీఐఎస్‌టీ కన్సల్టెన్సీ సంస్థ రూపొందించిన డీపీఆర్ ను ఎమ్మెల్యే రాము పరిశీలించారు.

అనంతరం ఎమ్మెల్యే రాము మీడియాతో మాట్లాడుతూ గుడివాడ రూపురేఖలు మార్చేందుకు ముమ్మరంగా ప్రయత్నిస్తున్నట్టు చెప్పారు.



అధికారులు రూపొందించిన అంచనాల నిధులు సాధించేందుకు మున్సిపల్ మంత్రి నారాయణ, సంబంధిత శాఖల ఉన్నత అధికారులను కలుస్తానన్నారు. సీఎం చంద్రబాబు సహకారంతో... ఎంపీ వల్లభనేని బాలసౌరీతో కలిసి అమృత 2.0నుండి నిధులు మంజూరు చేయించుకుంటామని తెలిపారు.

ఈ సమావేశంలో పబ్లిక్ హెల్త్ ఈఈ స్వామి నాయుడు, డీఈ పాండురంగ, మున్సిపల్ ఎం.ఈ ఏ ఎస్ ఎన్ ప్రసాద్, సీఐఎస్‌టీ కన్సల్టెన్సీ డైరెక్టర్ శాస్త్రి, పబ్లిక్ హెల్త్, మున్సిపల్ ఏఈలు, కన్సల్టెన్సీ ప్రతినిధులు పాల్గొన్నారు.

# దేశంలో క్రైస్తవులకు రక్షణ కరువు

- పాస్టర్ ప్రవీణ్ పగడాల, అడ్వకేట్ ఇజ్రాయల్ మరణం బాధాకరం
- వీరి హత్యలపై నిష్పాక్షంగా విచారణ జరగాలి
- కావాలనే తెలంగాణలో క్రైస్తవుల మీద వివక్ష చూపుతున్నారు
- నానాటికి పెరుగుతున్న క్రైస్తవుల హత్యలు ఆందోళనకరం
- తెలంగాణ ఫుడ్స్ మాజీ చైర్మన్ మేడే రాజీవ్ సాగర్

**హైదరాబాద్,మహానాడు:** తెలుగు రాష్ట్రాల్లో క్రైస్తవ మత పెద్దలు పాస్టర్ ప్రవీణ్ పగడాల, దళిత క్రైస్తవ అడ్వకేట్ ఇజ్రాయల్ హత్యలపై కావాలనే ప్రభుత్వాలు కాలయాపన చేస్తున్నాయని తెలంగాణ ఫుడ్స్ మాజీ చైర్మన్ మేడే రాజీవ్ సాగర్ మండిపడ్డారు. తెలుగు రాష్ట్రాల్లో మైనార్టీ నేతలు అడ్వకేట్ ఇజ్రాయిల్, పాస్టర్ ప్రవీణ్ పగడాల హత్యల పట్ల రాష్ట్ర ప్రభుత్వాల నిర్లక్ష్య వైఖరిని నిరసిస్తూ సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో మీడియా సమావేశాన్ని ఏర్పాటు చేశారు.

ఈ సందర్భంగా మేడే రాజీవ్ సాగర్ మాట్లాడుతూ.. పాస్టర్ ప్రవీణ్ పగడాల మరణాన్ని ఏపీలోని ఎన్డీఏ ప్రభుత్వం రోడ్డు ప్రమాదంగా చిత్రీకరించే ప్రయత్నం చేస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రవీణ్ ఒంటి మీద ఎక్కడ యాక్సిడెంట్ గాయాలు కాకుండా ఎవరో హింసించిన విధంగా గాయాలు ఉన్నాయని అయిన కావాలనే అక్కడి ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిం స్తుందన్నారు.

ఉదయం ఘటన జరిగితే రాత్రి 8.30 వరకు ఎఫ్ఐఆర్ నమోదు చేయలేదని వివరించారు. అక్కడి ఎన్డీఏ కూటమి ఎవరీ సంతోషం కోసం క్రైస్తవుల హత్యలను ప్రోత్సాహిస్తున్నారని తెలిపారు. నిష్పాక్షపాతంగా రాజకీయ ఒత్తిడి లేకుండా విచాణ జరగాలని లేదంటే ఏదైనా దర్యాప్తు సంస్థకు ఈ కేసును అప్పగించాలని డిమాండ్ చేశారు. అలాగే దళిత క్రైస్తవుడు అడ్వకేట్ ఇజ్రాయల్ హత్య గావించబడడం బాధాకరమన్నారు. తెలంగాణలో దళిత క్రైస్తవ న్యామవాదికే రక్షణ లేకపోతే సామాన్యుల పరిస్థితి ఏంటని ప్రశ్నించారు. ఇజ్రాయల్ హత్యకు గురైతేనిందితుడి ఇంటి దగ్గర బందోబస్తు పెట్టిన రాష్ట్ర సర్కార్ ఇజ్రాయల్ కుటుంబాన్ని మాత్రం పట్టించుకోకపోవడం శోచనీయమన్నారు.

రెండు నెలల కాలంలో 120 మంది క్రైస్తవులు చనిపోయారని తెలిపారు. అలాగే ఏపీలో 37 మంది, తెలంగాణలో 25 మంది హత్యకు గురైయ్యారని వివరించారు. ఈ గణాంకాలు చూస్తుంటే దేశంలో క్రైస్తవులకు రక్షణ ఉందా అనే ప్రశ్న ఉత్పన్నమవు తుందన్నారు. కాబట్టి ఖచ్చితంగా క్రైస్తవ సమాజం ఆలోచన చేయాలని క్రైస్తవులు ఐక్యంగా ఉండి ప్రజల్లో మమేకమైన క్రైస్తవ నాయకులకు అండగా ఉండాలని స్పష్టం చేశారు.

తెలంగాణలో క్రైస్తవుల పట్ల వివక్ష కొనసాగుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. మంత్రివర్గంలో క్రైస్తవులకు చోటు లేదని అలాగే కనీసం చట్టసభల్లో కూడా క్రైస్తవులకు ప్రాతినిధ్యం




ఇవ్వడం లేదని తెలిపారు. తెలంగాణలో క్రైస్తవులకు సంబంధించి ఉన్న ఒకేఒక ఆంగ్లో ఇండియన్ ఎమ్మెల్యే పదవి రద్దుకు ఇప్పటీ సీఎం రేవంత్ రెడ్డి కారణమన్నారు. ఆంగ్లో ఇండియన్ పదవిని రద్దుచేయాలని కేంద్ర ప్రభుత్వానికి పీసీసీ చీఫ్ గా, ఎంపీగా పలుమార్లు ఫిర్యాదు చేసి బీజేపీ ప్రభుత్వంతో తనకు ఉన్న చనువుతో రద్దు చేయించాడని మండిపడ్డారు. దాని తరువాత తెలంగాణలో క్రైస్తవులకు ప్రాతినిధ్యం కరువైందన్నారు.కులగణనలో సైతం క్రైస్తవ జనాభా చూపించలేదు. అసలు కాంగ్రెస్ పార్టీ కావాలనే క్రైస్తవుల జనాభాను దాచిపెడుతుంది. జనాభా ప్రకారం ఎక్కడ క్రిస్టియన్లు రిజర్వేషన్లు రాజకీయ పదవులు అడుగుతారనే భయంతో బీజేపీతో కలిసి కాంగ్రెస్ ప్రభుత్వం కులగణన లెక్కలు చెప్పలేదన్నారు.

మీడియా సమావేశంలో ప్రొఫెసర్ గాలి వినోద్ కుమార్, క్రిస్టియన్ జెఏసీ చైర్మన్ సాల్మోన్ రాజ్, రిటైర్డ్ జడ్జి రాజ్ కుమార్, లీగల్ రైట్ ఆక్టివిస్ట్ జిమ్మీ కిరణ్, క్రిస్టియన్ జెఏసీ ఉపాధ్యక్షులు జి .విద్యా సాగర్, జెఏసీ ట్రెజరరీ కెజె కెన్నెడీ, రోమన్ క్యాథలిక్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి లియో లూయిస్, సీనియర్ హైకోర్టు న్యాయవాది ఎన్ పీ రాజు, దళిత క్రైస్తవ ఐక్య వేదిక నాయకులు మోసెస్, సనత్ నగర్ సీఎస్ఐ నాయకులు ప్రణయ్ కుమార్, ఎంబీ చర్చి కౌన్సిల్ మెంబర్ మోజెస్, జెఏసీ సెక్రెటరీ డి రాజేష్ లతో పాటు పలువురు క్రిస్టియన్ నాయకులు పాల్గొన్నారు.

## ఐసీఎంఆర్ నిపుణులతో తిరువూరు కిడ్నీ వ్యాధులపై అధ్యయనం

- ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మీ షా



**అమరావతి, మహానాడు:** తిరువూరు నియోజకవర్గంలో కిడ్నీ వ్యాధులు ప్రబలడానికి గల కారణాలపై జోద్ పూర్‌లోని ఐసీఎంఆర్ నిపుణులతో అధ్యయనం చేయించాలని సంకల్పించామని ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మీ షా తెలిపారు. ఇప్పటికే ఈ ప్రాంతంలో జిల్లా స్థాయిలో నిపుణులతో అధ్యయనం చేయించామని అయితే అక్కడ ఈ వ్యాధులకు కారణం నీటి సమస్య కాదని ఇంకేదో కారణాలున్నాయనే అభిప్రాయాన్ని వారు వ్యక్తం చేశారని తెలిపారు. దీంతో ఐసీఎంఆర్ నిపుణులతో అధ్యయనం చేయించాలని సంకల్పించామన్నారు. సచివాలయంలో జరిగిన కలెక్టర్ల సదస్సులో ఆయన ఆ జిల్లాకు సంబంధించిన ప్రగతిపై ప్రజంటేషన్ ఇచ్చారు.

రాబోయే వర్షా కాలంలోపు బుడమేరు వరద మళ్లింపు కాలువలకు పడిన గండ్లు పూడ్చి వేత కార్యక్రమం చేపట్టనున్నామన్నారు. మున్నేరు వాగు గండ్లు మరమ్మతులు చేస్తున్నామన్నారు. జిల్లాలో విజయవాడ ఆటోనగర్ ఆటోమొబైల్ రంగానికి అత్యంత కీలకమైందని, అక్కడ మెకానిక్‌ల కొరత ఎక్కువగా ఉందన్నారు. దాదాపు లక్ష మంది మెకానిక్‌లు ఆటోనగర్లో అవసరమని ఈ డిమాండుకు తగ్గ చర్యలు తీసుకోనున్నామని చెప్పారు. జిల్లాలో తలసరి ఆదాయం రూ.4.17 లక్షలు సాధన లక్ష్యంగా పనిచేస్తున్నామని తెలిపారు.



కడప నియోజకవర్గం మసాపేట లబ్ధిదారుకు రూ.8,1000 సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేసిన రాష్ట్ర ప్రభుత్వ విప్, కడప ఎమ్మెల్యే రెడ్డప్పగారి మాధవి.

## రాబోయే ఖరీఫ్‌కు చివరి ఎకరా వరకు నీరు అందించాలి

- ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు

**అమర్తలూరు, మహానాడు:** అమర్తలూరు మండలం కూచిపూడి లాకులు వద్ద బుధవారం ఇరిగేషన్, డ్రైనేజీ అధికారులు, డిస్ట్రిబ్యూటరీ కమిటీ రైతులతో ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే ఖరీఫ్ సీజన్ కు చివరి ఎకరా వరకు నీరు అందించే ఏర్పాట్లు చేయాలని, దానికి సంబంధించి కాలువల మీద ఏదైనా పనులు ఉంటే



కనుక ఎస్టిమేషన్స్ వేసి వెంటనే పంపించాలని ఆదేశించారు. ఈ సమ్మర్ సీజన్ అయిపోయే సరికి పనులు మొత్తం పూర్తికావాలన్నారు. రైతు సోదరుల నుంచి వచ్చిన వినతులను స్వీకరించి అధికారులతో మాట్లాడి ఆ పనులు కూడా పూర్తయ్యే విధంగా చేయాలని ఆదేశించారు.

## పాస్టర్ ప్రవీణ్ పగడాల మృతిపై సమగ్ర విచారణకు ఆదేశించిన హోంమంత్రి అనిత




**విజయవాడ:** పాస్టర్ ప్రవీణ్ కుమార్ పగడాల ప్రమాదావశాత్తు మృతి చెందలేదని, అనుమానాస్పదంగా చనిపోయారంటూ ఆందోళన జరుగుతున్న నేపథ్యంలో హోంమంత్రి అనిత సమగ్ర దర్యాప్తుకు ఆదేశించారు. తూర్పు గోదావరి జిల్లా రాజమహేంద్రవరం శివారు కొంతమూరు వద్ద పాస్టర్ ప్రవీణ్ కుమార్ పగడాల మృతిపై వస్తున్న ఆరోపణలపట్ల హోంమంత్రి అనిత స్పందించారు. తూర్పు గోదావరి జిల్లా ఎస్పీ డి.నరసింహకిశోర్ ఫోన్ చేసి జరిగిన ఘటనపై గల కారణా లను ఆమె ఆరాతీశారు. పాస్టర్ ప్రవీణ్ ప్రమాదం జరిగిన సమీపంలోని సీసీ టీవీ ఫుటేజీలు క్షుణ్ణంగా పరిశీలించాలని హోంమంత్రి ఆదేశించారు. క్రైస్తవసంఘాలు కోరిన మేరకు పోస్టుమార్టం వీడియో రికార్డింగ్‌కు కూడా అంగీకరించినట్లు ఎస్పీ నరసింహకిశోర్ హోంమంత్రికి వివరించారు.



కడప నియోజకవర్గ ప్రజల సమస్యల పరిష్కార నిమిత్తం ప్రజాదర్బార్ నిర్వహిస్తూ ప్రజల నుండి విన్నతులు స్వీకరించి అత్యవసరమైన వాటిని వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులకు సిఫార్సు చేయడం జరుగుతుంది. ఈ క్రమంలోనే ఈ రోజు రాష్ట్ర ప్రభుత్వ విప్ మరియు కడప ఎమ్మెల్యే రెడ్డప్పగారి మాధవి, టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు & జిల్లా అధ్యక్షులు రెడ్డెప్పగారి శ్రీనివాసరెడ్డితో కలిసి ప్రజల దర్బార్ నిర్వహించడం జరిగింది.





## బడుగులకు టీడీపీ గొడుగు

- ఎమ్మెల్సీ బీద రవిచంద్ర

**నెల్లూరు:** రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి ఆధ్వర్యంలో రూరల్ ఎమ్మెల్యే కార్యాలయంలో రెండవసారి శాసనమండలి సభ్యులుగా ఎన్నికైన బీదకి అభినందన సభ జరిగింది.

ఈ సందర్భంగా ఎమ్మెల్సీ బీద రవిచంద్ర ఏమన్నారంటే.. కష్టపడే కార్యకర్తలకు టీడీపీలో మాత్రమే గుర్తింపు ఉంటుంది. నాలాంటి ఎంతోమంది సామాన్యులను చట్టసభలకు పంపిన ఘనత టీడీపీదే. మనది బడుగుల పార్టీ. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు పార్టీ కోసం పోరాడిన ప్రతి కార్యకర్తకు న్యాయం జరుగుతుంది. ఇందులో ఎవరికీ అనుమానాలు అవసరం లేదు. నాకు ఎమ్మెల్సీ పదవి దక్కిందంటే అది మీ అందరికీ దక్కినట్లే. ఇది పదవి కాదు. బాధ్యతగా భావిస్తా. నెల్లూరులో పార్టీని తిరుగులేని శక్తిగా మార్చేందుకు నా శక్తిమేరకు కృషి చేస్తా.

శ్రీధర్ అన్నతో నాకు 35 ఏళ్ళ అనుబంధం. కార్యకర్తలకు ఒక భరోసా ఇచ్చేదాంట్లో రాష్ట్రంలోనే నెల్లూరు రూరల్ మొదటి స్థానంలో ఉంది. ఒకేరోజు 105 శంకుస్థాపనలు ప్రజలచేత చేయించడం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు చాలా సంతోషించారు. పొట్టేపాళెం, ములుముడి కలుజులపై వంతెనల నిర్మాణానికి బాధ్యత తీసుకుంటా





## ఇఫ్తార్ విందులో ముగ్గురు ప్రముఖులు

**సికింద్రాబాద్:** ఇఫ్తార్‌విందులో ముగ్గురు ప్రముఖులు కలిసిన వైనమిది. నల్లగుట్ట మసీద్ లైన్‌లో బుధవారం సాయంత్రం ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో సికింద్రాబాద్ శాసనసభ్యులు, మాజీ డిప్యూటీ స్పీకర్ తీగుల్ల పద్మారావు గౌడ్ పాల్గొన్నారు. మాజీ మంత్రి, సనత్ నగర్ శాసనసభ్యులు తలసాని శ్రీనివాస్ యాదవ్, మహమూద్ అలీతో కలిసి ఈ కార్యక్రమంలో పాల్గొన్న పద్మారావు గౌడ్ ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇఫ్తార్ విందులు మత సమగ్రతకు ప్రతీకగా నిలుస్తాయని తెలిపారు. స్థానిక మైనారిటీ ప్రముఖులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



11

జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || గురువారం 27, మార్చి 2025



## మోహన్‌లాల్ వల్లే ఇలాంటి ప్రచారం

ఎన్టీఆర్ సీక్వెల్ చేయబోతున్న సినిమా ఏదైనా ఉందంటే అది దేవర2. ఈ విషయం అందరికీ తెలిసిందే. ఇప్పుడు జనతాగ్యారేజ్2 సీక్వెల్ గురించి అందరూ మాట్లాడుకుంటున్నారు. అయితే ఈ రెండు సినిమాలు కూడా కొరటాల శివనే దర్శకత్వం వహించడం విశేషం. అయితే జనతా గ్యారేజీ సినిమా సీక్వెల్ తీద్దామని ఎప్పుడూ అనుకోలేదు. తారక్ ఫ్యాన్స్ మాత్రం ఈ సినిమా సీక్వెల్ కావాలని కోరుకుంటున్నారు. అయితే అది ఓపెన్ ఎండ్ మూవీ. ఇప్పుడీ చర్చ మరోసారి మొదలవ్వడానికి కారణం మోహన్‌లాల్.

జనతాగ్యారేజ్ చిత్రం మోహన్‌లాల్‌కి టాలీవుడ్‌లో మరోమైలు రాయి చిత్రం అయింది. ఈ చిత్రం తరువాతే మోహన్‌లాల్‌లో టాలీవుడ్‌లో మరింత క్రేజ్ పెరిగింది. అలాంటి సినిమా తీస్తే సీక్వెల్ చేయడానికి రెఢీ అన్నట్లు ఆయన ఆసక్తిక వ్యాఖ్యలు చేశారు. అయితే ఈ సీక్వెల్స్‌పై మాత్రం ఎన్టీఆర్ నుంచి మాత్రం ఎలాంటి రియాక్షన్ రావడం లేదు. మరి ఎప్పుడు రియాక్ట్ అవుతాడో చూడాలి.



## రెట్టింపు వినోదంగా 'మ్యాడ్ స్క్వేర్' ట్రైలర్

తెలుగు ప్రేక్షకులు ఎంతగానో ఎదురుచూస్తున్న చిత్రం 'మ్యాడ్ స్క్వేర్'. బ్లాక్ బస్టర్ చిత్రం 'మ్యాడ్'కి సీక్వెల్ గా వస్తున్న 'మ్యాడ్ స్క్వేర్'పై ప్రకటనతోనే భారీ అంచనాలు ఏర్పడ్డాయి. ప్రచార చిత్రాలు, పాటలు విశేషంగా ఆకట్టుకొని సినిమాపై అంచనాలను రెట్టింపు చేశాయి. ముఖ్యంగా టీజర్, అందులోని సంభాషణలు సామాజిక మాధ్యమాల్లో వైరల్ గా మారాయి. ఇక ఇప్పుడు 'మ్యాడ్ స్క్వేర్'పై అంచనాలను మరో స్థాయికి తీసుకెళ్లేలా ఈ చిత్ర ట్రైలర్ విడుదలైంది. హైదరాబాద్ లోని ఏఎంబీ మాల్ లో 'మ్యాడ్ స్క్వేర్' ట్రైలర్ ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. సినీ అభిమానుల సమక్షంలో ట్రైలర్ ను విడుదల చేశారు. ప్రేక్షకుల అంచనాలకు ఏమాత్రం తగ్గకుండా ట్రైలర్ నవ్వులు పూయించింది. మొదటి భాగంతో పోలిస్తే రెట్టింపు వినోదాన్ని మ్యాడ్ స్క్వేర్ లో చూడబోతున్నామని ట్రైలర్ తో మరోసారి రుజువైంది. ట్రైలర్ ను గమనిస్తే, మ్యాడ్ విజయానికి కారణమైన ప్రత్యేక శైలి హాస్యం, ప్రధాన పాత్రల అల్లరిని మ్యాడ్ స్క్వేర్ లో కూడా చూడబోతున్నామని అర్థమవుతోంది. హాస్యాస్పదమైన సంభాషణలు మరియు విచిత్రమైన పరిస్థితులతో మ్యాడ్ స్క్వేర్ వినోదాన్ని తదుపరి స్థాయికి తీసుకెళ్తుంది. అలాగే తమన్ అద్భుతమైన నేపథ్య సంగీతం ట్రైలర్ కు ప్రధాన బలాలలో ఒకటిగా నిలిచింది. విడుదలైన నిమిషాల్లోనే ఈ ట్రైలర్ సామాజిక మాధ్యమాల్లో వైరల్ గా మారింది. నిర్మాత సూర్యదేవర నాగ వంశీ మాట్లాడుతూ, "సినిమా చాలా బాగా వచ్చింది. ప్రేక్షకులు మనస్ఫూర్తిగా నవ్వుకుంటారు. టికెట్ కొని థియేటర్ కి వచ్చిన ప్రతి ఒక్కరూ తాము పెట్టిన ప్రతి రూపాయికి న్యాయం జరిగిందని భావిస్తారు" అన్నారు.



## గ్రాండ్‌గా కోర్ట్ సక్సెస్ సెలబ్రేషన్

నేచురల్ స్టార్ నాని వాల్ పోస్టర్ సినిమా ప్రెజెంట్స్ లేటెస్ట్ బ్లాక్ బస్టర్ మూవీ 'కోర్ట్'- స్టేట్ వర్సెస్ ఎ నోబడీ'. ప్రియదర్శి ప్రధాన పాత్రలో నటించిన ఈ చిత్రాన్ని రామ్ జగదీష్ దర్శకత్వం వహించారు. ప్రశాంతి తిపిర్నేని నిర్మించారు. దీప్తి గంటా సహ నిర్మాతగా వ్యవహరించారు. మార్చి 14న ప్రపంచ వ్యాప్తంగా థియేటర్లలో విడుదలైన ఈ చిత్రం అద్భుతమైన రెస్పాన్స్, హౌస్ ఫుల్ కలెక్షన్స్ తో యునానిమస్ బ్లాక్ బస్టర్ హిట్ గా నిలిచింది. పది రోజుల్లో ప్రపంచవ్యాప్తంగా 50 కోట్లు గ్రాస్ కలెక్ట్ చేసింది. ఈ నేపథ్యంలో టీం సెలబ్రేషన్ సక్సెస్ సెలబ్రేషన్స్ నిర్వహించింది. నేచురల్ స్టార్ నాని చిత్ర యూనిట్ కి షీల్డ్స్ బహుకరించి యూనిట్ అభినందించారు. చిత్ర యూనిట్ అంతా పాల్గొన్న ఈ వేడుక గ్రాండ్‌గా జరిగింది. ప్రస్తుతం కోర్ట్ సినిమా అన్ని చోట్ల సక్సెస్ ఫుల్‌గా రన్ అవుతోంది.

## 100కోట్ల జాబితాలో రష్మిక



అతి తక్కువకాలంలో దేశ వ్యాప్తంగా పేరు తెచ్చుకున్న బ్యూటీ రష్మిక మందన్న. ఈ బ్యూటీ ప్రస్తుతం ఒక్కో సినిమాకు తీసుకునే రెమ్యూనరేషన్ 4 కోట్ల నుంచి 8 కోట్ల రూపాయలు. అయితే ఈమె నికర ఆస్తుల విలువ ఎంతంటే అక్షరాల 66కోట్లు. సౌత్‌లో ఒకరకంగానూ, నార్త్‌లో ఒకరకంగానూ రెమ్యూనరేషన్ ఛార్జ్ చేస్తోంది ఈ భామ. ఛావాతో మరో సక్సెస్‌ను తన ఖాతాలో వేసుకున్న ఈ బ్యూటీ, ఇక సికిందర్ రిజల్ట్ కోసం వెయిటింగ్. సల్మాన్‌తో కలిసి నటించిన ఆ చిత్రం కూడా హిట్టయితే రాబోయే రోజుల్లో రష్మిక ఆస్తుల విలువ 100 కోట్ల రూపాయలకు చేరుతుందని అంచనా.

కేవలం సినిమాలకు మాత్రమే పరిమితం కాకుండా ఎన్నో వాణిజ్య ప్రకటనల్లో కూడా నటిస్తూ రెండు చేతులా సంపాదిస్తోంది రష్మిక. ముంబయిలో సొంత ఫ్లాట్ ఉంది. అంతేకాక హైదరాబాద్ర, బెంగుళూరు, గోవా, కూర్గ్‌లో కూడా ఆమెకు స్థిరాస్తులున్నాయి. ఓ వైపు పెట్టుబడులు పెడుతూనే మరోవైపు లగ్జరీకి కూడా ఇంపారెట్స్ ఇస్తోంది.

## ఏప్రిల్ 11న 'సోదరా'

వైవిధ్యమైన సినిమాలు, ప్రేక్షకులను ఎంటర్‌టైన్ చేసే సినిమాల్లో నటిస్తూ హీరోగా తనకంటూ ప్రేక్షకుల్లో ఓ ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్న కథానాయకుడు సంపూర్ణేష్ బాబు.. ఈ సారి అన్నదమ్ముల అనుబంధం నేపథ్యంలో, అన్నదమ్ముల అనుబంధాన్ని ఆవిష్కరిస్తున్న 'సోదరా' సినిమాతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నాడు. ఈ చిత్రంలో సంపూర్ణేష్ బాబుతో పాటు సంజోష్ కూడా ముఖ్యపాత్రలో నటిస్తున్నాడు. సంపూర్ణేష్ బాబు, సంజోష్, ప్రాచీబంసాల్, ఆరతి గుప్తా హీరో, హీరోయిన్లుగా నటిస్తున్న చిత్రం 'సోదరా'. చిత్రీకరణ పూర్తి చేసుకుని, నిర్మాణానంతర పనులను శరవేగంగా జరుపు కుంటోన్న ఈ చిత్రం ఏప్రిల్ 11న ఈ వేసవిలో ప్రేక్షకులను ఎంటర్‌టైన్‌చేయడానికి థియేటర్స్‌ల్లో విడుదల కాబోతుంది. మన్ మోహన్ మేనంపల్లి దర్శకత్వంలో క్యాన్ ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపై చంద్ర చగంలా ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈ సందర్భంగా దర్శకుడు మాట్లాడుతూ అన్నదమ్ముల బంధం ఎంత గొప్పదో మనందరికీ తెలుసు అలాంటి అన్నదమ్ముల బంధాన్ని వెండితెరపై మనకు ఆవిష్కరించబోతున్న చిత్రమే సోదరా. ఇంతకు ముందు ఈ చిత్రం నుండి విడుదలైన ఫస్ట్ లుక్ పోస్టర్ అలాగే నాలుగు పాటలకు మంచి స్పందన లభించాయి. తెలుగు చిత్రసీమలో ఎందరో సోదరులు ఉన్నారు అలాంటి సోదరులందరినీ బంధాన్ని అద్దం పట్టేలా చూపించడానికి ఈ సోదరా వస్తోంది. తప్పకుండా మా సోదరా చిత్రం ఈ వేసవికి ప్రేక్షకులను ఎంటర్‌టైన్ చేస్తుందనే నమ్మకం ఉంది' అన్నారు. నిర్మాత మాట్లాడుతూ " సంపూర్ణేష్ బాబు నుంచి ప్రేక్షకులు ఆశిస్తున్న ఎంటర్‌టైన్‌మెంట్‌తో పాటు ఆయనలోని మరో కోణాన్ని ఈ చిత్రంలో చూడబోతున్నారు. తప్పకుండా ఈ చిత్రం విజయం సాధిస్తుందనే నమ్మకం వుంది' అన్నారు.



Published by **Bodepudi Venkata Subbarao Managing Director** on behalf of Mahanadu Media pvt ltd. **Editor: Marthi Subrahmanyam** Phone: 9705311144